Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| కడప KADAPA | సంపుటి : 03 | సంచిక : 19 | గురువారం | అక్టోబర్ 15, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No : 19 | Thursday | 15 OCTOBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## విజయనగరం జిల్లాకు
# జల'వరం'

### 454 చెరువుల పునరుద్ధరణ, మరమ్మతులకు నిధుల విడుదల

- వందలాది గ్రామాలకు తీరనున్న సాగు, తాగునీటి కష్టాలు
- విబిజి రామ్‌జి పథకం నుంచి రూ. 22.14 కోట్లతో పనులు
- విజయనగరం జిల్లా నుంచి వచ్చిన వినతులను పరిశీలించి పనులకు ఆదేశించిన ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :

విజయనగరం జిల్లా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చే నిమిత్తం వెంటనే చేయాల్సిన పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. ఉప ముఖ్యమంత్రివర్యుల కార్యాలయానికి విజయనగరం జిల్లా నుంచి వచ్చిన వివిధ వినతులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 22.14 కోట్లతో చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమోదం తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వి బి జి రామ్ జి పథకం (VB-G RAM G )లో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ. 205.69 కోట్లు జిల్లాకు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వాటిని ఉపయోగించి జిల్లాలో మొత్తం 454 చెరువులకు జీవం పోయనున్నారు. చెరువుల్లో పూడిక తొలగించి, పునరుద్ధరణ చేయడంతోపాటు నీరు సరఫరా అయ్యే కాలువలు పునరుద్ధరణ, స్లూయిస్ గేట్లకు మరమ్మతులు చేయనున్నారు. 454 చెరువులకు సరికొత్త కళ తెచ్చేలా ఈ పనులు వెంటనే మొదలు కానున్నాయి.
ఈ పనుల వల్ల విజయనగరం జిల్లాలోని వందలాది గ్రామాలకు తాగు, సాగునీటి కొరత తీరుతుంది.



## శ్రీ మహాచండీదేవి అలంకారంలో
# కనకదుర్గమ్మవారి దర్శనం

### ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు, చండీ శ్లోక పఠనం..

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గమ్మవారు శ్రీ మహాచండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిశక్తి స్వరూపిణిగా, దుష్టశక్తుల సంహారిణిగా మహాచండీదేవిని ఆరాధించడం ద్వారా ధైర్యం, శాంతి, శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు.

2 లో





## ఏపీలో స్థానిక సంస్థల
## ఎన్నికల షెడ్యూల్
# విడుదల..

### మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

- తొలి దశ నవంబర్ 26న పోలింగ్
- మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు
- మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న
- మున్సిపల్ ఫలితాలు ఈ నెల 30న
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నవంబర్ 3న

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పుణేఠా బుధవారం విజయవాడలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చింది. తొలి విడతలో భాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు (ఖుదీ) ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 19న పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు.

2 పేజీలో..



## జగన్ అక్రమాస్తుల కేసులపై
# కీలక పరిణామం..

### ఇక రోజువారీ విచారణ

- జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
- విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
- జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్

వివరాలు 2లో..

# ఏఐతో భక్తుల భద్రతకు పెద్దపీట

- కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నాం
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది.

2 పేజీలో..



## డిసెంబర్ 1 నుంచి 24 వరకూ
## సూర్యలంకలో
## భారత వైమానిక దళం శిక్షణా
# కార్యక్రమం

### ఆసమయంలో సూర్యలంక బీచ్ ప్రవేశాలను నిషేధం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బాపట్ల జిల్లా సూర్యలంక వైమానిక దళ కేంద్రంలో భారత వైమానిక దళానికి చెందిన ఎస్ఏ జీడబ్ల్యూ(SAGW) యూనిట్ల నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని డిసెంబర్ 1 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించ నున్నారు.ఈ మేరకు సీవార్డ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ చట్టం, 1949లోని సెక్షన్ 3ఏ కింద రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ శిక్షణా కార్యక్రమం డిసెంబర్ నెలలో రెండు దశల్లో జరగనుంది.

- మిగతా 2లో..



## స్వామిఅమ్మ వార్లను
## దర్శించుకున్న రాష్ట్రపతి
# ద్రౌపది ముర్ము

ప్రజాభూమి ప్రతినిధి,
విజయవాడ (ఇంద్రకీలాద్రి) :
విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించి, శ్రీ మహా చండీదేవి అలంకృత కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతిగా విజయవాడకు విచ్చేసిన ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతి భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

2 పేజీలో..



## స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై
# కేసుల వివరాలు వెల్లడించాలి

### ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు తగిన ఆదేశాలు ఇవ్వాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరిన వైఎస్సార్సీపీ

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులపై నమోదైన/పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను వెల్లడించేందుకు పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను వైఎస్సార్సీపీ కోరింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు. ఇందులో ఆయన కూటమి సర్కార్ పోలీసుల సాయంతో వైఎస్సార్సీపీ ఆశావహ అభ్యర్థులపై చేస్తున్న వేధింపుల్ని ప్రస్తావించారు.

2 లో





## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- లాభాల స్వీకరణతో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- సెన్సెక్స్ 252 పాయింట్లు, నిఫ్టీ 99 పాయింట్లు నష్టం
- ఫార్మా, హెల్త్‌కేర్ షేర్ల అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనం
- మార్కెట్లకు అండగా నిలిచిన ఐటీ షేర్లు

2 లో..

# ఐటీ అండ..ఫార్మా దెబ్బ..

న్యూఢిల్లీ : నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీల ను కిందకు లాగగా, ఇన్ఫర్మేష న్ టెక్నాలజీ (ఐటీ) షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాల ను కొం తమేర పరిమితం చేసింది. వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్లు ఒడుదొడుకులకు లోనయ్యాయి

## మళ్లీ భగ్గుమన్న క్రూడ్.. 110 డాలర్ల
# దిశగా పరుగు



- మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలతో పెరుగుతున్న ముడిచమురు ధరలు
- సౌదీ అరేబియాపై హౌతీల దాడులతో సరఫరాపై ఆందోళన
- ధరల పెరుగుదలతో భారత్‌పై ఆర్థిక భారం, ద్రవ్యోల్బణం ముప్పు
- హర్మూజ్ జలసంధిలో రవాణా అనిశ్చితి కూడా ఓ కారణం

2 పేజీలో..

# ఏఐతో భక్తుల భద్రతకు పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి**

"పోలీసు శాఖలో కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో ఎక్కువగా వినియోగిస్తున్నాం" అని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మీడియా పాయింట్ లో మాట్లాడారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో సంప్రదాయ పోలీసు బందోబస్తుతోపాటు సాంకేతిక నిఘా వ్యవస్థలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏఐ ఆధారిత రద్దీ విశ్లేషణ ద్వారా భక్తుల రాకపోకలను అంచనా వేయడం, రద్దీ పెరిగే ప్రాంతాలను గుర్తించడం, అవసరమైన చోట్ల సిబ్బందిని అప్రమత్తం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టారు.

**డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా :**
కొండపై, ఘాట్‌రోడ్డు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నారు. డ్రోన్ల నుంచి అందే దృశ్యాలను కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానించి పరిస్థితులను సమీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రద్దీ పెరిగినప్పుడు సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించేందుకు ఈ వ్యవస్థలు తోడ్పడనున్నాయి.

**వాహనాల నియంత్రణకు ఆధునిక సాంకేతికత**
దేవస్థానం పరిసరాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) కెమెరాలు, బూమ్ బ్యారియర్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. అనుమతి ఉన్న వాహనాల ప్రవేశాన్ని నియంత్రించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించి, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యం.

**కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా సమన్వయం**
పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల పరిస్థితులను సమన్వయంతో పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన వంటి అంశాల్లో సాంకేతిక సమాచారాన్ని ఉపయోగించుకుంటున్నారు. అవసరమైన సందర్భాల్లో పోలీసు సిబ్బంది క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకునేలా సమన్వయం చేస్తున్నారన్నారు.
భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని, క్యూలైన్లలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని, అనుమతి లేని మార్గాల్లోకి వెళ్లరాదని అధికారులు సూచిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు, ఇతరుల సహాయం అవసరమైన భక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే సమీప పోలీసు సిబ్బందికి తెలియజేయాలని కోరుతున్నారు.
దసరా ఉత్సవాల్లో ఏఐతోపాటు మానవ పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పోలీసు బందోబస్తు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం కీలకమని అధికారులు భావిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన అమ్మవారి దర్శనం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని డీజీపీ తెలిపారు. దేవస్థానం ఇ.ఓ శీనా నాయక్, నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు డీజీపీ వెంట ఉన్నారు.

## సంపాదకీయం

### ధరల మంట..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలతో దేశంలో అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్న ధరలు కోట్లాదిమంది ప్రజల కష్టార్జితాన్ని, పొదుపును హరించి వేస్తున్నాయి. నిరంతర ద్రవ్యోల్బణం ద్వారా ప్రభుత్వాలు ప్రజల సంపదలో గణనీయమైన భాగాన్ని వారికి తెలియకుండానే హరించగలవు అని వందేళ్ల కిందటే ప్రఖ్యాత ఆర్థికవేత్త కీన్స్ చేసిన హెచ్చరిక నేటి పరిస్థితులకూ సరిపడుతోంది. జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన నివేదిక ప్రకారమే... ఆహార పదార్థాలు, ఇంధన సంబంధిత రవాణా వ్యయాలు పెరగడంతో రెండేళ్ల గరిష్టానికి చిల్లర ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆగస్టులో 4.83 శాతంగా నమోదైన వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో అమాంతంగా 5.54 శాతానికి పెరిగింది. 2024 అక్టోబర్‌లో నమోదైన 6.21 శాతం తరువాత ఇదే అత్యధిక స్థాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో 6 శాతం పైనే అన్న అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసగా నాలుగు నెలలుగా ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణం కోరలు చాస్తోంది. ఆగస్టులో 5.97 శాతం నుంచి 7.74 శాతానికి ఎగబాకింది. ఎన్నడూ లేనంతగా... ఉల్లి ద్రవ్యోల్బణం ఏకంగా 108.09 శాతం, బియ్యం 40 శాతం, పంచదార 30 శాతం పెరిగాయి. దేశంలో పనిచేసే వారిలో 94 శాతం అసంఘటిత రంగంలోనే ఉన్నారు. వారి కొనుగోలు శక్తి రోజురోజుకూ క్ష?ణిస్తోంది. ఆదాయమంతా ఆహారం, అద్దె, రవాణా తదితర అవసరాలకే సరిపోతోంది. పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, మందులు వంటి విషయాల్లో రాజీ పడాల్సి వస్తోంది. పొదుపు సంగతే మరిచిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న దుస్థితి. దేశంలో గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతానికి ఎగబాకితే, రాష్టంలో 6.29 శాతానికి పెరిగింది. రాబోయే మూడు నెలల్లో పండగలు రానుండటంతో ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటే పరిస్థితి. రాష్ట్రం 15 శాతం అభివృద్ధిలో ముందుకు పోతోందని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతుంటే ద్రవ్యోల్బణం దేశ సగటుకన్నా ఎక్కువగా పెరగడం గమనార్హం. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులు, వంట నూనెలు, పప్పుల దిగుమతులు తగ్గిపోయి, ధరలు భారీగా పెరిగాయి. ఇంధన దిగుమతులను తగ్గించుకునే పేరుతో ఇథనాల్‌ను పెట్రోలులో కలిపేందుకు కేంద్రం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు ఆహార ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోశాయి. ఇ 20 పేరుతో బియ్యం, మొక్కజొన్న, చెరకును విచ్చలవిడిగా ఇథనాల్ తయారీకి వినియోగిస్తోంది. గత ఏడాది 32 లక్ష?ల టన్నుల బియ్యాన్ని వినియోగిస్తే, ఈ ఏడాది జూన్ 30 నాటికే 42 లక్ష?ల టన్నుల బియ్యాన్ని ప్రైవేటు డిస్టిలరీలకు కేటాయించారు. రూ.10 వేల కోట్లకు పైగా ప్రజల సొమ్మును రాయితీగా కట్టబెట్టారు. ఈ చర్యల వల్ల ఆహారం, పశుదాణా, నీటి వనరులు, సాగుభూములపై తీవ్ర ప్రభావం పడుతోందని ఎందరో మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఇదే అంశాన్ని అంచనా వేసి, తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత్ నాగేశ్వరన్ ఇచ్చిన సలహాను సైతం కేంద్రం పెడచెవిన పెట్టింది. ఏటా ఇతర దేశాలకు కోటి 20 లక్ష?ల టన్నుల పంచదారను ఎగుమతి చేసే మన దేశం ఇప్పుడు భారీగా దిగుమతులపై ఆధారపడుతోంది. ఈ పరిణామాలు, ఎల్‌నినో ప్రభావంతో కోటి టన్నులకుపైగా బియ్యం ఉత్పత్తి తగ్గిపోయింది. నెల రోజుల వ్యవధిలోనే కిలోకు రూ.20 నుంచి రూ.40 వరకూ ధరలు పెరిగిపోయాయి. మొక్కజొన్న ఇథనాల్‌కు మళ్లడంతో పౌల్ట్రీ ఉత్పత్తుల, పాల ధరలు భారీగా పెరిగి సామాన్యుడు పౌష్టికాహారానికి దూరమవుతున్నాడు. మోడీ ప్రధాని అయ్యేనాటికంటే తక్కువగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఉన్నా సామాన్యుడిపై మోపిన భారం అన్ని ధరల పెరుగుదలనూ మరింత తీవ్రం చేసింది. ఈ ఏడాది కాలంలో రూపాయి 7.5 శాతం పతనమైంది. 30 బిలియన్ టన్నుల విదేశీ మారక నిల్వలు స్టాక్ మార్కెట్ నుంచి పలాయనం చిత్తగించాయి. ఆర్‌బిఐ వడ్డీ రేట్లు పెంచడం సామాన్యులకు ఇఎంఐలను భారం చేసింది మినహా ఎఫ్‌డిఐలను ఆపలేకపోయింది. ఇప్పటికే పప్పు దినుసుల దిగుమతులు 60 శాతానికి ఎగబాకాయి. ఇంధన దిగుమతులు మోడీ ఏలుబడిలో 77 శాతం నుంచి 89 శాతానికి పెరిగిపోయాయి. ఉపాధి హామీ చట్టాన్ని వి.బి గ్రామ్ జి పథకంగా మార్చడం, ఇతర మార్పులతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనిదినాలు 23.2 శాతం తగ్గిపోయాయి. ఒక్కో కుటుంబానికి సగటు వార్షిక ఆదాయం రూ.13,190 నుంచి రూ.11,616కి పడిపోయింది. ఉపాధి హామీ నుంచి వచ్చే అరకొర ఆదాయం కూడా తగ్గడం, ఉపాధి అవకాశాలు కుంచించుకుపోవడంతో గ్రామీణ కుటుంబాల జీవనం తల్లకిందులైంది. ద్రవ్యోల్బణాన్ని గణాంకాలుగా కాకుండా కోట్లాది కుటుంబాల జీవన సమస్యగా గుర్తించి, కట్టడి చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపడతాయని ఆశించలేం కనుక ప్రజలే ఐక్య ఉద్యమాలతో పాలకులను దారికి తేవాలి. అప్పుడే ధరలకు కళ్లెం వేయగలం.

# ఐటీ అండ.. ఫార్మా దెబ్బ..



.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 251.89 పాయింట్లు (0.34%) నష్టపోయి 72,781.89 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 99.25 పాయింట్లు (0.44%) క్షీణించి 22,622.70 వద్ద ముగిసింది. నిఫ్టీ కీలకమైన 22,650 స్థాయికి దిగువన ముగియడం గమనార్హం. సెన్సెక్స్ 30 షేర్లలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ వంటివి ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయి సూచీపై ఒత్తిడి పెంచాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫైనాన్స్ టాప్ లూజర్లుగా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్‌కేర్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ లాభాలతో ముగిసి మార్కెట్లకు కొంత అండగా నిలిచింది. ప్రధాన సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా బలహీనపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.08%, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.32% మేర నష్టపోయాయి.



## జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం..

డైరెక్టరేట్ (ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది.
ఈ కేసుల్లో జగన్‌తో పాటు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.
సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచారణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

## స్వామిఅమ్మ వార్లను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**మొదటి పేజీ తరువాయి**

క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సైతం అభివాదం చేస్తూ ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ అర్చక స్వాములు, వేద పండితులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంతరాలయంలోకి వెళ్లి శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రపతి సుమారు 8 నిమిషాల పాటు అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీస్సులు, ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో వీకే శీనానాయక్ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించగా, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శేష వస్త్రాలను రాష్ట్రపతికి అందజేశారు.

## మళ్లీ భగ్గుమన్న క్రూడ్.. 110 డాలర్ల దిశగా పరుగు

**మొదటి పేజీ తరువాయి**

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు మరోసారి భగ్గుమంటున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా సరఫరాపై ఆందోళనలు పెరగడంతో, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల సమీపానికి దూసుకెళ్తోంది. బుధవారం నాటి ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 106.58 డాలర్ల వద్ద ఉండగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూఐ) 94.94 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. సౌదీ అరేబియాలోని చమురు క్షేత్రాలే లక్ష్యంగా దాడులు జరగడం, వ్యూహాత్మక హర్మూజ్ జలసంధిలో రవాణాకు ముప్పు పొంచి ఉండటం వంటి పరిణామాలు ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేశారు. అక్టోబరు 13న ధహ్రాన్‌లోని సౌదీ అరామ్‌కో పరిపాలన భవనంపై అనుమానిత దాడి జరగడం, స్వల్పంగా అగ్నిప్రమాదం సంభవించడంతో ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుల్లో
ఒకటైన సౌదీలో భద్రతపై ఆందోళనలు వెల్లువెత్తాయి. మరోవైపు, ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో ట్యాంకర్లపై దాడులు జరుగుతాయేమోనన్న భయాలు సరఫరా గొలుసును దెబ్బతీస్తున్నాయి. ఇక్కడి అనిశ్చితి కారణంగా రవాణా ఆలస్యమైతే, ఉత్పత్తి సాధారణంగా ఉన్నప్పటికీ మార్కెట్‌లో కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ట్రేడర్లు భయాందోళనలకు గురవుతున్నారు. రష్యా నుంచి డీజిల్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, పశ్చిమాసియాలో నెలకొన్న ప్రమాద తీవ్రతను అది భర్తీ చేయలేకపోవచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.
ఈ ధరల పెరుగుదల ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడనుంది. దేశీయ అవసరాల్లో అధిక శాతం ముడిచమురును దిగుమతి చేసుకునే భారత్‌కు, ధరలు పెరిగితే దిగుమతి బిల్లు భారీగా పెరుగుతుంది. ఇది వాణిజ్య లోటును
పెంచి, రూపాయి విలువపై ఒత్తిడికి దారితీస్తుంది. మరోవైపు, చమురు మార్కెటింగ్ కంపెనీలపై భారం పడటంతో పాటు, రవాణా, ఉత్పాదక వ్యయాలు పెరిగి ద్రవ్యోల్బణం మరింత ఎగబాకే ప్రమాదం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారితేనేగానీ చమురు ధరలు దిగివచ్చే అవకాశం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల..

అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడిస్తారు. ఇక మూడో విడతలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్, లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కుముడులు వీడి, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది.



## శ్రీ మహాచండీదేవి అలంకారంలో కనకదుర్గమ్మవారి దర్శనం

భక్తులు అమ్మవారికి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు సమర్పించి, కుటుంబ క్షేమం, ఆరోగ్యం, ఐశ్వర్యం, లోకకల్యాణం కోసం ప్రార్థించారు. "ఓం శ్రీ మహాచండికాయై నమః" అనే నామాన్ని జపిస్తూ పుష్పార్చన చేసి, నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు.
**ఈ సందర్భంగా భక్తులు చండీ శ్లోకాలను పటించారు.**
సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోస్తుతే॥
"ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చేశ్రీశ్రీ
అనే చండీ మంత్రాన్ని జపిస్తు . మహాచండీదేవి ఆరాధన శక్తి, ధైర్యం, ధర్మంపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని భక్తుల విశ్వాసం. అమ్మవారి కృపతో ప్రజలకు సుఖశాంతులు, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

## డిసెంబర్ 1 నుంచి 24 వరకూ సూర్యలంకలో భారత వైమానిక దళం శిక్షణా కార్యక్రమం

మొదటి దశ డిసెంబర్ 1 నుంచి 11వ తేదీ వరకు,రెండో దశ డిసెంబర్ 12 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నారు.
ఈ రెండు దశల్లోనూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగుతాయి. శిక్షణా కార్యక్రమం నేపథ్యంలో సూర్యలంక వైమానిక దళ కేంద్రానికి ఆనుకుని ఉన్న బాపట్ల మండల పరిధిలోని సముద్ర తీర ప్రాంతాన్ని నిర్దేశిత సమయాల్లో ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించారు.శిక్షణా కాలంలో నిర్దేశిత ప్రాంతంలోకి ప్రజలు వెళ్లకుండా అవసరమైన హెచ్చరికలు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.శిక్షణలో భాగంగా బాపట్ల మండల పరిధిలోని 15శ్రీ50'34" ఉత్తర అక్షాంశం, 080శ్రీ29'24" తూర్పు రేఖాంశాల వద్ద ఉన్న ఫైరింగ్ పాయింట్ల నుంచి 110 డిగ్రీల రేడియల్ పరిధిలో సముద్రంలోకి 100 కిలోమీటర్ల దూరం వరకు,అలాగే 200 డిగ్రీల రేడియల్ పరిధిలో భూమట్టం నుంచి అపరిమిత ఎత్తు వరకు ఉన్న ప్రాంతాలను సురక్షితం కాని ప్రాంతాలుగా గుర్తించారు. ఫైరింగ్ పాయింట్లకు సమీపంలోని ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిర్దేశిత ప్రాంతాల్లో ఫైరింగ్ కార్యకలాపాలు జరిగే సమయంలో ప్రజలు భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని,సంబంధిత అధికారుల ఆదేశాలకు సహకరించాలని ప్రభుత్వం సూచించింది.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కేసుల వివరాలు వెల్లడించాలి

వాటిని అడ్డుకోవడంతో పాటు తమ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవసరమైన వివరాలు అందించేందుకు రాష్ట్ర డీజీపీకి తగిన ఆదేశాలు ఇవ్వాలని కూడా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆశావహ అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వేధిస్తోందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంబంధం లేకపోయినా, వివిధ పోలీస్ స్టేషన్లలో తమ పార్టీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలు వారిలో భయాందోళనలు సృష్టించడంతోపాటు ఎన్నికల ప్రక్రియలో వారు పాల్గొనడానికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, తమపై కేసులు ఎక్కడ నమోదు అయ్యాయో, ఏ పోలీస్ స్టేషన్‌లో లేదా ఏ జిల్లాలో కేసులు నమోదయ్యాయో కూడా అనేక మంది ఆశావహ అభ్యర్థులకు తెలియజేయడం లేదన్నారు. ఫలితంగా, సంబంధిత సమాచారాన్ని పొందడానికి వారు ఏ అధికారులను సంప్రదించాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీంతో నామినేషన్ పత్రాల్లో కేసులకు సంబంధించిన పూర్తి, కచ్చితమైన వివరాలను సమర్పించడంలో పలు సమస్యలు ఎదురవుతున్నాయని ఎస్ఈసీకి రాసిన లేఖలో వెల్లడించారు. తమపై నమోదైన కేసుల వివరాలు, నమోదైన ప్రదేశాలు తెలియకపోవడం వల్ల అభ్యర్థులు ఎన్నికల్లో నష్టపోకుండా చూడాలని ఎన్నికల కమిషన్ ను లేళ్ల అప్పిరెడ్డి కోరారు. నేరాలు, నేరస్థుల రికార్డులను తెలుసుకోవడానికి పోలీసు శాఖ వద్ద ఇప్పటికే క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (CCTNS) అనే డిజిటల్ వ్యవస్థ అందుబాటులో ఉందని, దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారని తెలిపారు. జజుచీూ ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోని సంబంధిత రికార్డులను తెలుసుకోవచ్చని భారత ప్రభుత్వం పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత జిల్లా లేదా పోలీసు విభాగంతో సమన్వయం చేసుకుంటూ, అందుబాటులో ఉన్న రికార్డుల మేరకు ప్రతి కేసుకు సంబంధించిన పోలీస్ స్టేషన్ పేరు, క్రైమ్ నంబర్, సంవత్సరం, వర్తించే చట్టపరమైన సెక్షన్లు, ప్రస్తుత దర్యాప్తు స్థితి, తుది నివేదిక/ఛార్జిషీట్‌కు సంబంధించిన వివరాలతో కూడిన సమగ్ర, ధృవీకృత ప్రకటనను లిఖితపూర్వకంగా అందించాలని కోరారు.
ఒక కేసు నమోదు కావడం మాత్రమే నేరం చేసినట్లు నిర్ధారించదని ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొనాలని కూడా అప్పిరెడ్డి కోరారు. అలాగే శోధనలో తగిన రికార్డు ఏదీ లభించకపోతే, ఆ రికార్డుల్లో ఎటువంటి సమాచారం లభించలేదని లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. డేటాబేస్‌లోని వివరాలు అసంపూర్ణంగా ఉన్నా, ఆలస్యంగా అందుబాటులోకి వచ్చినా లేదా అదనపు ధ్రువీకరణ అవసరమైనా, ఆ ప్రకటనకు ముందు సంబంధిత విభాగాలతో పోలీసులు పూర్తి సమాచారం నిర్ధారించుకోవాలన్నారు. అందువల్ల, ఈ సౌకర్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ల ద్వారా అమలు చేయడానికి డీజీపీ, అన్ని జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎన్నికల కమిషన్ ను కోరారు.
ఒక ఆశావహ అభ్యర్థి గుర్తింపు ధ్రువీకరణ కోసం అవసరమైన గుర్తింపు పత్రాలతో స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించినప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పైన పేర్కొన్న సమగ్ర, ధ్రువీకరించిన సమాచారాన్ని పోలీసులు అందించాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రికార్డుల్లో ఎటువంటి కేసులూ గుర్తించకపోతే, అదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. దరఖాస్తులను స్వీకరించినట్లు గుర్తింపు ఇవ్వడంతోపాటు, నామినేషన్ గడువుకు తగినంత ముందుగా, నిర్ణీత సమయవ్యవధిలో సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ విధానం సురక్షితంగా ఉండటంతోపాటు, అభ్యర్థులందరికీ సమానంగా అందుబాటులో ఉండాలన్నారు. పోలీసులు దరఖాస్తులను స్వీకరించినట్లు అక్ నాలెడ్జ్ మెంట్ కూడా ఇవ్వాలని కోరారు. నామినేషన్ గడువుకు తగినంత ముందుగా, నిర్ణీత స్వల్ప వ్యవధిలో ఈ సమాచారాన్ని అందించాలని ఎస్ఈసీని కోరారు. అదేవిధంగా, అభ్యర్థులు వేర్వేరు పోలీస్ స్టేషన్లను సంప్రదించాల్సిన అవసరం లేకుండా, డీజీపీ ఒక నోడల్ అధికారిని నియమించి, ప్రామాణిక దరఖాస్తు ఫారం, సమాధాన ఫారాన్ని జారీ చేసేలా ఎన్నికల సంఘం ఆదేశించాలని కోరారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ల ద్వారా అందుబాటులో ఉంచాలని లేళ్ల అప్పిరెడ్డి ఆ లేఖలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను కోరారు. అలాగే ఈ లేఖ ప్రతిని కేంద్ర ఎన్నికల కమిషన్ కు కూడా పంపారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**మచిలీపట్నంలో సీ వీడ్ తయారీ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**

**సీ వీడ్ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్**

**మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగా**



మచిలీపట్నం, ప్రజాభూమి, ప్రతినిధి : మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర గను లు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మచిలీపట్నంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీ వీడ్ (సముద్రపు నాచు) తయారీ శిక్షణా కేంద్రా న్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉపాధి అవకా శాలు కల్పించడం, సీ వీడ్ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై పలు సూచనలు చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ సెర్ఫ్, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సీ వీడ్ తయారీ, సాగుకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత ఏడాది నుంచి బాప ట్లలో సీ వీడ్ సాగుపై శిక్షణ ఇస్తున్నారని, ఇప్పుడు మచిలీపట్నంలోనూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం మంచి పరిణామమని పేర్కొన్నారు. సీ వీడ్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో విశేషమైన డిమాండ్ ఉందని, ఒకే ఉత్పత్తి నుంచి అనేక ఉప ఉత్పత్తులను తయారు చేసుకునే అవకాశం ఉందని వివరిం చారు. పచ్చి సీ వీడ్‌ను కిలో రూ.30 వరకు, తేమ శాతం 10 కంటే తక్కువగా ఉండే ఎండు సీ వీడ్‌ను కిలో రూ.160 వరకు విక్ర యించే అవకాశం ఉందన్నారు. అదేవిధం గా ఫార్ములేషన్ ద్వారా ఉత్పత్తులను తయారు చేస్తే రూ.750 నుంచి రూ.2,500 వరకు మార్కెట్ విలువ లభించే అవకాశముందని తెలిపారు.

**విలువ ఆధారిత పరిశ్రమలతో మరిన్ని ఉపాధి అవకాశాలు**

ప్రతి ఉత్పత్తికి విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు సీ వీడ్‌ను భవిష్యత్తులో కీలకమైన ఆదాయ వనరుగా గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం చిన్న యూనిట్‌తో ప్రారంభించి, బ్యాంకుల సహకారంతో రుణాలు పొందు తూ భవిష్యత్తులో పెద్ద పరిశ్రమలుగా విస్తరించు కునే అవకాశం ఉందన్నారు. యూనిట్ల ఏర్పా టుకు అవసరమైన భూమిని ప్రభుత్వం ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా పొందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి సీ వీడ్ తయారీ కేంద్రాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెల్లడించారు.

**ఉత్పత్తుల తయారీ నుంచి మార్కెటింగ్ వరకు సహకారం**

డ్వాక్రా సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేం దుకు ప్రభుత్వం సహకరిస్తోందని మంత్రి తెలిపారు. ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ విధానాలపై డీఆర్డీఏ ద్వారా అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఇతర ప్రాంతాల్లోని పరిశ్రమలు, తయారీ కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైతే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పర్యటనలకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని మంత్రి అన్నారు. మచిలీపట్నం ప్రాంతంలో చేపల వేట అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఎండు చేపలు, ఉప్పు చేపలకు ఉన్న అంతర్జాతీయ డిమాండ్‌ను కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు. నాణ్యమైన ప్రాసెసింగ్, సరైన ప్యాకింగ్‌తో ఉత్పత్తులను మార్కెట్‌కు అందిస్తే మెరుగైన ధరలు పొందవచ్చని తెలిపారు.సీ వీడ్ ఉత్పత్తుల తయారీ, పరిశోధన, మార్కెటింగ్ తదితర అంశాల్లో మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతమై పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.



## నూతన సూపరింటెండెంట్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకుల శుభాకాంక్షలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి నూతనంగా నియమితులైన సూపరింటెండెంట్ డాక్టర్ పద్మశ్రీని బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన సూపరింటెండెంట్ డాక్టర్ పద్మశ్రీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బెల్లంకొండ రవి, నిక్కు రాధాకృష్ణ, భోగిరెడ్డి సుభాని, నీలపాల కృష్ణ, పెదిబోయిన సాంబ, బొమ్మనబోయిన నాగరాజు, నాంచారయ్య, ఎం. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంగళాపురం రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన వెంకట్రామ్

**రూ.కోటీ 45లక్షలతో మూడు కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం**



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

చల్లపల్లి మండల పరిధిలోని మంగళాపురం గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ బుధవారం ఉదయం పరిశీలించారు. ఇటీవల వీబీజీ-రాంజీ నిధులు రూ.కోటీ 45లక్షలతో ఎన్.హెచ్-216 వద్ద నుంచి గ్రామంలోకి మూడు కిలోమీటర్లు నూతన తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. బుధవారం జేసీబీలు, రోలర్లతో పాడైన రోడ్డు తొలగించి, రోలింగ్ పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేసి రోడ్డు లెవలింగ్ పనులు చేస్తున్నారు. ఈ పనులను మండలి వెంకట్రామ్ పరిశీలించారు. గ్రామ ప్రజలు సుదీర్ఘ కాలంగా పడుతున్న ఇబ్బందిని తొలగిస్తూ నూతన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంజూరు చేయించిన నిధులతో సమస్య పరిష్కారం అయిందన్నారు.



## ఇంద్రకీలాద్రిపై భక్తులకు ఊరట!

**సాంకేతికతతో సులభ దర్శనం.. భారీగా తరలివస్తున్న భక్తులు.. గంటలోపే అమ్మవారి దర్శనం**

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల సందడి నెలకొంది. శ్రీ మహాచండీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమన్వయంతో కూడిన నిర్వహణతో గంటలోపే అమ్మవారి దర్శనం పూర్తవుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీ.కె. శీనా నాయక్, దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ బొర్రా గాంధీ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర నేతృత్వంలోని సంబంధిత విభాగాలు ఉత్సవాల నిర్వహణలో సమన్వయంతో పనిచేస్తున్నాయి. దర్శన క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రాకపోకల క్రమబద్ధీకరణ, రద్దీ పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా ఉపయోగపడుతోంది. సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థల ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట్ల సిబ్బందిని అప్రమత్తం చేయడం ద్వారా దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు చేపడుతున్నారు. సాంకేతిక నిఘాతోపాటు క్షేత్రస్థాయి పోలీసు పర్యవేక్షణ భక్తుల భద్రతకు తోడ్పడుతోంది.భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, అన్నప్రసాదం వంటి సౌకర్యాలు అందించడంపై సంబంధిత విభాగాలు దృష్టి సారిస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులతో వచ్చే కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సిబ్బంది సూచనలు పాటిస్తూ క్యూలైన్లలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని అధికారులు సూచిస్తున్నారు.దసరా ఉత్సవాల నిర్వహణలో దేవస్థానం, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ, ఇతర సంబంధిత విభాగాల మధ్య సమన్వయం ప్రాధాన్యం సంతరించుకుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు. భక్తులు అధికారుల సూచనలు పాటిస్తూ, తోటి భక్తులకు సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని దేవస్థానం కోరుతోంది.

## ఏపీఎన్జీవోస్ కృష్ణా జిల్లా భవనానికి దారపు శ్రీనివాస్ పేరు పెట్టాలి

**భవన ప్రాంగణంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వక్తల ఆకాంక్ష**

**ఘనంగా మాజీ ఎంపీడీవో దారపు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సంస్మరణ సభ**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా భవన నిర్మాణానికి విశేష కృషి చేసిన దివంగత ఏపీఎన్జీవోస్ కృష్ణా జిల్లా శాఖ మాజీ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఎంపీడీవో దారపు శ్రీనివాస్ సేవలకు గుర్తింపుగా ఆ భవనానికి ఆయన పేరు పెట్టాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అలాగే భవన ప్రాంగణంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.దివంగత దారపు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం మచిలీపట్నంలోని జిల్లా కోర్టు సెంటర్ వద్ద ఉన్న నటేష్ ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏపీఎన్జీవోస్ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాస్, సంఘ కోశాధికారి ఎం శోభన్ బాబు ,ఏపీఎన్జీజీవోస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ హేమ ప్రకాష్ ,పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ నాయకులు చలమలశెట్టి లక్ష్మి శ్రీనివాస్, కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ఆర్సి ఆనంద్ కుమార్ , ఎన్టీఆర్ జిల్లా మెప్మా పీడీ పిఎం కృష్ణ ప్రసాద్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టు అంబటి శేషు బాబు తదితరులు పాల్గొన్నారు ప్రసంగించారు. తొలుత దివంగత దారపు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ వేదికపై పలువురు వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల బలోపేతానికి, ఉద్యోగుల సంక్షేమానికి దారపు శ్రీనివాస్ చేసిన కృషిని కొనియాడారు. ముఖ్యంగా ఏపీఎన్జీవోస్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రంలో సంఘ భవన నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తుచేసుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన సేవలను భావితరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు ఏపీఎన్జీవోస్ కృష్ణా జిల్లా భవనానికి దారపు శ్రీనివాస్ పేరు నామకరణం చేయడంతోపాటు భవన ప్రాంగణంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరారు.ఈ సందర్భంగా దారపు శ్రీనివాస్ సోదరుడు హరి మాట్లాడుతూ తన సోదరుడి జ్ఞాపకార్థం కాంస్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించారు.దారపు శ్రీనివాస్ సేవలను, ఆయనతో తమకున్న అనుబంధాన్ని సహోద్యోగులు పలువురు గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘ నాయకులు, కృష్ణా జిల్లా పరిషత్ సిబ్బంది, డీఆర్డీఏ ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాత్రికేయులు హాజరై దారపు శ్రీనివాస్ తిరుపతమ్మ వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది.

## పలువురు ప్రముఖులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం పలువురు ప్రముఖులను పరామర్శించారు. ఘంటసాల గ్రామంలో గత కొన్నేళ్లుగా బౌద్ధ బోధనలు అందిస్తున్న దమ్మ దజ బంతేజీ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చికిత్స అనంతరం తమ బౌద్ధ ఆరామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసు కున్నారు.అనంతరం ఘంటసాల గ్రామ మాజీ సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ భర్త గొర్రెపాటి శ్రీనివాసరావు ఇటీవల గుండె పోటుకు గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఘంట సాల మాజీ సర్పంచ్ అందే జగదీష్ - మాజీ ఎంపీపీ అందే సూర్య భవానీ దంపతులు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై, చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించా రు. అనం తరం దేవరకోటలో దోనేపూడి నారా య ణరావు మాతృమూర్తి ఝాన్సీలక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె చిత్రపటానికి నివాళి అర్పిం చా రు. ఆమె మృతి పట్ల సంతాపం, కుటుం బ స భ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం వేమూరి బేబీ సరోజినీ మృతి చెందగా ఆమె చిత్ర పటా నికి నివాళి అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్, జనసేన పార్టీ ఘంటసాల గ్రామ అధ్యక్షులు యార్ల శ్రీకాంత్, దేవరకోట గ్రామ టీడీపీ అధ్యక్షులు దోనేపూడి శ్రీనివాసరావు ఉన్నారు.



## వైభవంగా దసరా ఉత్సవాలు..జై భవానీ నామస్మరణతో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచే క్యూ లైన్ లో ఉన్న భక్తులు జై భవాని నామస్మరణతో శ్రీ మహాచండీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. క్యూలైన్లో భక్తులకు త్రాగునీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు పెంపొందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో అమ్మవారిని ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శించుకుంటూ ముందుకు కదులుతున్నారు.

# వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వరుల దివ్య నగరోత్సవం

**శ్రీ మహాచండీ దేవి అలంకార శోభలో ప్రదోషవేళ కనులపండువగా ఆదిదంపతుల రథయాత్ర**

**మంగళవాయిద్యాల నడుమ కొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించిన ఈవో వి.కె. శీనా నాయక్**

**శాక్సోఫోన్ వాయిద్యాలు, కేరళ మేళం, భక్తజనుల కోలాటాలు, గరగ నృత్యాల కోలాహలం**

**రాజగోపురం ముంగిట ఉత్సవ మూర్తులకు విశేష పూజలు – భక్తిపారవశ్యంతో కర్పూర నీరాజనాలు పలికిన భక్తకోటి**

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో నాల్గవ రోజైన బుధవారం సాయంత్రం ఆదిదంపతులైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల పవిత్ర నగర రథోత్సవం ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా జరిగింది.ఇంద్రకీలాద్రి శిఖరాన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు దుష్టశిక్షణ, శిష్టరక్షణకారిణి అయిన శ్రీ మహాచండీ దేవి దివ్యాలంకారంలో భక్తులకు దర్శనమిస్తుండగా, పరమ పవిత్రమైన ప్రదోషకాల సమయంలో కొండపై కొలువుదీరిన శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులకు అర్చక బృందం శాస్త్రోక్తంగా విశేష పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ సంప్రదా యబద్ధంగా కొబ్బరికాయ కొట్టి నగరో త్సవ రథయాత్రను ప్రారంభించి, స్వయంగా రథోత్సవంలో పాల్గొన్నారు. నగరోత్సవ రథం ముందుకు సాగుతుండగా నాదస్వరాలు, సన్నా యి మేళాలు, కేరళ పంచవాయిద్యాల దరువులు, శాక్సోఫోన్ మంగళనాదాలు భక్తులను పరవశింపజేశాయి. మహిళా భక్తుల లయాన్విత , జానపద కళారూపమైన గరగ నృత్య ప్రదర్శనలు ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యుద్దీపాలు, సుగంధ పుష్పమాలికలతో సర్వాంగసుందరంగా అలంకరించిన రథంపై అధిష్ఠించిన జగన్మాతను, పరమేశ్వరుడిని దర్శించుకునేందుకు మార్గమధ్యంలో వేలాది మంది భక్తులు బారులు తీరారు. భక్తులు కొబ్బరికాయలు సమర్పిస్తూ, ధూపదీప కర్పూర నీరాజనాలతో స్వామి, అమ్మవార్లను కీర్తిస్తూ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. పురవీధులలో శోభాయ మానంగా సాగిన దివ్య రథయాత్ర ఘనంగా తిరిగి ఇంద్రకీలాద్రి పైకి చేరుకుంది. ఆలయ రాజగోపురం ముంగిట ఉత్స వ రథాన్ని నిలిపి, వేద పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వరులకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, దివ్య మంగళ హారతులు సమర్పిం చారు.నవరాత్రుల వేళ ఆదిదంపతులు కొలువుదీరిన రథాన్ని దర్శించుకోవడం వల్ల సకల దోషాలు తొలగి, కుటుం బంలో శాంతి సౌఖ్యాలు, కార్యసిద్ధి చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ దివ్య మహోత్సవంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు,ఆలయ ఉద్యోగులు, అశేష భక్తజనం పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 15 అక్టోబరు 2026


# తెలుగుభాషాభిమానులను అలరించిన కవి సమ్మేళనం

## ఎంపీ పాకా, మాజీ ఎమ్మెల్సీ అంగర, గుడాలకు సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జాతీయ తెలుగు సారస్వత పరిషత్ నిర్వహించిన కవి సమ్మేళనం ఎంతగానో శ్రోతలను అలరించింది అని ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఉల్లంపర్రు మాంటెస్సోరీస్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన తెలుగు వైభవం కవి సమ్మేళనం లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 75 మంది కు పైబడి కవులు పాల్గొని"తెలుగు భాషా" విశిష్టత ను ప్రాచీన వైభవాన్ని వేనోళ్ళ కొనియాడారు.ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూందభాష అభివృద్ధి చెందడానికి సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పగా దోహదపడతాయి. వాటిని విడదీయ లేము.పదజాలం పెరుగుదల, పండుగలు, ఆచారాలు, కళలు, వంటలు, వ్యవసాయం వంటి సాంస్కృతిక అంశాల నుండి కొత్త పదాలు, జాతీయాలు, సామెతలు పుడతాయి అని, సాహిత్య వికాసం,జానపద గేయాలు, హరికథలు, బుర్రకథలు, పురాణాలు, శతకాలు అన్నీ సంప్రదాయాలను నిలబెట్టడానికే పుట్టాయి. ఇవి భాషకు శైలిని, గాంభీర్యాన్ని ఇస్తాయి అని అన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు శరీరం అయితే, భాష దాని ప్రాణం.సంప్రదాయాలు లేకపోతే భాష కేవలం సమాచార మాధ్యమంగా మిగిలిపోతుంది, జీవం ఉండదు అనీ, మెసపుటోమియా నాగరికత క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాలు అయితే ,చైనా నాగరికత క్రీస్తుపూర్వం 2000 సంవత్సరాలు గ్రీకు నాగరికత క్రీస్తుపూర్వం 800 సంవత్సరాల క్రితం ఏర్పడింది. కానీ భారతదేశంలో ఏర్పడిన నాగరికత క్రీస్తు పూర్వం వేల సంవత్సరాల నాటిదని చరిత్రకారులు చెబుతున్నారు, మిగతా నాగరికతలకు తల్లి లాంటిది భారతీయ నాగరికత అని ఇక్కడ రాయబడిన గ్రంథాలకు ఎంతో చరిత్ర ఉందని అన్నారు. విదేశీ చరిత్రకారులు మన కవులను విదేశీ కవులతో పోలుస్తూ ఉంటారు ఇది తప్పు షేక్స్పియర్ కన్నా కాళిదాసు కి వెయ్యి సంవత్సరాలు ముందు ఉన్నటువంటి కవి అని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ మరియు మాజీ విప్ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ చదవడం ద్వారానే భాషను బాగా అభివృద్ధి చేసుకోవచ్చు అని, తనకు ఇక్కడ జరిగిన కార్యక్రమాల ద్వారా ప్రముఖ కవులు అయినా డాక్టర్ సి నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ్, ఉత్పల సత్యనారాయణ ఆచార్యులు జంధ్యాల, ఎందరో కవులుతో కలిసి వేదికను పంచుకోవడం తనకు గొప్ప అదృష్టమని అన్నారు. భాషను కాపాడుకోవాలని దానికి జాతీయ తెలుగు సారస్వత పరిషత్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ భాషని కాపాడుకోవడం కోసం ఎన్నో సంస్థలు కృషి చేస్తున్నాయని తమ సంస్థ గత పది సంవత్సరాల నుండి 170 కార్యక్రమాలు చేసిందని, భాష కోసం, కవుల కోసం ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు.

ఆరేటి ప్రకాష్ 12 మంది పిల్లలు చదివిన దానికి స్పందించి ఒక్కొక్కరికి 116 రూపాయలుబహుమతులను వ్యక్తిగతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థులు 8 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలు లోపు వారు పాల్గొని అద్భుతంగా కవితలను చదివి సభకు హాజరైన ఎంతో మందితో చప్పట్లు కొట్టించుకున్నారు. ఈ పిల్లలు రాసిన కవితలు అద్భుతంగా ఉన్నాయని సభకు విచ్చేసినటువంటి ప్రముఖ కవులు పేర్కొన్నారు.కవి సమ్మేళనం అనంతరం వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందించిన శ్రీ పాకా సత్యనారాయణ, అంగర రామ్మోహన్ లకు జీవిత సాఫల్య పురస్కారం లతో ఘనంగా సన్మానించారు. తదనంతరం క్షీరపురి ప్రముఖులైన చెరుకూరి సూరిబాబు, ఆడిటర్ పి. లక్ష్మీ నారాయణ , ఇమ్మడి రాజేష్, మద్దాల వాసు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రజనీ కుమార్, ముత్యాల రామారావు, బోళ్ళ శ్రీనివాస్, గుడాల హరిబాబు, దర్శి శ్రీనివాస గుప్తా లను వాగ్దేవి విశిష్ట సేవా పురస్కారం లతో సన్మానించారు.కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులను జ్ఞాపిక, ప్రశంసా పత్రం శాలువా కప్పి ఉచిత రీతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డా కెఎస్ పి ఎన్ వర్మ, కన్వీనర్ డా పెద్దిరాజు కోలాటి, తదితర కార్యవర్గ సభ్యులు నిర్వహణా బాధ్యతలు చేపట్టి విజయ వంతంగా నిర్వహించారు.

## మాటల్లో పెట్టి వృద్ధురాలి బంగారు గొలుసు చోరీ

-ఐదు నెలలైనా చర్యలు లేవంటూ కలెక్టర్,ఎస్పీకి ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు.రూరల్ మండలం శ్రీపర్రు గ్రామం లేబర్ కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్ బాసు రామాంజమ్మ బంగారు గొలుసు చోరీకి గురైంది.ఈ ఏడాది మే 21న భీమవరం-ఏలూరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా, పక్కన కూర్చున్న ఇద్దరు మహిళలు మాటల్లో పెట్టి ఆమె బ్యాగులోని పర్సులో ఉన్న కాసున్నర బంగారు గొలుసును అపహరించి ప్రేమాలయం సెంటర్‌లో దిగిపో యారు.ఈ ఘటనపై బాధితురాలు అదే రోజు ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపినా,ఐదు నెలలు గడిచినా గొలుసు రికవరీ కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్,ఎస్పీకి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తుంది

-రెడ్డి అప్పలనాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలానికి అనుగుణంగా ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్టీసీ జోన్-2 చైర్మన్, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.ఏలూరులో కూటమి మేయర్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఏలూరు 44వ డివిజన్‌లో బొత్స మధు ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు.రెడ్డి అప్పలనాయుడు,నారా శేషు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: మంత్రి పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం అమ్మవారిగూడెంలో శ్రీ గంగానమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాలకు పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ జలసూత్రం కొండలరావు , చిట్టినేని శివరామకృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ప్రేమ, త్యాగంతో సమాజంలో శాంతి, ఐక్యత: మంత్రి పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలోని జీసస్ గాస్పెల్ చర్చి పునఃప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఏసుక్రీస్తు ప్రేమ, అనురాగం, త్యాగం మానవాళికి ఆదర్శమని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలిగి సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించాలని మంత్రి అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు, పాస్టర్ దైవ వరప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభమైన నూతన షాపింగ్ మాల్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలోని ఆర్ఆర్ పేటలో నూతనంగా నెలకొల్పిన 'SR షాపింగ్ మాల్" ను బుధవారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ప్రారంభించారు.ఉదయం 10.30 గంటల సమయంలో ఆర్ఆర్ పేట వచ్చిన ఎంపీకి షాపింగ్ మాల్ అధిపతి గోపీనాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎంపీకి సంస్థ ప్రతినిధులు భవనం అంతా చూపిస్తూ వస్త్రాల సేకరణ, అమ్మకంలో తమ సంస్థ ప్రత్యేకతలను వివరించారు.నాణ్యమైన వస్త్రాలతో ప్రజల మన్ననలు పొందుతూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్ట ఆకాంక్షించారు.

## సమాచార హక్కు చట్టంతో ప్రజలకు పారదర్శక సేవలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల వ్యవసాయాధికారి జె. భవాని ఆధ్వర్యంలో బుధవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం ఆగిరిపల్లి, నూగొండపల్లి రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ధాన్యం





కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలకు 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంట నమోదు చేసుకున్న వరి రైతులందరూ రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, తద్వారా ధాన్యం విక్రయ సమయంలో ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు

## ఆత్రేయపురం పీహెచ్‌సీ ల్యాబ్‌లో మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ

### రక్త పరీక్షల రికార్డులను పరిశీలించిన డీఎంఓ డాక్టర్ కే. నాగ శ్రీనివాసు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్షల ల్యాబ్‌ను కోనసీమ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కే. నాగ శ్రీనివాసు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లో నిర్వహిస్తున్న రక్త పరీక్షల విధానాన్ని పరిశీలించడంతో పాటు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల నిర్ధారణకు నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం



ల్యాబ్‌లో నిర్వహిస్తున్న రికార్డులను ఆయన వెరిఫికేషన్ చేశారు. పరీక్షల వివరాలను సక్రమంగా నమోదు చేయడం, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం, రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పి. సౌమ్య, డాక్టర్ హైమశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి, వైద్య సహాయకులు ఎం.టీవీఎన్ మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్‌తో పాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లిలో నూతన పుష్కర ఘాట్‌కు రూ.4.68 కోట్లు మంజూరు

- పుష్కర భక్తుల సౌకర్యార్థం ఘాట్ నిర్మాణం..
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి సమీపంలో నూతన పుష్కర ఘాట్ నిర్మాణానికి రూ.4.68 కోట్ల నిధులు మంజూరయ్యాయి. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో ఈ ఘాట్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వాడపల్లి పుణ్యక్షేత్రానికి పుష్కరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు సౌకర్యవంతంగా పవిత్ర గోదావరి స్నానాలు చేసేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో నూతన ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఘాట్లన్నింటినీ సమన్వయం చేస్తూ, భక్తులకు మరింత సౌకర్యంగా ఉండేలా నూతన పుష్కర ఘాట్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని స్నాన ఘాట్‌తో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వాడపల్లి పుణ్యక్షేత్రానికి ఉన్న ప్రత్యేక ప్రాధాన్యాన్ని, రానున్న పుష్కరాల్లో భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని నూతన పుష్కర ఘాట్ నిర్మాణానికి రూ.4.68 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు.



## బలివే రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ముసునూరు మండలం బలివే గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం శంకుస్థాపన చేశారు.రూ.2.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ,ప్రాచీన ఆలయాలు,ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సీతారామయ్య, పాలకవర్గచైర్మన్, సభ్యులు,అర్చకులు, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## దెందులూరు బాలికల వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు..





ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యన్. శ్రీలక్ష్మి, దెందులూరు లోని ప్రభుత్వ బాలిక సదన్ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ బాలికలకు నేటి సమాజంలో రక్షణ కరువైందని కావున ప్రభుత్వ అధికారులతో పాటు పౌరులు కూడా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులు బాలికలకే కాకుండా బాలురకు కూడా క్రమశిక్షణతో ఏ విధముగా నడుచుకోవాలి చిన్ననాటి నుండే నేర్పాలని, బాలికలు అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, ఎవైన సమస్య ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని 15100 ద్వారా జిల్లా న్యాయ సేవాదికార సంస్థను ఆశ్రయించి వచ్చిన తెలియజేశారు. బాలికలకు అందించే ఆహార పదార్థాల విషయంలో రాజీ పడవద్దని సుచికరమైన, పోషక ఆహారాన్ని అందించాలని సూచించారు మరియు కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ సూర్య చక్రవేణి ఐ.సి.డి.ఎస్., అధికారి తులసి తదితరులు పాల్గొన్నారు.

## చండీ అవతారంలో అమ్మవారు



ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి.

చాట్రాయిమండలంలోని పోలవరం గ్రామంలో బుధవారం బెజవాడ కనకదుర్గ అమ్మవారు చండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు . చండి అమ్మవారికి భుఖ్య జానకి ఎంతో ఘనంగా పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ తల్లి ఆలయ అర్చకురాలు మానికాల లక్ష్మి, లింగోజి శ్రీనివాసరావు (గురుస్వామి) , భవాని మాల ధరించిన భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 3.0లో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు శంకుస్థాపన

### రూ.15 లక్షలతో మెర్లపాలెం మాదిగపేటలో అభివృద్ధి పనులు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మెర్లపాలెం గ్రామంలోని మాదిగపేటలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారంతో ఈ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు గ్రామ నాయకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తయితే మాదిగపేటలోని ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతుండటంపై స్థానిక నాయకులు,



ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లవరపు నాగరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు వినయ్, పువ్వుల నాగరాజు, రంకిరెడ్డి కొండయ్య, మెర్ల అన్నవరం, పువ్వుల పోలరాజు, ఆకుల సతీష్, సన్నపు గుణభూషణం, ఎలిపే ఏసురత్నం, సవరపు సత్యనారాయణ, కొమ్మర సత్తియ్య, యార్లగడ్డ జాన్, పంచాయతీ కార్యదర్శి వల్లూరు సురేష్, వీఆర్ఓ వాసు, సిబ్బంది, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బలివే శ్రీ రామలింగేశ్వర ఆలయంకి పూర్వవైభవం

## మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

ముసునూరు మండలం బుధవారం బలివే గ్రామంలో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీరామ లింగేశ్వర స్వామి (బలే రామస్వామి) ఆలయ రూ 2.75 కోట్లతో పునఃప్రతిష్ఠ శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భూమిపూజలు చేసి, శంకుస్థాపన నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ పాలకవర్గం,వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ రూ



2.75 కోట్లతో పునఃనిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. నిర్మాణానికి అవసరం అయితే మరో రూ 2 కోట్లు మంజూరు చేయిస్తానని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చిన నిధులను రాష్ట్రంలో వేల సంవత్సరాలు దాటిన హైందవ దేవాలయాలు, గ్రామాల్లో ప్రజలు భాగస్వామ్యంతోనే నెలకొల్పుతున్న దేవాలయాలకు ఆ నిధులను మంజూరు చెయ్యాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ప్రకారం దేవాలయాలకు మహర్దశకలుగుతుందన్నారు. శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి రూ 3 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మించామని, రూ 2.75 కోట్లతో ఆలయ పునః నిర్మాణానికి టెండర్లను పిలుస్తున్నామని అన్నారు. గొల్లపల్లి రఘునాథఆలయ పునః



నిర్మాణానికి రూ 2.75 కోట్లు అంచనాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తెలియ జేశామని, స్థానిక సంస్థలు ఎన్నికల అవ్వగానే నిధులు మంజూరు చేయించి పనులు మొదలు పెడతామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లు తున్న బలివే రామ లింగేశ్వర స్వామి ఆలయం భక్తులుచే 'దక్షిణ కాశీ'గా ఎంతో భక్తిశ్రద్ధలతో పిలవబడుతోందని, ఆ స్థాయిలో అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతపూర్వ వైభవం సంతరించు కునేలా ఆగమశాస్త్ర నిబంధనలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రకారం ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లు, ఆలయ పాలకవర్గాన్ని, గ్రామపెద్దలకు సూచించారు. భక్తులు సౌకర్యార్థం ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయాలు అభివృద్ధి సమాజంలో సదాచారాలను, ఆధ్యాత్మిక భావనలనుపెంపొందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో దేవాలయాలు అభివృద్ధికి, కవులు, కళాకారులు మనం ఆదరిస్తే భక్తులు ఆధ్యాత్మిక విశ్వాసాలకు, గ్రామంలో ధార్మిక సంప్రదాయాలు మరింత మెరుగు పడతాయని అన్నారు. కుటుంబాలు అభివృద్ధికి, శాంతి, సోదర భావం, గ్రామాలు అభివృద్ధికి, అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే సూక్తికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో బి.ఏ.సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మకట్టి శ్యామలరావు, దేవస్థానం ఇవో పామర్తి సీతారామయ్య, ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి అరుణ భాస్కరరావు, ఆలయ పాలకవర్గ కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, కూటమి నాయకులు, పెద్దసంఖ్యలో భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి ఎస్సైగా వి. సురేష్ బాధ్యతల స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వి. సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన హనుమాన్ జంక్షన్, గన్నవరం ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తానని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సహకరించాలని కోరారు. కాగా, గతంలో ఆగిరిపల్లి ఎస్సైగా పనిచేసిన నాగరాజు తక్కువ కాలంలోనే వివాదరహితుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందారు.

# వెలివెలలో రూ 1.15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

## సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు నిర్మాణాలతో ప్రజల ఆనందోత్సాహాలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం లో అభివృద్ధి పనులను విస్తృతం చేసే కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో రూ 1.15 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూటమి నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కృషితో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించినట్లు నాయకులు తెలిపారు గ్రామంలోని ఆరు ప్రాంతాల్లో రూ 55 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు 59.5 లక్షలు గ్రావెల్ రోడ్లు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనుల ద్వారా గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడి ప్రజల రాకపోకలకు సౌలభ్యం ఏర్పడిందనీ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజల అవసరాలు కనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కూటమి నాయకులు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషిని వారు కొనియాడారు గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి రహదారులు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, ఎక్స్ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, కండిబోయిన నాగేశ్వరరావు, కోటి రాంబాబు,



దొమ్మేటి ఏసుదాసు, బోడ దపాటి వెంకట నారాయణ, బోడపాటి బుజ్జి, జీవి సత్యనారాయణ, మేడిది రాజబాబు, విత్తనాలు తారకరామారావు, తోకల సునీల్ బాబు, డాక్టర్ శివ, పెద్దింటి శ్రీను, రాయుడు పద్మ, ఆరేటి వరలక్ష్మి, గ్రామ ప్రజలు, తదితరనాయకులు పాల్గొన్నారు.

# చైర్మెన్ అభ్యర్థి రేసులో బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మున్సిపల్ చైర్మెన్ రేసులోకి సేవా బావం కలిగిన బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరి పేరు తెరమీదకి వచ్చింది. ఛైర్మెన్ పదవి ఎస్సీ జనరల్ అయినప్పటికీ అసలైన హిందు మాల మహిళ అయిన రిటైర్డ్ డిసిటీవో లక్ష్మీ బాల కోటేశ్వరి పేరు ఛైర్మెన్ అభ్యర్థిగా ఉంటే తిరుగుండదనే బావన పట్టణ ప్రజలలో వ్యక్తం అవుతుంది. ప్రధాన పార్టీల నుండి ఇప్పటికే బాల కోటేశ్వరిని ఛైర్మెన్ అభ్యర్థిగా తమ పార్టీ తరుపున పోటీలో ఉండమని కోరినట్లు ప్రచారం జరుగుతుంది. హిందూ మాలగా ఉంటూ శుభమాల సంస్థలో అనేకమంది పేద విద్యార్థులకు ఉచితంగా డ్రస్సులు పుస్తకాలు కొనివ్వడంతో పాటు రిటైర్డ్ అయిన వచ్చిన తర్వాత నూజివీడులో రెండు సంవత్సరాల



పాటు బాలోత్సవంనిర్వహించడ మే కాకుండా ఆమె మాతృమూర్తి బత్తుల వీరమ్మ పేరు మీద ఉన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతి ఉగాదికి సాహిత్య సేవా పురస్కారాలు నగదు బహుమతి ఇవ్వడమే కాకుండా స్వచ్ఛంద సేవా సంస్థ అయినటువంటి మానవతా సంస్థలో కూడా ఒక భాగంగా ఉంటూ ఎక్కడ ఎవరికి ఏ సహాయం కావలసిన వారిని ఆదుకుంటూ ఆమె మాతృమూర్తి బాటలోనే నడుస్తున్నటువంటి లక్ష్మి బాల కోటేశ్వరి ప్రస్తుతం శ్రీశైలంలో ఉన్న హిందూ మాల సత్రానికి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడి అక్కడ కూడా తనదైన శైలిలో ఎంతో మందికి సహాయ సహకారాలు చేస్తూ సత్రం యొక్క అభివృద్ధికి కృషి చేస్తూ ఉన్నారు. ఇలా చెప్పుకుంటే ఎన్నో సేవా కార్యక్రమాలను ఆమె ఒంటి చేత్తో నిత్యం కొనసాగిస్తున్నారు. సేవాబావం కలిగిన బత్తుల లక్ష్మీ కోటేశ్వరికి మున్సిపల్ ఛైర్మెన్ అభ్యర్థిగా ఏ పార్టీలో పోటీలో ఉన్నా అన్నీ వర్గాల మద్దతు పార్టీలకి అతీతంగా ఆమెకు లభించి విజయడంకా మోగించడం పక్కా అని పట్టణ వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## దీపావళి టపాసుల విక్రయదారులు ప్రభుత్వాలు అనుమతులు తీసుకోవాలి.

### ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా

దీపావళి పండుగ సందర్భముగా ఏలూరు రెవిన్యూ డివిజన్ పరిధి లోని మండలాల నందు తాత్కాలికముగా దీపావళి బాణా సంచా సామాగ్రి విక్రయించుకొనుటకు తాత్కాలిక లైసెన్స్ కొరకు ధరఖాస్తు చేసుకోను నవంబర్, 2వ తేదీ లోగా తమ కార్యాలయంనకు దరఖాస్తు చేసుకోవాలని ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుతో పాటు ధరఖాస్తు దారుని ఆధార్ కార్డు, పాన్ కార్డు, చలానా ఓరిజినల్, ధరఖాస్తుదారుడు తప్పని సరిగా జీఎస్టీ చెల్లించి సదరు రసీదును జతపరచాలన్నారు. సదరు లైసెన్స్ మంజూరు విషయములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఇచ్చిన ఆదేశములు, ఉత్తర్వులను అనుసరించి లైసెన్స్ లు మంజూరు చేయబడునని ఆర్డీఓ తెలియజేసారు.

# స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలి

## మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ,పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంతో పాటు కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలవాలని ఆకాంక్షించారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాజులూరు మండలం వెలుగు కార్యాలయంలో మహిళలకు నిర్వహించిన స్వయం ఉపాధి వృత్తి శిక్షణ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఫౌండేషన్






చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, మహిళలు సొంతంగా చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు స్థాపించి విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి, తమ నైపుణ్యాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఫినాయిల్ తయారీ, సర్ఫ్ తయారీ, డిష్‌వాష్ లిక్విడ్ తయారీ వంటి ఉత్పత్తుల తయారీతో పాటు వ్యాపార నిర్వహణలో మెలకువలు, వ్యాపార విస్తరణ, అభివృద్ధి, మార్కెటింగ్ అవగాహన, స్వాట్ అనాలిసిస్ తదితర అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు రుణాలు పొందేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు.ఈకార్యక్రమంలో కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు, తాడి మాచారెడ్డి (రామారెడ్డి) కూటమి పార్టీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వర్లు

### ఉదయం పూట కొద్దిసేపు పనులకు అంతరాయం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం కొద్దిసేపు సర్వర్ల మొరాయింపు కారణంగా కంప్యూటర్లు పనిచేయలేదు. దీంతో మ్యారేజ్ సర్టిఫికెట్లు తదితరు పనులకు వచ్చినవారు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సర్వర్లు పని చేయకపోవడంతో ఎంతకీ తంబు పడలేదు. దీంతో వచ్చిన వారంతా మళ్లీ మధ్యాహ్నం పూట మళ్లీ వచ్చి పనులు పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరైతే కంప్యూటర్ల ద్వారా కాకుండా గతంలో మాదిరిగా మాన్యువల్గా అయితేనే తొందరగా అయ్యేదని వ్యాఖ్యానించడం గమనార్హం

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో హుండీలు లెక్కింపు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ద్రాక్షారామం గ్రామంలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రామచంద్రపురం దేవాదాయ శాఖ తనిఖీదారుడు ఆర్ బాలాజీ రాంప్రసాద్ సమక్షంలో హుండీలు లెక్కింపు జరిగింది. జూలై 15 వి తేది నుండి అక్టోబర్ 14 వ తేదీ వరకు 90 రోజులకు ఆలయంలో గల హుండీ ల ద్వారా 25, లక్షలు 52, వేల 268 రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు అలాగే అన్నదాన భవనంలో గల హుండీ లెక్కించగా లక్షా 960 రూపాయలు





వచ్చినట్లుగా శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వాకతిప్ప గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి ఏ. రాంబాబు, అల్లం రామకృష్ణ , దవులూరి రామకృష్ణ , ఆళ్ల బుజ్జి , పసుమర్తి అయ్యప్ప , అర్చకులు, దేవస్థాన సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, సేవా సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో ఘనంగా 'అతిశయ లేక్ వ్యూ' ప్రారంభోత్సవం

### మంత్రి కొలుసు పార్థసారథి, సినీ నటుడు మురళీమోహన్, రాజా రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హాజరు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో శ్రీ నిలయ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో అమర్నేని వెంకట్రావు ఏర్పాటు చేసిన 'అతిశయ లేక్ వ్యూ' వెంచర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్, నటులు రాజా రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించి వెంచర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ బ్రహ్మలింగ చెరువు, చుట్టుపక్కల కొండలతో ఆగిరిపల్లి ప్రాంతం ప్రకృతి అందాలకు నిలయమని, గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో విశ్రాంతి గృహాలు, పర్యాటక వసతులు అభివృద్ధి చేస్తే పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. మురళీమోహన్ మాట్లాడుతూ ప్రకృతి అందాల మధ్య ప్రశాంతంగా ఉన్న అతిశయ లేక్ వ్యూ ఆకట్టుకుందని, భూమిపై పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

## వరిపొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

చాట్రాయి మండలంలోని చాట్రాయి గ్రామములో వరి పంట పొలాలును , బోర్ల ద్వారా నీటిలభ్యతను క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులతో బుధవారంజిల్లా వ్యవసాయ అధికారి, ఏలూరు sk హబీబ్ భాష చర్చించినారు. వరి సాగు రకాలను MTU - 1224 , MTU-1262 దిగుబడులు వివరాలు అడిగి తెలుసుకొనియున్నారు. రైతులను ఈ 15 రోజులు నీటి వినియోగాన్ని చాలా జాగ్రత్తగా వాడుకొని పంట దిగుబడులను కాపాడుకోవాలని తెలియజేసినారు. చాట్రాయి మండలంలో MTU-1224 సన్నాలు రకాన్ని 80% సాగు చేస్తు న్నారని రైతులు తెలియజేసినారు. డ్రిప్ ద్వారా సాగు చేయుచున్న మొక్కజోన్న పంటను పరిశీలించి మొక్కజొన్న విత్తనాల లభ్యతను, నాణ్యమైన విత్తనాలును డీలర్స్ వద్ద పొందాలని రైతులు విధిగా బిల్లులు పొందాలని తెలియజేసినారు. మొక్కజొన్న సీడ్ కంపెనీలు ద్వారా విత్తనాలు పొందిన రైతులు ఖచ్చితంగా అగ్రిమెంట్ కాపీలను పొందవలెనని తెలియజేసినారు. తదుపరి రబీ సీజన్కి ఎరువులు యూరియా లభ్యత వివరాలను తెలుసుకొని PACS, చాట్రాయి సొసైటీని సందర్శించి PACS సెక్రటరీ ద్వారా రైతులకు ఎరువులు వివరాలు తెలియచేసి రైతలతో చర్చించారు. రైతులకు అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా 80% రాయితీ పై మినుము, పెసర విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసినారు. చాట్రాయి మండలంలో రైతులు ప్రతీ ఒక్కరు వ-పంట చేయించుకొని రైతులు EKYC చేసుకోవాలని , రైతులు ద్వారా విశిష్ట సంఖ్య తప్పనిసరిగా పొందవలెనని తెలియజేయడమైనది. ఈ సందర్భనలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ శంకర్, వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొనినారు.

## త్రిశూల వ్యూహం పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పి మేకా సుధాకర్



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

త్రిశూల వ్యూహం పోస్టర్ ను డిఎస్పి మేకా సుధాకర్ ఆవిష్కరించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు బిఆర్ఆర్ అండ్ జీకేఆర్ ఛాంబర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే స్వాగత్ ఉత్సవ వేడుక సభ కళాశాల ప్రిన్సిపాల్ కారుమూరి వెంకట నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సబకు డి. ఎస్. పి మేకా సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. . ఈ సందర్భంగా త్రిశూల వ్యూహం పోస్టర్ ఆవిష్కరించి దాని గురించి మాట్లాడారు. త్రిశూల వ్యూహం పేరుతో డ్రగ్స్, ట్రాఫిక్, మహిళా భద్రత,సైబర్ నేరాలు పై పోలీసులు యంత్రాంగం దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ ఈ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించను నట్లు తెలిపారు. ఈరోజుల్లో క్రైమ్ రకరకాలుగా జరుగుతుందని, ప్రస్తుతం సైబర్ క్రైమ్ లో చదువుకున్న వారు, రిటైర్ అయిన వారు,అందరూ కూడా మోసపోతున్నారని తెలిపారు. గంజాయి వంటి మాధక ద్రవ్యాలకు యువత అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో కూడా అందరు మోసపోతున్నారని జాగ్రత్తగా ఉండాలని కోరారు.విద్యార్థులు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి స్నేహితులను ఎంచుకుని మంచి భవిష్యత్తును పొందాలని డిఎస్పి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలోకళాశాల కమిటీ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు,సీఐ జి శ్రీనివాస్, ఎస్సై పృథ్వీరాజ్,ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, కె. వి సీతారామరాజు, రేపాక ప్రవీణ్ బాను, కటారి నాగేంద్ర కుమార్, ఏబి ఎస్ మూర్తి, ఎన్ సీతారామారావు, బిహెచ్ విశ్వనాథరాజు, నాలం శ్రీనివాస్ గుప్త, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 15 అక్టోబరు 2026


## రీసర్వే పనులను వేగవంతం చేయాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం జిల్లా తాడపత్రి మండలంలో రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి మండలం ఎర్రగంటపల్లి మరియు బొందలదిన్నె గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించారు. ముందుగా ఎర్రగంటపల్లి గ్రామంలో రీసర్వే కింద గ్రౌండ్ ట్రూథింగ్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూథింగ్ పనులను వేగంగా చేపట్టాలని, ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అందులో రీసర్వే పనుల పురోగతి గురించి వివరాలు తెప్పించుకుని పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం బొందలదిన్నె గ్రామంలో పెట్రోల్ బంకు ఎన్.ఓ.సికి సంబంధించి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి కనకప్రసాద్, తాడిపత్రి తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో వాల్మీకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

### -వైసీపీ నాయకుడు వేణు రెడ్డిని కోరిన వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వాల్మీకి సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించి, జనాభా ప్రాతిపదికన కౌన్సిలర్ స్థానాలు కేటాయించాలని వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప కోరారు. ఈ మేరకు బుధవారం హిందూపురం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డిని వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి తమ విజ్ఞప్తిని తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాల్మీకి సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. వాల్మీకి మహిళకుథ మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించి రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చారని గుర్తుచేశారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. వాల్మీకి సామాజిక వర్గం పట్ల ఆయనకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలుఖ వాల్మీకుల జనాభా, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తగిన సంఖ్యలో కౌన్సిలర్ స్థానాలు కేటాయించాలని కోరారు. రాజకీయాల్లో వాల్మీకులకు సముచిత ప్రాతినిధ్యం లభించినప్పుడే తమ సామాజిక వర్గం అభివృద్ధికి మరింత అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. తమ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాల్మీకి సంఘం నాయకుల విజ్ఞప్తిపై గుడ్డంపల్లి వేణు రెడ్డి సానుకూలంగా స్పందించారు. వాల్మీకి సోదరులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి వాల్మీకి సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు, సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

**-విద్యార్థులకు బాలకృష్ణ పీఏ వీరయ్య పిలుపు**
**-పురంలో ఉచిత ఆన్‌లైన్ తరగతులు, వివేకానంద యూత్ స్టడీ సర్కిల్ ప్రారంభం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్రామీణ, వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉచిత ఆన్‌లైన్ తరగతులు, అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు వీరయ్య పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభ ఉన్న విద్యార్థులు అవకాశాలను కోల్పోకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు రూ.లక్ష విరాళంతో స్టడీ సెంటర్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ సూచనలతో ఏర్పాటు చేసిన వివేకానంద యూత్ స్టడీ సర్కిల్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అధ్యయన వాతావరణం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ఈ కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత ఆన్‌లైన్ తరగతులను వినియోగించుకుంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. పట్టుదల, నిరంతర శ్రమతో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తాను గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినని, ఐటీఐలో డీజిల్ మెకానిక్ కోర్సు చదివి ప్రస్తుతం అధికారిగా పనిచేస్తున్నానని తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తన అనుభవాన్ని వివరించారు. ఈ స్టడీ సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు ఉన్నతాధికారులు మార్గదర్శనం అందిస్తారని చెప్పారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలతో, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆర్థిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హిందూపురం నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణకు జిల్లా కలెక్టర్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. స్టడీ సెంటర్‌లో చేరాలనుకునే విద్యార్థినీ విద్యార్థులు కేంద్రం ఇన్‌ఛార్జి మారుతి ప్రసాద్‌ను 94411 05700 నంబరులో సంప్రదించి దరఖాస్తు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవం, భద్రతకు ప్రాధాన్యత.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### నగరంలో పింక్ టాయిలెట్స్ కు భూమి పూజ - అహుడా ఆధ్వర్యంలో 30లక్షలతో పింక్ టాయిలెట్స్

### చైర్మన్ టీసీ వరుణ్, ఎమ్మెల్సీ రమాదేవితో కలిసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం





అనంతపురం నగరంలోని మహిళల ఆత్మగౌరవం, భద్రతే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి అన్నారు. అనంతపురం నగరంలో ఎప్పటి నుంచి ఏర్పాటు చేయాలనుకుంటున్న పింక్ టాయిలెట్స్ కు భూమి జరిగింది. నగరంలోని టవర్ క్లాక్ సమీపంలోని ప్రెస్ క్లబ్ ఎదురుగా ఫ్లైఓవర్ కింద ఈ టాయిలెట్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(అహుడా) ఆధ్వర్యంలో రూ.30లక్షలతో వీటిని నిర్మించనున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి వీటికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు అహుడా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరానికి వచ్చే మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగినులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యను తీర్చడమే ఈ పింక్ టాయిలెట్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. బహిరంగ ప్రదేశాలలో మహిళలు ఇబ్బంది పడకుండా, వారి ఆత్మగౌరవాన్ని వ్యక్తిగత గోప్యతను కాపాడేలా వీటిని నిర్మిస్తున్నామన్నారు. ఇవి కేవలం సాధారణ శౌచాలయాలు మాత్రమే కావని..మహిళలకు అవసరమైన ఆధునిక సదుపాయాలు, నిరంతర నీటి సరఫరా, మెరుగైన లైటింగ్ వ్యవస్థతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళల రాకపోకలు ఎక్కువగా ఉండే కీలకమైన రద్దీ ప్రాంతాలను గుర్తించి స్వచ్ఛభారత్ ద్వారా ప్రదేశాలలో టాయిలెట్స్ లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అహుడా చైర్మన్ టీసీ వరుణ్ మాట్లాడుతూ ఇప్పటికే అహుడాలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. అలాగే ఆ సంస్థ ద్వారా ఎన్నో విభిన్న కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో టాయిలెట్స్ లేక మహిళలు పడే ఇబ్బంది గురించి తమ దృష్టికి వచ్చిందని.. అందుకే ఇప్పుడు వీటిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఎక్కడా ఇబ్బంది పడకుండా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపయోగించుకునేలా ఈ పింక్ టాయిలెట్లను నిర్మిస్తున్నామన్నారు. మహిళల భద్రత మాకు అత్యంత ముఖ్యమని.. అందుకే ఇక్కడ నిరంతర రక్షణ, పూర్తి పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక మహిళా సిబ్బందిని నియమిస్తామని చెప్పారు.

## నెరవేరిన మాజీ సైనికుల దశాబ్దాల కల

- సైనిక్ భవన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- టవర్ క్లాక్ వద్ద పాత తహసీల్దార్ కార్యాలయ ప్రాంతంలో సైనిక్ భవన్
- రూ.1.60కోట్ల మాజీ సైనికుల నిధులతో భవన నిర్మాణానికి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలోని మాజీ సైనికులు గత 20 నుండి 25 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సైనిక్ భవన్ కల సాకారమైంది. నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో గల పాత తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 1.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సైనిక్ భవన్ నిర్మాణ పనులకు బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, సైనిక సంక్షేమ శాఖ అధికారులు, మాజీ సైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరిహద్దుల్లో సేవలు అందించిన మాజీ సైనికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కటుబడి ఉందన్నారు. గత రెండు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత రెండు దశాబ్దాలుగా సైనిక్ భవన్ కోసం మాజీ సైనికులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించి.. ఈ రోజు పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే మాజీ సైనికులు, అమర జవాన్ల కుటుంబాలు, వీరనారీలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు, అర్జీలు ఇచ్చుకునేందుకు ఈ భవనం ఒక కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాలు నిర్వహించుకోవడానికి, వారి సంక్షేమ కార్యక్రమాలను చర్చించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ భవనాన్ని నిర్మించడం వల్ల రవాణా పరంగా అందరికీ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## స్థానిక సమరానికి సై...! - మూడు దశల్లో ఎన్నికలు.. -అభ్యర్థులకు గడువు పరిమితం

- ఉమ్మడి అనంతలో రాజకీయ పార్టీలకు అగ్నిపరీక్ష -అక్టోబర్ 28న మున్సిపల్ పోరు..
- నవంబర్ 3న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- అక్టోబర్ 30, నవంబర్ 5న ఫలితాలు -డిసెంబర్ 2తో ముగియనున్న పల్లె పోరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పల్లె నుంచి పట్టణం వరకు రాజకీయ సమరానికి తెరలేచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు నేతల వ్యూహాలు.. గెలుపు గుర్రాల కోసం పార్టీల అన్వేషణ.. టికెట్ల కోసం ఆశావహుల ప్రయత్నాలు.. వెరసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థానిక ఎన్నికల వేడి రాజుకుంటోంది. వీధివీధినా రాజకీయ చర్చలు, వాడవాడలా కొత్త సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. పురపాలక పీఠాలను దక్కించుకునేదెవరు, పల్లె పీఠాలపై విజయకేతనం ఎగురవేసేదెవరన్న ఉత్కంఠ రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ నెలకొంది. మూడు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు బలపరీక్షగా మారనున్నాయి. అభ్యర్థుల వ్యక్తిగత బలం, సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలపై ప్రజల స్పందన, పార్టీల మధ్య పొత్తులు, అంతర్గత విభేదాలు గెలుపోటములను ప్రభావితం చేయనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ నుంచి ప్రచారం, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి అడుగూ కీలకమే. అంతిమంగా ప్రజల ఓటు ఎవరికి పట్టం కడుతుంది, ఎవరి రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేస్తుంది, అన్నది వేచి చూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా రాజకీయాల్లో సందడి మొదలైంది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థ, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, గ్రామ పంచాయతీల్లో పట్టు సాధించేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. రిజర్వేషన్లు ఖరారు కావడం, ఎన్నికల తేదీలు ప్రకటించడంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల గడువు మాత్రమే ఉండటంతో అభ్యర్థుల ఎంపిక, బుజ్జగింపులు, పార్టీ నాయకులతో సంప్రదింపులకు సమయం పరిమితంగా మారింది.

**మూడు రోజులే నామినేషన్ల గడువు**

తొలి దశలో పట్టణ స్థానిక సంస్థలకు, రెండో దశలో మండల, జిల్లా పరిషత్ స్థానాలకు, మూడో దశలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు అక్టోబర్ 16 నుంచి 18 వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుంది. అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 21న ఉపసంహరణకు తుది గడువు నిర్ణయించారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 19న నోటిఫికేషన్ విడుదల కానుంది. అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 24న నామినేషన్ల పరిశీలన, 27న ఉపసంహరణకు గడువు ఉంటుంది. నవంబర్ 3న పోలింగ్, అవసరమైతే 4న రీపోలింగ్ నిర్వహించి, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో మూడు విడతలుగా నిర్వహించనున్నారు. ఆయా విడతలకు సంబంధించిన నోటిఫికేషన్ల ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలు కొనసాగనున్నాయి. పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

**పురపాలక పీఠాలపై ఉత్కంఠ**

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని పురపాలక సంఘాలు, అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కీలకంగా మారనున్నాయి. అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానం, హిందూపురం సహా ఇతర పురపాలక సంఘాల చైర్‌పర్సన్ స్థానాలకు ఖరారైన రిజర్వేషన్లు అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించనున్నాయి. హిందూపురం చైర్‌పర్సన్ స్థానం బీసీ జనరల్‌కు కేటాయించడంతో బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఆశావహులు అవకాశాలపై దృష్టి సారిస్తున్నారు. హిందూపురంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి మధ్య సమన్వయం ఎలా ఉంటుంది..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళుతుందన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అభ్యర్థుల ఎంపిక, స్థానిక నాయకుల ప్రభావం, వార్డులవారీగా పార్టీల బలం, ప్రజా సమస్యలపై స్పందన ఎన్నికల ప్రచారంలో ప్రాధాన్యం పొందనున్నాయి. కదిరి, గుంతకల్లు, మడకశిర, ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి, తాడిపత్రి, రాయదుర్గం తదితర పట్టణాల్లోనూ రాజకీయ సమీకరణాలు కీలకంగా మారనున్నాయి. రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక, కూటమి భాగస్వాముల మధ్య సీట్ల సర్దుబాటు, రెబల్ అభ్యర్థుల ప్రభావం వంటి అంశాలు ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి.

**సామాజిక వర్గాల డిమాండ్లతో కొత్త చర్చ**

రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో కురుబ, వాల్మీకి, బోయ, దళిత, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు స్థానిక సంస్థల్లో తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నారు. హిందూపురంలో ఈ డిమాండ్లు ఇప్పటికే రాజకీయ చర్చకు దారితీశాయి. చైర్‌పర్సన్ పదవితో పాటు కౌన్సిలర్ స్థానాల కేటాయింపులోనూ తమ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయా సంఘాల నాయకులు కోరుతున్నారు. మూడు రోజుల నామినేషన్ గడువు నేపథ్యంలో ఆయా సామాజిక వర్గాల ఆశావహులకు పార్టీలు ఎంత మేరకు అవకాశాలు కల్పిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. సామాజిక సమీకరణాలతో పాటు రిజర్వేషన్ నిబంధనలు, అభ్యర్థుల అర్హతలు, స్థానికంగా పార్టీలకు ఉన్న బలం ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరగాల్సి ఉంటుంది.

**ఎంపీపీ, జెడ్పీ పీఠాలపై గ్రామీణ పోరు**

నవంబర్ 3న జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు గ్రామీణ రాజకీయాలకు కీలకంగా మారనున్నాయి. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో మండలాలవారీగా పట్టు సాధించేందుకు రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. నామినేషన్ల స్వీకరణకు అక్టోబర్ 21 నుంచి 23 వరకు మాత్రమే గడువు ఉండటంతో అభ్యర్థుల ఎంపికను త్వరగా పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల సమస్యలు, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు గ్రామీణ ఎన్నికల్లో ప్రధాన చర్చగా మారే అవకాశం ఉంది. స్థానిక నాయకుల వ్యక్తిగత ప్రభావం, గ్రామాల్లో వారికి ఉన్న సంబంధాలు, పార్టీ సంస్థాగత బలం కూడా ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి. నవంబర్ 5న వెలువడే ఫలితాలు మండల, జిల్లా పరిషత్ రాజకీయాల్లో పార్టీల బలాబలాలను వెల్లడించనున్నాయి.

**డిసెంబర్ 2తో పల్లె పోరుకు ముగింపు**

గ్రామ పంచాయతీ ఎన్నికలు నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో గెలుపు కోసం గ్రామస్థాయిలో పోటీ నెలకొననుంది. అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, కుటుంబాల ప్రభావం, గ్రామ సమస్యల పరిష్కారంలో వారి పాత్ర వంటి అంశాలు ఈ ఎన్నికల్లో కీలకంగా ఉండనున్నాయి. పట్టణ ఎన్నికల్లో ముందుగా ఫలితాలు వెలువడనుండగా, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి. చివరిగా గ్రామ పంచాయతీ ఎన్నికలతో స్థానిక ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. వరుసగా జరిగే ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు తమ ప్రజాదరణను అంచనా వేసుకునే అవకాశాన్ని కల్పించనున్నాయి.

**అభ్యర్థులకు కఠిన పరీక్ష**

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకోనున్నాయి. నామినేషన్లకు మూడు రోజుల గడువు మాత్రమే ఉండటంతో ఆశావహులు టికెట్ల కోసం పార్టీ నాయకత్వాల చుట్టూ తిరగడం, స్థానిక సమీకరణాలను అనుకూలంగా మలుచుకోవడం, పోటీకి అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవడంపై దృష్టి సారించనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అక్టోబర్ 30న, ఎంపీటీసీ--జెడ్పీటీసీ ఎన్నికల్లో నవంబర్ 5న ఫలితాలు వెలువడనున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఆయా విడతల్లోనే ప్రకటించనున్నారు. అభ్యర్థుల ఎంపిక, కూటమి సమన్వయం, స్థానిక సమస్యలు, ప్రజల స్పందనలే గెలుపోటములను నిర్ణయించనున్నాయి. దీంతో మూడు దశల స్థానిక ఎన్నికలు ఉమ్మడి అనంతపురం జిల్లా రాజకీయ పార్టీలకు అగ్నిపరీక్షగా మారనున్నాయి.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 15 అక్టోబరు 2026


## పులివెందులలో 'సింధూర్ వీధి'గా నామకరణం

### - ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో బీజేపీ బోర్డు ఏర్పాటు

### త్వరలో మున్సిపల్ కౌన్సిల్‌లో అధికారిక తీర్మానం

### -: బీజేపీ ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల
దేశానికి గర్వకారణంగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ సమీపంలోని ఒక వీధికి 'సింధూర్ వీధి'గా నామకరణం చేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆ వీధి వద్ద 'సింధూర్ వీధి' పేరుతో బోర్డును ఏర్పాటు చేశారు. దేశభక్తి, జాతీయ గౌరవం, భారత సైనికుల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్‌ను స్మరించుకునేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. భారత సైన్యం ప్రదర్శించిన పరాక్రమం, దేశ ప్రజల్లో నింపిన ఆత్మవిశ్వాసాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్య క్రమం నిర్వహించామని, రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 'సింధూర్ వీధి' పేరుకు అధికారిక తీర్మానం చేయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో జాతీయ భావాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భానుప్రకాష్, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, లక్ష్మయ్య, విజయలక్ష్మి, లక్ష్మీ నారి, రమణారెడ్డి, వాజ్‌పేయి నాయుడు, విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులపై చర్చ

### - టిడిపి ఇన్‌చార్జి బీటెక్ రవితో దాసరి రవిశంకర్ చర్చలు



ప్రజాభూమి, పులివెందుల
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ తరపున వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల అంశంపై స్థానిక టిడిపి కార్యాలయంలో చర్చించారు. ఈ మేరకు పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బీటెక్ రవితో, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త దాసరి రవిశంకర్ చర్చలు జరిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుంచి పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల అంశంపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నియోజకవర్గ సమన్వయకర్త ఉమర్, పార్లమెంట్ నిర్వాహకదల్ సభ్యుడు ఫారూక్, సపోర్ట్ టీం సభ్యుడు మాదాసు యువరాజు, నియోజకవర్గ నిర్వకదల్ సభ్యులు భరత్ రెడ్డి, ప్రసాద్, బాబావల్లి, నాయకులు జగదీష్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కూష్మాండదేవి అలంకారంలో శ్రీ దుర్గమ్మ తల్లి

### - పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.. ఆలయంలో విశేష పూజలు




ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ దుర్గమ్మ తల్లి శ్రీ కూష్మాండదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం. రవికుమార్ రెడ్డి తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో అమ్మవారికి పంచామృత అభిషేకం, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం



అమ్మవారిని శ్రీ కూష్మాండదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. పది రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 20న నిర్వహించనున్న శ్రీ దుర్గమ్మ తల్లి గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని నిర్వాహకులు కోరారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

### - నిత్యావసర ధరలు తగ్గించాలి.. రఘువీరారెడ్డి, తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడు, పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులతో తాగునీరు, సాగునీరు, పశుగ్రాసం, ఉపాధి లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యులపై భారం పడుతోందని తెలిపారు. బియ్యం, పప్పులు, వంట నూనెలు, ఉల్లి, మిర్చి, చక్కెర, కూరగాయల ధరలు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ హస్తం పథకం ద్వారా చౌక ధరల దుకాణాల్లో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను అందించేదని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధంగా సరుకులను తక్కువ ధరలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ శాసనసభ్యుడు సుధాకర్, కదిరికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి ప్రసాద్, అహ్మద్ హుస్సేన్, మోహన గాంధీ, నచ్చుబాలకృష్ణ యాదవ్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ సమన్వయకర్త సింగం శివమోహన్ రెడ్డి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ నాయకులు పూల నజీర్, జిలానీ భాష, ఎర్రగుంట్ల ఓబయ్య, వేంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యత

### - పోటీకి సిద్ధంగా ఉండండి

### ప్రచారానికి బౌన్సర్లు పెట్టుకోవడం ఏమిటి?

### - టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల
పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కుమార్ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. బుధవారం టీడీపీ కార్యాల యంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వార్డుల వారీగా పోటీ చేయాలనుకునే వారి పేర్లను పరిశీలించి ఏకాభిప్రా యంతో సింగిల్ పేరును ప్రపోజల్స్ గా పంపాలన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం ప్రాణాలకు తెగించి ఏజెంట్లుగా కూర్చున్న వారికి కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అభ్యర్థుల ఎంపికపై ఉన్న చిన్నపాటి విభేదాలను పెద్దలతో మాట్లాడి సరిదిద్దామని, సాయంత్రం అందరికీ తెలిసిన ఒకే పేరును అధికారికంగా ప్రకటిస్తామ న్నారు. పులివెందులలో ఎన్నికల ప్రచారం కోసం బౌన్సర్లను పెట్టుకున్నా రంటే వాళ్ల పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుందని, ఇప్పటికే సగం ఓడిపోయినట్లేనని విమర్శించారు. దశాబ్దాలుగా అధికారంలో ఉండి ఏం చేశారని, మళ్లీ చివరి అవకాశం అని అడగడం సిగ్గుచేట న్నారు. మున్సిపాలిటీలో పనుల పేరుతో 7 శాతం కమిషన్ తీసుకుని నాణ్యత లేకుండా పనులు చేశారని ఆరోపించారు. ప్రతి వార్డులో బాక్సులు పెట్టి, ఆ వార్డుకు ఏం కావాలో ప్రజల చేత స్లిప్స్ పై రాయించుకుని దాని ఆధారంగా మ్యానిఫెస్టో తయారు చేస్తామన్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత ప్రత్యేక బ్యాచ్ లుగా విడిపోయి ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఈ పది రోజులు అందరూ కష్టపడితే మున్సిపాలిటీని గెలవడం ఖాయమని, తద్వారా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు కూడా సులభమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

## డి.ఎస్.పి పావని ని కలిసిన కాంగ్రెస్ నేతలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సబ్ డివిజన్ నూతన డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన పావని గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల బాలికల జూనియర్ కళాశాల వద్ద ఆకతాయిల ఆగడాలు అధికంగా ఉన్నాయని, మరియు స్వర్ణముఖి కట్ట అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా ఉన్నాయని తెలియచేయగా డి.ఎస్.పి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సుధాయాదవ్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, అరుణ్, చరణ్, జోసెఫ్, సారధి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి నవరాత్రి ఉత్సవాలు - గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

### ప్రత్యేక హోమాలు, పూజలతో భక్తజన సందోహం



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలో వాసవి నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజైన బుధవారం వాసవి అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉభయదాతల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం, మహా మంగళహారతి అనంతరం ధన్వంతరి హోమం, రుద్ర హోమం, మహా నివేదన తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక వేదికపై గాయత్రీ దేవి అలంకారంలో కొలువు దీరిన అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. పది రోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ప్రతిరోజూ వివిధ అలంకారాల్లో దర్శనమిస్తారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు.. పరిశుభ్రమైన వాతావరణం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం సాయంత్రం వినాయకుని గుడి, కెనాల్ రోడ్, వన్‌టౌన్ ప్రాంతాల్లోని హోల్డింగ్ ఏరియాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హోల్డింగ్ ఏరియాల్లో నిరంతర తాగునీటి సదుపాయంతో పాటు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తాగునీటి సౌకర్యాలను అందుబాటులో ఉంచడంతోపాటు, వినియోగించిన వాటర్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను సేకరించేందుకు డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసి నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతున్నారు. హోల్డింగ్ ఏరియాల్లో భక్తుల రాకపోకలు నిరంతరం కొనసాగుతున్నప్పటికీ, ప్రతి కంపార్ట్‌మెంట్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఒక విడత భక్తులు ముందుకు సాగిన వెంటనే తదుపరి విడత భక్తులకు కూడా శుభ్రమైన పరిసరాలు అందుబాటులో ఉండేలా పారిశుద్ధ్య కార్యకలాపాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. భక్తుల ఆరోగ్యం, సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ విజయవాడ నగరపాలక సంస్థ సమర్థవంతమైన పారిశుద్ధ్య నిర్వహణతో మెరుగైన వాతావరణాన్ని అందిస్తోంది. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. సి. హెచ్. నిర్మల గ్లోరీ, ఎండోమెంట్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

### రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఎస్సై హారిక సూచన



ప్రజాభూమి, సిద్ధవటం: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని సిద్ధవటం ఎస్సై హారిక సూచించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్ధవటం మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులు, 9 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు ఘర్షణలకు దారితీయకుండా నాయకులు తమ కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులకు సహకరించాలని ఎస్సై హారిక కోరారు.

## సిద్ధవటం మండలంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### -వివిధ అలంకరణల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు.. భక్తిశ్రద్ధలతో పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నాలుగో రోజు సందర్భంగా పలు గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవార్లు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మాధవరం-1 బంగారుపేటలోని గంగాభవాని అమ్మవా రు బాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో, ఉప్పరపల్లెలో అమ్మవారు మహాచండీ అవతారంలో, మాధవరం-1లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారు గజలక్ష్మి అలంకరణలో, మాధవరంలోని మంగళగౌరీ అమ్మవారు చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన చేనేత విభాగ కార్యదర్శి రాటాల రామయ్య మాట్లాడుతూ, అమ్మవారి కృపతో సకాలంలో వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ భక్తుల్లో భక్తిభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన - ప్రశాంత ఎన్నికలకు చర్యలు



ప్రజాభూమి, పులివెందుల
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పోలీసు అధికారులు పరిశీలించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీ నాయక్ ఆధ్వర్యంలో వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సుబ్రహ్మణ్యం, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం నాలుగవ రోజు సందర్భంగా అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, జపాలు, చండీ పారాయణం నిర్వహించి మహా నివేదన, మహా మంగళహారతి సమర్పించారు. రాత్రి అమ్మవారు ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

## ఆర్జీయుకేటి ఆర్కెవ్యాలీలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ

### - నాలుగు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమి, వేంపల్లె
ఆర్జీయూకేటీ ఆర్కె వ్యాలీలో నాన్ టీచింగ్ సిబ్బందికి నాలుగు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు కంప్యూటర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆర్జీయూకేటీ ఆర్కె వ్యాలీ, స్కిల్ ఏపీ--ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ సురేశ్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయవినీల్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతోంది. నేర్చుకోండి.. సాధన చేయండి.. ఎదగండి అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కంప్యూటర్ వినియోగం, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించే విధానాలతోపాటు, మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. శిక్షకులు ఎం. నరసింహులు, ఎస్. దివాకర్ వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. సిబ్బందిలో కంప్యూటర్ నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈబీఎస్ కోఆర్డినేటర్ డా. బిన్నీ, అసోసియేట్ కోఆర్డినేటర్ దుర్గా కిషోర్ సమన్వయం చేస్తున్నారు.

ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 8

గురువారం 15 అక్టోబరు 2026

## శ్రీ మరకత కాళీదేవి శ్రీ భువనేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం





ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, నాల్గవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీభువనేశ్వరీ దేవికివిశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ భువనేశ్వరీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## గోమాతకు పూజ.. సనాతన ధర్మానికి గౌరవ - టీటీడీ అదనపు ఈవో

### ఎస్వీ గోశాలకు 5 దేశీయ ఆవులు విరాళంగా



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సనాతన ధర్మంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ గోమాతను పూజించి గోసంరక్షణకు తమ వంతు కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుపతిలోని టీటీడీ ఎస్వీ గోశాలకు బుధవారం ఆయన 5 దేశీయ గోవులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అర్చకులు ముందు గా ఎస్వీ గోశాలలోని వేణుగోపాలస్వామికి పూజలు నిర్వహించిన తర్వాత గోదాన పూజ చేయించారు. ఆ తర్వాత అదనపు ఈవో గోవులకు దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోవును తల్లిగా భావించి పూజించడం మన సనాతన సంప్రదాయమని తెలిపారు. గోపూజతో శుభకార్యాలను ప్రారంభించడం శుభప్రదమని సనాతన ధర్మం చెబుతోందన్నారు. అనంతరం 5 గోవులను ఎస్వీ గోశాల డైరెక్టర్ శివకుమార్‌కు అందజేశారు. గోశాలను సందర్శించిన అదనపు ఈవో గోవులకు అందిస్తున్న దాణా, వాటి ఆరోగ్య సంరక్షణ, నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోవుల సంరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. గోశాల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల మేనేజర్లు డా. డి. నాగరాజు, డా. టి.వి. సుధాకర్, డా. బాలసుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకటాద్రి పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వండి

### -సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ, పోటీ చేసే అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా అధికారులు, కూటమి నేతలు వేధిస్తున్నారని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎన్నికల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మీ సేవ, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ వార్డు కేంద్రాల్లో సర్వర్లు పని చేయడం లేదనే నెపంతో కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో తమకు సరైన పోటీ ఉండకూడదనే దురుద్దేశంతోనే కూటమి నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పోటీ చేసే అభ్యర్థులందరికీ ఎలాంటి ఆటంకాలు లేకుండా వెంటనే కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని జనమాల గురవయ్య డిమాండ్ చేశారు.

## తొండవాడలో యూడీఎస్ పనులకు రూ.13.50 లక్షలు మంజూరు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం తొండవాడ గ్రామపంచాయతీలో మూడు ప్రాంతాల్లో అండర్ డ్రైనేజ్ సిస్టమ్ (యూడీఎస్) పనుల కోసం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రూ.13.50 లక్షలు మంజూరు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, సీనియర్ నాయకులు శంకరయ్య యాదవ్, శంకర్ యాదవ్, యువ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర, అయ్యప్ప, బాలకిషోర్, సాయి యాదవ్, ప్రసాద్ తో పాటు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ ఉగ్రప్రత్యంగిరా శరన్నవ రాత్రి మహోత్సవాలు..!

### కుష్మాండ అలంకరణలో శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా దేవి..




ప్రజా భూమి ప్రతినిధి, తొండవాడ

మండల పరిధిలోని తొండవాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా దేవికి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గావించి, పూజలు నిర్వహించారు . అనంతరం ఉత్సవ మూర్తిని వాహన మండపము నకు తీసుకువచ్చి కుష్మాండ అలంకరణ నిర్వహించి, కుష్మాండ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయదారులుగా తిరుపతికి చెందిన డి. శ్రీధర్, ముంబై కి చెం దిన శ్రీకాంత్ వ్యవహరించిరి. వీరికి ఆలయ పీఠాధిపతి పూజారి సూరిస్వామి, వేద పండితులు జి. సీతారామ శర్మ తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు పూజారి శివశంకర్ ప్రసాద్, వడ్డీ కాసుల రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

# నాయుడుపేట మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ....!

### షేక్ షాకీరా నుంచి చెందోటి సుజాత వరకు.. తెరపైకి కొత్త పేర్లు....!

### జనరల్ మహిళ రిజర్వేషన్‌తో మారుతున్న రాజకీయ సమీకరణాలు.. ఆశావహుల్లో గుబులు....!

ప్రజ భూమి ప్రతినిధి తడుకు చందు నాయుడుపేట.....

నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ఎవరిని వరిస్తుందన్న ప్రశ్న ఇప్పుడు పట్టణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జనరల్ మహిళ రిజర్వేషన్ నేపథ్యంలో ఆశావహుల అంచనాలు తలకిందులవుతున్నాయా? ఇన్నాళ్లు పదవిపై ఆశలు పెట్టుకున్న వారికి అవకాశం దక్కుతుందా? లేక కొత్త పేర్లతో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా? అన్న చర్చలు జోరందుకున్నాయి. తాజాగా నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు 786 రఫీ సతీమణి లిషేక్ షాకీరాలి పేరు చైర్‌పర్సన్ అభ్యర్థిత్వానికి సంబంధించి రాజకీయ వర్గాల్లో చర్చకు రావడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు లిచెందోటి సుజాతలి పేరు కూడా తెరపైకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రజక సామాజిక వర్గానికి చెందిన మహిళ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం వినిపిస్తున్నప్పటికీ, ఈ పేర్లపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. 32 వార్డులతో కూడిన నాయుడుపేట మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ ఎంపికతో పాటు వార్డుల పంపకాలు కూడా కీలకంగా మారనున్నాయి. పదవిపై ఆశలు పెట్టుకున్న నాయకులు, వారి అనుచరులు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఒకవైపు సామాజిక సమీకరణాలు, మరోవైపు పార్టీ విధేయతలు, స్థానిక నాయకుల పలుకుబడి.. ఇలా అనేక అంశాలు చైర్‌పర్సన్ ఎంపికను ప్రభావితం చేసే అవకాశముంది. నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందా? కొత్త పేర్లకు అవకాశం దక్కుతుందా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. కొందరు పార్టీ నిర్ణయంపై ఆశలు పెట్టుకుంటుండగా, మరికొందరు ప్రత్యామ్నాయ రాజకీయ అవకాశాలపై దృష్టి సారిస్తున్నారనే చర్చ సాగుతోంది. అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ, పార్టీ శ్రేణులకు నమన్యాయం చేయగల నాయకత్వాన్ని ఎంపిక చేయడం అధిష్ఠానానికి కీలక పరీక్షగా మారనుంది. ఓసీ వర్గానికి అవకాశం




కల్పిస్తే రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయి? ఇతర సామాజిక వర్గాల ఆశలు ఎలా నెరవేరుతాయి? అనే అంశాలపై కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వం తీసుకోవాల్సి ఉంది. ఒక మున్సిపాలిటీలో సుగమనం.. మరో మున్సిపాలిటీలో ఆగమనం?లి అన్నట్టుగా స్థానిక రాజకీయాల్లో పరిస్థితులు మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరెంత బలంగా కనిపించినా, చివరికి పార్టీ అధిష్ఠానం నిర్ణయమే కీలకం కానుంది. ఎద్లు లేకుండా బండి నడవదు.. కీలక వర్గాల మద్దతు లేకుండా రాజకీయ పయనం సాగదు! అన్న చర్చ నాయుడుపేట రాజకీయాల్లో వినిపిస్తోంది. మాటల హడావుడి కంటే వ్యూహం, వ్యక్తిగత ఆశల కంటే సమన్వయం, వర్గ విభేదాల కంటే ఐక్యతే రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. మరి నాయుడుపేట మున్సిపల్ పీఠం షేక్ షాకీరాను వరిస్తుందా? చెందోటి సుజాతకు అవకాశం దక్కుతుందా? లేక అధిష్ఠానం మరో అనూహ్య పేరును తెరపైకి తీసుకువస్తుందా? నాయుడుపేట రాజకీయాల్లో అసలు ఉత్కంఠ ఇప్పుడే మొదలైంది.. తుది నిర్ణయం వచ్చే వరకు ఈ పీఠం ఎవరిదో చెప్పడం కష్టమే!.

# మోసం చేసేందుకు మళ్లీ వస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త!

- టీడీపీ నేతల హామీలపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్
- స్థానిక సమరానికి వైఎస్సార్‌సీపీ సన్నద్ధం..
- రామచంద్రాపురంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం:

ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించారు.. అధికారంలోకి వచ్చాక అమలులో నిర్లక్ష్యం చూపుతున్నారు.. అధికారంలోకి రావడానికి చంద్రబాబు ఎన్ని అబద్ధాలు.. ఎన్ని మోసాలు చెప్పారో.. అంతకంటే ఎక్కువగా చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన పులివర్తి నాని అసత్యపు వాగ్దానాలు చేశారు.. చెప్పిన మాటలు నీటి మూటలుగా తేల్చిన పెద్ద మనుషులు.. ఇప్పుడు మళ్లీ స్థానిక ఎన్నికలలో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారు..ప్రజలారా.. తస్మాత్ జాగ్రత్త.. వారి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రామచంద్రాపురం మండలం సొరకాయల పాలెం నుంచి బుధవారం స్థానిక ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేయడం.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను తెలియపరచడానికి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. ముందుగా సొరకాయలపాలెం, దేసూరికండ్రిగ, నెన్నూరు గ్రామ పంచాయతీల్లో పార్టీ నేతలు, కార్యకర్తలను స్వయంగా కలుసుకుని స్థానిక ఎన్నికల ప్రాముఖ్యత, పోటీ చేయడం వల్ల కలిగే మంచిని వివరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్న టీడీపీ నేతల హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు.

**పంచాయతీ పోరుకు సమాయత్తం**

స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని మోహిత్‌రెడ్డి సూచించారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. పంచాయతీల్లో పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించే ప్రయత్నాలు జరిగితే కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని మోహిత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేయాలని, ఎవరికైనా సమస్య ఎదురైతే అండగా ఉంటానని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నాయకులకు గుర్తింపు కార్డుల పంపిణీ**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులకు గుర్తింపు కార్డులు అందించడంతోపాటు, వాటి ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించారని మోహిత్‌రెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిన జగన్‌కు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కానుక అందించాలని కోరారు. అనంతరం ఆయా పంచాయతీలకు చెందిన నాయకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భానుకుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకుడు యోగానందరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు లోకేష్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మాజీ కోఆప్షన్ మెంబర్ రాజేంద్ర, మండల పార్టీ కార్యదర్శులు మునీంద్ర బాబు, చంద్రారెడ్డి, చంద్రబాబు, బాబురెడ్డి, నరేష్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానం నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి

### -: మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తుల కానుకల ద్వారా వచ్చే నిధులను వృథా చేయకుండా, నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే అరికట్టాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు: రాహు-కేతు పూజల విశిష్టత: శ్రీకాళహస్తి వాయులింగేశ్వర దివ్యక్షేత్రంలో జరిగే రాహు-కేతు పూజలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందాయని, జాతక దోష నివారణ కోసం ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వస్తుంటారని పేర్కొన్నారు. నిరుపేదలు, సామాన్య భక్తులకు కూడా ఈ పూజలు అందుబాటులో ఉండేలా ?500 రుసుము పూజలను నిరంతరాయంగా కొనసాగించాల్సిన బాధ్యత పాలకమండలిపై ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ ఉల్లంఘన - ?77 లక్షల వృథా: దేవాలయ అభివృద్ధి కోసం పర్మినెంట్ కన్స్ట్రక్షన్‌తో కూడిన 'మాస్టర్ ప్లాన్' ఇప్పటికే అందుబాటులో ఉందని తెలిపారు. నాలుగో నంబర్ గేటు వద్ద, దేవాలయానికి నైరుతి దిశలో నిబంధనల ప్రకారం శాశ్వత మండపాలు నిర్మించాల్సి ఉండగా, వాటిని పక్కనబెట్టి నిబంధనలకు విరుద్ధంగా ?77 లక్షల దేవస్థానం నిధులతో తాత్కాలిక రేకుల షెడ్లను ఏర్పాటు చేయడం తీవ్ర నిధుల దుర్వినియోగమేనని మండిపడ్డారు. సినిమా సెట్టింగ్‌లా షెడ్ల నిర్మాణం: ప్రఖ్యాత వైదిక బృందం, ప్రధాన అర్చకులు ఉన్నటువంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టకుండా, సినిమా సెట్టింగ్‌ల తరహాలో రేకుల షెడ్లు వేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలోనూ నిరుపయోగమైన నిర్మాణాలు: గతంలో దుర్గమ్మ కొండపై విశౌట్ టెండర్లతో నిర్మించిన రేకుల షెడ్లు, బుకింగ్ కౌంటర్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయని గుర్తుచేశారు. డార్మిటరీలుగా మార్చాలి: సామాన్య భక్తులు హుండీలో వేసే కానుకల సొమ్ముతో చేపట్టిన ఈ నిర్మాణాలను భక్తులకు ఉపయోగపడేలా ఉచిత డార్మిటరీలుగా (విశ్రాంతి భవనాలుగా) మార్చాలని సూచించారు. ఈవో గారు పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తున్నామని చెప్పే పాలకమండలి అధ్యక్షులు, ఎమ్మెల్యే, మరియు ఈవో ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తక్షణమే సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, నిధుల దుర్వినియోగానికి కారణమైన అంశాలపై సమగ్ర పరిశీలన జరపాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి భక్తుడిగా ఈవో గారిని కోరుతున్నట్లు తెలియజేశారు.

## సర్వే నంబర్ 462లో ఆరు నివాసాల దారిని ఏకంగా ఒకడే కబ్జా చేశాడు: బాధితుల ఆవేదన!



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం గురవరాజు పల్లి పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురంసర్వే నంబర్ 462లో తీవ్రమైన ఆక్రమణల తరచు వివాదాలకు దారితీస్తోంది. ఈ462 సర్వే నంబర్ పరిధిలో ఆరు ఇళ్లకు సంబంధించిన ముఖ్యమైన సందు దారిని, మిగతా ఐదుగురికి నడిచే హక్కు లేదని ఒక వ్యక్తి మాత్రమే పూర్తిగా ఆక్రమించుకున్నాడని స్థానికులు వాపోతున్నారు. గతప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో గోడలు, బాత్రూమ్‌లు నిర్మించి తమపై అక్రమ కేసులు బనాయించి నానా రకాలుగా హింసించారని బాధితులు ఆరోపించారు. అయితే, అధికారులు స్పందించి కేవలం చెట్లను మాత్రమే తొలగించారే తప్ప, అసలైన ఆక్రమణలను మాత్రం తొలగించలేదని బాధితులు ఆరోపించారు. పైగా అప్పట్లోనే తమ ఇళ్లను కూల్చివేశారని, దీనిపై మాజీ ఎమ్మెల్యేను కూడా సంప్రదించి ఆందోళనలుచేపట్టామని, క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకోకుండా కేవలం వచ్చి వెళ్లే పద్ధతి సరికాదని, సమస్యను పూర్తిగా పరిశీలించి అధికారులు చిన్నంగా పరిశీలించి తగిన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. గత పదేళ్లుగా ఈ వివాదం నడుస్తోందని, రౌడీషీటర్ ప్రకాష్ అనే వ్యక్తి దీని వెనుక ఉండి అనవసర రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మిగిలిన ఆక్రమణలను తొలగించి, రోడ్డు వేయించి తమకు తగిన శాశ్వత న్యాయం చేయాలని బాధితులు సవినయంగా, రేణిగుంట తాసిల్దార్ కు అర్జీ సమర్పించారు. .

## స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్‌లో కీలక చర్చ!

### సీనియర్ నాయకుడు డా. బత్తయ్య నాయుడుతో భేటీ అయిన శ్రీకాళహస్తి కాంగ్రెస్ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. బత్తయ్య నాయుడుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, వివిధ వార్డుల్లో పోటీకి ఎవరిని నిలబెట్టాలి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేయాలి అనే అంశాలపై ఇరువురు చర్చించారు. పార్టీ బలోపేతం, స్థానిక నాయకుల భాగస్వామ్యం, ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నాయకులందరినీ వ్యక్తిగతంగా కలిసి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుంటానని తలపా దామోదర్ రెడ్డి పేర్కొన్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీనియర్ నాయకులతో వరుస భేటీలు నిర్వహిస్తూ, పార్టీ నాయకుల అభిప్రాయాలను సమన్వయం చేసుకునే దిశగా కాంగ్రెస్ నాయకత్వం అడుగులు వేస్తోంది. గమనిక: మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం తీసుకున్నట్లు కాకుండా, చర్చించిన అంశంగానే వార్తలో పేర్కొనడం సముచితం.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

గురువారం 15 అక్టోబరు 2026

# పేటలో చిన్నపాటి వర్షానికే నీట మునిగిన రోడ్లు..!

ప్రజ భూమి ప్రతినిధి నాయుడుపేట....
రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి,సంక్షేమంపై అడుగులు వేస్తుంటే తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఎన్నో రోజులుగా డ్రైనేజీ కాలువలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అంతేకాకుండా చిన్నపాటి వర్షం పడితే చాలు,ఇక్కడి రోడ్లు పూర్తిగా జలమయమైపోయి చెరువులను తలపిస్తున్నాయని స్థానిక ప్రజలు చెప్తున్నారు.. రోడ్లపై నిలిచిన మురుగునీటి మధ్యే ప్రజలు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది.. కానీ పేరుకు వార్డుల్లో సీసీ రోడ్లు వేసామంటూ మునిసిపాలిటీ ఖాతాల్లో లక్షల రూపాయల నిధులు, బిల్లులు పెట్టుకొని వసూలు చేస్తున్నారంటూ ప్రజానీకం మండిపడుతున్నారని సమాచారం..?



**కమిషనర్లు మారుతున్నారు.. సమస్య మాత్రం మారడం లేదు.!**

పలు వార్డులో రోడ్లు,డ్రైనేజీ కాల్వల వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారినా వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్లు వస్తున్నారు, పోతున్నారు..తప్ప తమ కష్టాలను పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడుతున్నారు.

**-ఇంటి,కొళాయి పన్నులు మాత్రం ముక్కుపిండి వసూలు..!**

నాయుడుపేట పట్టణంలో అభివృద్ధి మాత్రం శూన్యం.

ఇంటి పన్నులు,కుళాయి పన్నులు మాత్రం ఎలాంటి ఆలస్యం లేకుండా ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు,కనీస వసతులు కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు...ప్రజాధనంతో జీతాలు తీసుకుంటున్న అధికారులకు ప్రజల కష్టాలు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**-ప్రజా ఆగ్రహం ఎన్నికల సమయంలో మేము కనిపిస్తామా.?**

మా సమస్యలు పట్టించుకోవడానికి ఇక్కడ ఎవరు లే?? కేవలం ఎలక్షన్ టైంలో ఓట్ల కోసం మాత్రమే వస్తారా?''అంటూ తీవ్రంగా నిలదీస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్. కనీసం పట్టించుకోకుండా చూసి ?చూడనట్టు పోతున్నరు అధికారుల తీరుపై వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ.అధికారులు స్పందించి, 23వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి,రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు - పాకాల సి.ఐ టి.చిన్న గోవిందు..!

## పాకాల మండలంలో సమస్యాత్మక,సున్నితమైన పోలింగ్ కేంద్రాలను పరిశీలన..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని,తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక,సున్నితమైన పోలింగ్ కేంద్రాలను పాకాల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.చిన్న గోవిందు,ఎస్.ఐలు సి.తరుణ్,నాగ మంజుల, గోపాల్ నాయక్,పోలీసు సిబ్బంది,ఎంపీడీఓ వాసుదేవరావు,మరియు డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్,ఆర్.ఐ వినోద్ సాయి కలిసి సందర్శించి పరిశీలించామని చెప్పారు.ఈ సందర్భంగా పాకాల సీ.ఐ టి.చిన్న గోవిందు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు,ఓటర్లు సౌకర్యవంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన




ఏర్పాట్లు,క్యూ లైన్ల ఏర్పాటు,పోలింగ్ కేంద్రాలకు చేరుకునే మార్గాలు,పరిసర ప్రాంతాల పరిస్థితులను పరిశీలించామని చెప్పారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడం పై సంబంధిత అధికారులతో చర్చించామని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పాకాల మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు,సంబంధిత అధికారులకు సహకరించాలని కోరారు.ప్రజలు ఎన్నికల సమయంలో సంయమనం పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీ.ఐ హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని ఓటరుగా నమోదు చేయించాలి- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:
ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి నూతన ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, బాధ్యతాయుతంగా, చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఆరు జిల్లాల రెవెన్యూ, ఎన్నికల విద్యా, ఇంటర్మీడియట్ ఇతర శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన ఓటరు జాబితా రూపకల్పనకు అనుసరించాల్సిన చట్టబద్ధమైన నిబంధనలు, విధివిధానాలపై అధికారులకు ఆయన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 లోని సెక్షన్ 27 మరియు ఎలక్టర్ల నమోదు నిబంధనలు-1960 లోని రూల్ 31 ప్రకారం నూతన ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తిగా కొత్తగా(డినోవో) చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత అధికారులపై




ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను 2026 నవంబర్ 6వ తేదీ వరకు స్వీకరిస్తారని ఆయన వెల్లడించారు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించి, డిసెంబర్ 10వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్ తయారీ పూర్తయిన తర్వాత క్లెయిమ్స్, అభ్జెక్షన్ల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, రెండో విడత పబ్లికేషన్‌కు తగిన నోటీసులు ఇస్తూ, దరఖాస్తులను సక్రమంగా స్వీకరించి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన అభ్యంత రాలన్నింటినీ డిసెంబర్ 25 నాటికి పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. 2026 డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నమోదు ప్రక్రియలో భాగంగా దరఖాస్తు చేసుకునే ఉపాధ్యాయులు, నిర్దేశిత తేదీ నాటికి గత ఆరేళ్ల కాలంలో కనీసం మూడేళ్ల పాటు అర్హత గల విద్యా సంస్థల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయుడిగా బోధన అనుభవం కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే వారు సంబంధిత నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసిగా ఉండాలని తెలిపారు. పార్ట్-టైమ్ ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ఈ ఓటు హక్కు వర్తించదని ఆయన స్పష్టం చేశారు.అర్హులైన అభ్యర్థులు ఫారం-19 ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఎంపీడీవో పురపాలక సంఘ కమిషనర్లు డెసిగ్నేటెడ్ అధికారుల హోదాలో దరఖాస్తులను స్వీకరించి, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తదుపరి ప్రక్రియ కోసం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేవలం వ్యక్తిగత దరఖాస్తులే కాకుండా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, అలాగే ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యా సంస్థలను సంప్రదించి అర్హులైన టీచర్ల పేర్లను నమోదు చేయించాలని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా ఓటర్ల జాబితాలో పేరు కోల్పోకుండా, అలాగే అనర్హులు చేరకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రక్రియ సాగుతున్నప్పటికీ ఈ విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించడానికి వీలులేదని, ఆలస్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఈఆర్ఓ, కాకినాడ డీఆర్వో డా.డి.తిప్పేనాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీఓలు ఎస్. మల్లి బాబు, పి. కృష్ణమూర్తి, డీఈవో పి.రమేష్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంఈఓలు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జయలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

## - నాలుగో రోజు ఉత్సవాలు.. ఆకట్టుకున్న కోలాటం, జానపద కార్యక్రమాలు

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి శ్రీ వాసవి మాత శ్రీ జయలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవాయిద్యాల నడుమ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణతో అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించారు.






అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కోలాట బృందం ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. శ్రీ వాసవి కళ్యాణ మండపం ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన గుణ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రేలా రే రేలా కార్యక్రమంలో జానపద కళాకారుడు రేలా రే రేలా గోపాల్ తన శక్తివంతమైన గాత్రంతో ఆలపించిన జానపద గీతాలు, ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కోలాట ప్రదర్శన, జానపద కార్యక్రమాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన 55 అడుగుల అమ్మవారి లైటింగ్ కటౌట్‌తో పాటు ప్రధాన రహదారులు, పురవీధుల్లో ఏర్పాటు చేసిన చౌడమ్మ, దుర్గమ్మ, లక్ష్మీదేవి, పద్మావతి అమ్మవార్ల లైటింగ్ కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పులివెందుల మున్సిపాలిటీ రిజర్వేషన్ల 40వార్డుల జాబితా విడుదల

## జడ్పీటీసీ బీసీ మహిళకు, ఎంపీపీ ఎస్టీ జనరల్‌కు కేటాయింపు

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని 40 వార్డులకు సంబంధిం చిన రిజర్వేషన్లను అధికారులు బుధవారం ఖరారు చేస్తూ జాబితా విడుదల చేశారు.వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఎస్టీ జనరల్ 31వ వార్డు,ఎస్సీ మహిళ 5, 32వ వార్డులుఎస్సీ జనరల్ 6, 18, 34వ వార్డులు,ఎస్టీ/ఓసీ మహిళ (జనరల్ మహిళ):2, 7, 10, 16, 36, 38, 39వ వార్డులు,బీసీ మహిళ:లి 4, 8, 11, 12, 14, 20, 35వ వార్డులు,బీసీ జనరల్: 3, 9, 19, 22, 23, 24, 25, 26, 27, 30, 37వ వార్డులుఓసీ జనరల్:1, 13, 15, 17, 21, 28, 29, 33, 40వ వార్డులురిజర్వేషన్ల ఖరారుతో పురపాలక ఎన్నికలకు సమాయత్తమవుతున్న అభ్యర్థుల్లో స్పష్టత వచ్చింది. దీంతో నామినేషన్లు వేసేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్లు కూడా ఖరారు-పులివెందుల జడ్పీటీసీ స్థానం బీసీ మహిళకు, ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్‌కు ఖరారయ్యాయి. రిజర్వేషన్ల ప్రకటనతో పట్టణంలోనే కాక గ్రామాల్లోనూ రాజకీయ వేడి మొదలైంది.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంబీయూ విద్యార్థుల సత్తా..!

## 14 మంది ఎంబీఏ విద్యార్థులకు కే12 టెక్నోలో ఉద్యోగాలు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలో మోహన్ బాబు యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో 2027 బ్యాచ్ ఎంబీఏ విద్యార్థులు 14 మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కే12 టెక్నో సర్వీసెస్ సంస్థలో ఉద్యోగాలు సాధించారు. వీరికి ఏడాదికి రూ.5.2 లక్షల వేతన ప్యాకేజీ లభించిందని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె. ఢిల్లీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ చాన్సలర్, పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు, ప్రో చాన్సలర్ మంచు విష్ణు, వైస్ చాన్సలర్ పి.వి. రమణ, రిజిస్ట్రార్ సారథి విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్లేస్‌మెంట్లకు కృషి చేసిన ప్రొఫెసర్ కె. ఢిల్లీ బాబు, అభినయ్, జీఎం చాణక్య, డా. సోమ సుందర్ రెడ్డిలను ప్రశంసించారు.వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిపరమైన భవిష్యత్తులో వారు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో, మెరుగైన కెరీర్ అవకాశాలను అందించడంలో మోహన్ బాబు యూనివర్సిటీ నిరంతరం కృషి చేస్తోందని ఈ విజయం మరోసారి నిరూపించింది.

# ఆగమ శాస్త్రంగా చండీ హోమం

## భక్తిపారవశ్యంలో మునిగితేలిన ప్రాణ యోగాశ్రమం!





ప్రజా భూమి ప్రతినిధిలిరామచంద్రాపురం మండలంలోని ప్రసిద్ధ 'ప్రాణ యోగ ఆశ్రమం' భక్తిపారవశ్యంతో శోభిల్లింది. ఆశ్రమ ప్రాంగణంలో బుధవారం ఉదయం 'చండీ హోమం' అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో అట్టహాసంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా లోక కళ్యాణార్థం, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ఆశ్రమంలో 'వరుణ యాగం' ఘనంగా జరుగుతోంది. ఈ వరుణ యాగంలో భాగంగానే బుధవారం ప్రత్యేకంగా చండీ హోమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ కైలాస్ గురూజీ తెలియజేశారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ... "ప్రకృతి సమతుల్యత కోసం, సమాజంలో శాంతిసౌఖ్యాలు విలసిల్లడం కోసమే ఈ ప్రత్యేక యాగాలు నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, ధూపదీప నైవేద్యాలు, హోమ గుండాల నుండి వెలువడిన ఆధ్యాత్మిక తరంగాలతో ఆశ్రమ వాతావరణమంతా దివ్యత్వంతో నిండిపోయింది.ఈ దివ్య హోమంలో రామచంద్రాపురం పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బీటెక్ రవి మతి ఉండే మాట్లాడుతున్నావా

## - కొత్త బిచ్చగాడు పొద్దెరగనట్లు ఉంది నీ వ్యవహారం 40 ఏళ్లుగా వైఎస్ కుటుంబానికి పులివెందుల ప్రజలే బలం - బౌన్సర్ల అవసరం మాకు లేదు: వైకాపా నేతలు



ప్రజాభూమి, పులివెందుల
బీటెక్ రవి మతి ఉండే మాట్లాడుతున్నావా? నీ మాటలు చూస్తుంటే కొత్త బిచ్చగాడు పొద్దెరగనట్లు ఉందని వైకాపా నాయకులు భాస్కర్ రెడ్డి, కొంగనపల్లి రవి, మహేశ్వర్ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్ లు మండిపడ్డారు.బుధవారం మర్రి వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా పులివెందుల ప్రజలు వైఎస్ కుటుంబాన్ని ఆదరిస్తున్నారని, వైఎస్ కుటుంబానికి పులివెందుల ప్రజలే బలమని అన్నారు.పులివెందులకు నువ్వు గానీ, మీ నాయకుడు చంద్రబాబు నాయుడు గానీ చేసిందేమీ లేదని విమర్శించారు. దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడు వైఎస్ కుటుంబానికి ప్రజల్లో ఉన్న బలం ఏమిటో తెలుస్తుందన్నారు. ప్రజలు తమకు ఓట్లు వేయరని తెలిసే పోలీసులను అడ్డుపెట్టుకుని ఎన్నికలు నిర్వహించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్ని దౌర్జన్యాలు చేసినా ధైర్యంగా ఎదుర్కొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పోలింగ్ దగ్గర కంప్లైంట్ బాక్స్ పెడితే 'క్విట్ బీటెక్ రవి' అంటూ నీ దౌర్జన్యాలు, జూదాలను అసహ్యించుకుంటూ ప్రజలు చీటీలు రాసి వేస్తారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయినా మున్సిపాలిటీకి ఒక్క రూపాయి నిధులు తేలేకపోయారని, వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే వైఎస్ కుటుంబ సభ్యులు సొంత నిధులతో కొన్ని పనులు చేయించార ని, అవి నీకు కనిపించలేదా అని ప్రశ్నించారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 15 అక్టోబరు 2026


# జగన్మాత సన్నిధిలో సాంస్కృతిక వైభవం - ఆధ్యాత్మిక శోభతో పులకించిన కళావేదిక

- కొండపై శ్రీ మహాచండీ దేవిగా రౌద్ర-కారుణ్య స్వరూపిణి దర్శనం
- కొండదిగువన భక్తితరంగాలతో మార్మోగిన ఇంద్రకీలాద్రి
- సంగీత కళాకారుల నాదోపాసన, చిన్నారుల లయాన్విత శాస్త్రీయ నాట్యం, గ్రామీణ తాళం భజనలతో కళా నీరాజనం
- ఉదయం నుండి నిర్విరామంగా కొనసాగిన ప్రదర్శనలు
- తన్మయత్వంలో మునిగితేలిన భక్తకోటి

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గా నగర్‌లోని ప్రత్యేక కళావేదికపై బుధవారం సాంస్కృతిక, ఆధ్యాత్మిక శోభ పరిఢవిల్లింది. ఇంద్రకీలాద్రి శిఖరాన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు దుష్టశిక్షణ, శిష్టరక్షణకారిణి అయిన శ్రీ మహాచండీ దేవి దివ్యాలంకారంలో భక్తులకు సాక్షాత్కరిస్తుండగా, కొండదిగువన కనకదుర్గా నగర్ ప్రాంగణమంతా దుర్గా నామస్మరణతో మార్మోగింది. భగవదారాధనకు కళలే అత్యుత్తమ సాధనమనే నానుడిని నిజం చేస్తూ, సంగీత-సాహిత్య-నృత్యాల కలబోతగా సాగిన ఈ కళా ప్రదర్శనలు క్షేత్రానికి విచ్చేసిన భక్తులను భక్తితన్మయత్వంలో ఓలలాడించాయి. ఉదయం 10:00 గంటల నుండి రాత్రి వరకు నిర్విరామంగా కొనసాగిన నాద నీరాజనం భక్తుల హృదయాలలో దైవచింతనను నింపింది.



ఆధ్యాత్మిక నాదోపాసన -- కళాకారుల వివరాలు:

తాళం భజన ఒ భక్తిరంజని తరంగాలు:

టి. వెంకటేశ్వరరావు బృందం సమర్పించిన గ్రామీణ తాళ భజన ప్రాంగణంలో భక్తిభావాన్ని ఇనుమడింపజేసింది.

జగన్మాత వైభవాన్ని కీర్తిస్తూ ఎం. రూప నాగ తేజస్వి, కె. జగన్మోహిని, పి. పరమేశ్వరి, యు. కల్యాణి హేమలత, కె. రుద్రాంక్షి ఆలపించిన భక్తిరంజని సంకీర్తనలు, దేవీ స్తోత్రాలు భక్తులను నాదబ్రహ్మంలో ఓలలాడించాయి.

ప్రముఖ హరికథా విద్వాంసులు ఎం. బాల సుందరం సమర్పించిన హరికథా గానం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. రమణీయమైన గానం, అర్థవంతమైన వ్యాఖ్యానంతో దేవీ లీలలను వివరించిన తీరు భక్తుల ప్రశంసలు పొందింది.

ఆదిశక్తి అనుగ్రహం కోసం చిన్నారులు, యువ కళాకారులు అభినయం, భావం, ముద్రలతో కూచిపూడి, భరతనాట్య నృత్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు:

**పి. ఓమన, జి. శ్రీనివాస్, ఎస్. రమ్య, ఎం.వి.ఎస్. వైష్ణవి, టి. సాయి రాగమాలిక, ఎస్. అనన్య**

ఎ. యోచిత, ఎం. అనూష నాయుడు, ఎం. శ్రీ సింధు రావళి, ఎం. భావన, వి. జానకి కె. సాహితి లక్ష్మి, ఎం. సుప్రియ, ఎస్.కె. అలేఖ్య, పి. సరస్వతి, పి. వరుణ్ శర్మ

వీరి లయాన్విత అడుగులు, శివ-శక్తి తాండవ రూపకాలు కళావేదికకు నిండుదనాన్ని తీసుకువచ్చాయి. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు ఈ ప్రదర్శనలను తిలకిస్తూ శ్రమను మరచి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. కళారూపాల ద్వారా అమ్మవారిని ఆరాధించిన కళాకారులందరినీ ఆలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించి, దేవస్థానం తరపున శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపు

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈపీఎఫ్ వో వేతన పరిమితిని రూ.25 వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రీజినల్ పీఎఫ్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. తప్పనిసరి కవరేజీకి వర్తించే వేతన పరిమితిని నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచినట్లు వెల్లడించారు. ఈ వేతన పరిమితి 2026 సెప్టెంబరు 17వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగుల జీతం రూ.15 వేలకు మించినా ఈపీఎఫ్ పరిధిలోకి రావడం లేదని.. దీంతో భవిష్యనిధి, పింఛను, సంబంధిత బీమా రక్షణకు వారు దూరంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో రూ.25 వేల జీతం ఉన్న ఉద్యోగులంతా ఈపీఎఫ్వో పరిధిలోకి వస్తారన్నారు. వేతన పరిమితి పెంపుతో మరింతమంది ఉద్యోగులకు పీఎఫ్, పింఛను, బీమా రక్షణ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు. యజమానులు సవరించిన వేతన పరిమితిని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల రికార్డులను సమీక్షించి అర్హత కలిగిన వారిని ఈపీఎఫ్వ పరిధిలో నమోదు చేయాలని సూచించారు. ఉద్యోగులు, యజమానులు సవరించిన వేతన పరిమితిపై అవగాహన పెంచుకొని ఈపీఎఫ్వో నిబంధనలను పాటించాలని కోరారు.

## జగ్గంపేట మండలంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ విస్తృత తనిఖీలు:

### -ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జేసీ సమీక్ష..

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గంపేట:

రాబోయే ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయడమే కాకుండా, ధాన్యం తూకాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



బుధవారం ఆయన జగ్గంపేట మండలంలో బియ్యం మిల్లు, చౌక ధరల దుకాణాలు, నిల్వ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా జేసీ మొదటగా శ్రీ బాలాజీ బియ్యం మిల్లును సందర్శించి, మిల్లులోని యంత్రాల పనితీరు, ధాన్యం ఆరబెట్టే యంత్రాల సామర్థ్యం, బియ్యం తయారీ ప్రక్రియను కూలంకషంగా తనిఖీ చేశారు. రాబోయే పంట కాలంలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా, సీజన్ ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు చేశారు.అదేవిధంగా, జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని చౌక ధరల దుకాణం నంబరు 0418021ను సందర్శించి నిత్యావసర సరుకుల పంపిణీని పరిశీలించారు. దుకాణానికి చేరిన సరుకుల నిల్వలు, పంపిణీ తీరుపై డీలరును వివరాలు అడిగారు. బియ్యం కార్డుల్లోని సభ్యుల విద్యుత్ సమ్మతి ధ్రువీకరణను వేగవంతం చేయాలని, సరుకుల పంపిణీ శాతాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారుల ఫోన్ నెంబర్ల అనుసంధాన ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని చౌక ధరల దుకాణం నిర్వాహకుడిని ఆదేశించారు. అనంతరం జేసీ జగ్గంపేట నిత్యావసర సరుకుల నిల్వ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి తూకం యంత్రాల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. తూకాల్లో ఖచ్చితత్వం పాటిస్తున్నారా లేదా అని పరిశీలించి, ధాన్యం తూక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా తూకాల్లో తేడాలు రాకుండా పక్కాగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

తదుపరి జగ్గంపేట--1 రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ముందస్తు చర్యలపై అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మండలంలో ధాన్యం కోతల పరిస్థితి, పంట కోత యంత్రాల లభ్యత, సేకరణకు కావలసిన గోనె సంచులతో సహా ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించే క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా సమగ్ర ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఆనందరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసన్న లక్ష్మి దేవి, తహసీల్దార్ రమేష్ ఇతర శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికలకు నోటిఫికేషన్

### మేయర్, 60 డివిజన్ల కార్పొరేటర్ల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి. అక్టోబరు 14:

మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. నగర మేయర్‌తో పాటు 60 డివిజన్ల కార్పొరేటర్లను ఎన్నుకునేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆయా డివిజన్లలో నమోదైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం కోరింది.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టంలోని నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అక్టోబరు 16 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అక్టోబరు 18 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించారు. అక్టోబరు 19న ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపడతారు. అక్టోబరు 21న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వాల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. అక్టోబరు 28న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అవసరమైతే అక్టోబరు 29న రీపోలింగ్ చేపట్టనున్నారు. అక్టోబరు 30న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత అధికారులు తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

## అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల దినోత్సవం, చైతన్య పోస్టర్ని విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల దినోత్సవం పురస్కరించుకొని అనంతపురం జిల్లా వినియోగదారుల సేవా సంఘం ముద్రించిన చైతన్య పోస్టర్ని విడుదల చేస్తున్న అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్... డిస్టిక్ కన్స్యూమర్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు భూపాలం సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంకె రామలింగమయ్య, ప్రధాన కార్యదర్శి భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యం

**కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి బుధవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో**

**దసరా ఉత్సవాల సందర్భంగా మూడు న్యాయ సహాయ కేంద్రాల ఏర్పాటు**

**డిసెంబర్ నెలాఖరు వరకు మధ్యవర్తిత్వం 3.0 ద్వారా కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (చీూూూూ) పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా కృష్ణా జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు దసరా ఉత్సవాల సందర్భంగా మూడు న్యాయ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొండపైకి వెళ్లే ప్రారంభ మార్గంలోని దుర్గమ్మవారి ఆలయం వద్ద, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయి. పథకాలకు అర్హులైన వారిని గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోంది.

అసంఘటిత కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలు కార్మిక శాఖ సహకారంతో అసంఘటిత రంగ కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులకు న్యాయ సేవలు అందించే చీూూూూ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా నిర్మాణ రంగ కార్మికులను నమోదు చేయించి గుర్తింపు కార్డులు ఇప్పించింది. ఈ కార్డుల ద్వారా అర్హులైన కార్మికులు తమ ఇద్దరు కుమార్తెల వివాహాలకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున, భార్య లేదా కుమార్తె ప్రసవానికి రూ.20 వేల ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కార్మికుడు సహజ మరణం పొందిన సందర్భంలో ఆధారపడిన వారికి రూ.60 వేల సహాయంతో పాటు అంత్యక్రియల ఖర్చులు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు ధ్రువపత్రాలు, సహాయక పరికరాలు మచిలీపట్నం, విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన దివ్యాంగులకు వైకల్య ధ్రువపత్రాలు జారీ చేయించేందుకు చర్యలు తీసుకుంటోంది. అలాగే కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, త్రిచక్ర సైకిళ్లు, చక్రాల కుర్చీలు, చేతికర్రలు తదితర సహాయక పరికరాలను అందించేందుకు ప్రభుత్వ శాఖలు, సామాజిక సంస్థల సహకారం తీసుకుంటోంది.

మధ్యవర్తిత్వం 3.0తో సత్వర న్యాయం వ్యాజ్యదారులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ డిసెంబర్ నెలాఖరు వరకు 'మధ్యవర్తిత్వం 3.0' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. శిక్షణ పొందిన మధ్యవర్తుల ద్వారా ఇరువక్షాల అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు కృషి చేస్తోంది. ఇప్పటికే గణనీయమైన సంఖ్యలో సివిల్ కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వానికి పంపించి, పలు కేసులను పరిష్కరిస్తోంది.

ఇరుపక్షాల మధ్య సామరస్యాన్ని కాపాడుతూ, కోర్టు వ్యాజ్యాల అవసరాన్ని తగ్గించేందుకు వ్యాజ్యానికి ముందే వివాదాలను గుర్తించి పరిష్కరించే విధంగా కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమాలను సైతం నిర్వహిస్తోంది.

లోక్‌అదాలత్‌లలో కృష్ణా జిల్లా ప్రథమ స్థానం రాష్ట్ర న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్‌అదాలత్‌లను నిర్వహిస్తూ పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరిస్తోంది. గత లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారంలో కృష్ణా జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు వెల్లడించారు.

మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి కృష్ణా జిల్లా వ్యాజ్యదారులు డిసెంబర్ నెలాఖరులోపు 'మధ్యవర్తిత్వం 3.0' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ విజ్ఞప్తి చేసింది. తద్వారా దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియకు స్వస్తి పలికి, సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చని సూచించింది.అదేవిధంగా దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ సహాయ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని, చీూూూూ పథకాలపై అవగాహన పొందడంతో పాటు అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ముందుకు రావాలని కోరారు.

## ఎన్నికల కమిషన్ సూచనల మేరకే మీ విధులు నిర్వర్తించాలి

**ఆర్వోలు, ఏఆర్ఓ లు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నందుసమగ్ర అవగాహన కల్గి ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

ఆర్వోలు, ఏఆర్ఓ లు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నందుసమగ్ర అవగాహన కల్గి ఉండాలి అని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ పేర్కొన్నారు, బుధవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలోని సమావేశ మందిరంలోచిత్తూరు నగర పాలక సంస్థకు, మేయర్/ వార్డ్ మెంబర్ 2026 ఎన్నికల విధులు కేటాయించబడిన ఆర్ఓ, ఏఆర్ఓలకు మాస్టర్ ట్రైనర్లతో ఎన్నికల సరళి, నిర్వహణ, నిబందనలపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సిబ్బంది అందరు సిద్దంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఆర్.ఓ ల పాత్ర ఎంతో ముఖ్యమని, రిటర్నింగ్ అధికారి హోదాలో విధులు నిర్వహిస్తున్నవార్డులో తప్పులు జరిగితే దానికి ఆర్.ఓ నే పూర్తి బాధ్యవహించాల్సి వస్తుందని.కావున ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన క్షణం నుంచి ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎన్నికల అధికారుల బృందం అంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ కోసం అంతా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యవహరించాలన్నారు. సందేహాలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని, సొంత నిర్ణయాలు వద్దన్నారు. నామినేషన్ ప్రక్రియలో ఒత్తిడిలు వచ్చినా నిబంధనలను ప్రకారం నడుచుకోవాలన్నారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ కార్యక్రమాలను జాగ్రత్తగా చేపట్టాలని, నామినేషన్లు తిరస్కరణకు సంబంధించి స్పష్టమైన కారణాలను నమోదు చేయాలన్నారు. తిరస్కరించిన నామినేషన్లపై ఒక కమిటీ విచారణ చేస్తుందన్నారు. చిత్తూరు నగరపాలక పరిధిలో



మొత్తం 15 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 60 వార్డులకు సంబంధించి ఇక్కడే నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలన్నారు. ఆర్ఓ, ఏఆర్ఓ విధులుగా విధులు కేటాయించబడిన వారు ముందుగా మీకు కేటాయించబడిన డివిజన్లలో ఓటర్ల నమోదు (ఎలెక్ట్రోరోల్), ఓటర్ల ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు మరియు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి. అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆర్ఓ, ఏఆర్ఓలు ఎలెక్ట్రోరోల్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆర్ఓ హ్యాండ్ బుక్, ఎలక్షన్ గైడ్ లైన్స్, కాండిడేట్స్ హ్యాండ్ బుక్ వంటి వాటి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, జేసీ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ బి వెంకటేష్, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, డిఎల్డీఓ రవికుమార్, మేయర్ రిటర్నింగ్ అధికారి పుల్లారెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సరస్ మేళాలో వైద్య శిబిరాలు, ఐసీయూ యూనిట్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:



జాతీయ సరస్ మేళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను, ఐసీయూ యూనిట్ ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ వెంకట రమణ, ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రావణ బాబు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాధవి దేవి సందర్శించి పరిశీలించారు. మేళాకు విచ్చేసే ప్రజలు, సందర్శకులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మందులు మరియు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు..

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి అక్టోబర్ 14



స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం నగరేశ్వర స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పార్వతీదేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమార్చనలు జరిగాయి. ఉదయం నిర్వహించిన లక్ష్మీ కుబేర అర్చనలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రాత్రి సామ కుమారి ఆధ్వర్యంలో ఎస్ శిరీష ఆలపించిన మధుర భక్తి గీతాలు శ్రోతలను రంజింప చేశాయి. శ్రీ పార్వతి దేవిని శ్రీ మహా చండీ దేవిగా, కన్యకా పరమేశ్వరి దేవిని గజలక్ష్మి దేవిగా అలంకరించారు. ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, సామా వెంకటలక్ష్మి కాంతారావు, ఉడత్తు శ్రీనివాసరావు, బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఫిట్ నెస్ విధానంపై వాహనదారుల ఆగ్రహం

**చింతూరులో వాహనదారుల బంద్**
**ఫిట్‌నెస్ పరీక్షల కోసం రాజనగరం వెళ్లాల్సిన పరిస్థితిపై ఆందోళన**
**100–150 కి.మీ. ప్రయాణం తప్పడం లేదంటూ వాహనదారుల ఆవేదన**
**చింతూరు ఆర్‌టీఓ కార్యాలయంలోనే పాత విధానంలో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్**

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

చింతూరు డివిజన్ పరిధిలోని చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాలకు చెందిన ఆటోలు, ట్రాలీలు, టాటా మ్యాజిక్‌లు, ట్రాక్టర్లు, లారీలు, కార్లు తదితర వాహనాల యజమానులు, డ్రైవర్లు బుధవారం స్వచ్ఛందంగా వాహనాలను నిలిపివేసి బంద్ నిర్వహించారు. ఫిట్‌నెస్ (బ్రేక్) పరీక్షల కోసం రాజనగరం ఆర్‌టీఓ కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితిని వ్యతిరేకిస్తూ చింతూరు డీజిల్ కేంద్రం వద్ద బంద్ చేపట్టి, అనంతరం ఆర్టీవో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో చింతూరులోనే వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేవారని తెలిపారు. అయితే గత మూడు నెలలుగా ఫిట్‌నెస్ పరీక్షల కోసం రాజనగరం ఆర్‌టీఓ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోందన్నారు. అక్కడ స్కానింగ్ మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో మారుమూల ఏజెన్సీ ప్రాంతాల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.-- 100 నుంచి 150 కిలోమీటర్ల ప్రయాణంచింతూరు డివిజన్ నుంచి రాజనగరం వరకు సుమారు 100 నుంచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి వెళ్లే మార్గంలో ప్రమాదకరమైన ఘాట్ రోడ్లు ఉండటంతో వాహనాలను తీసుకెళ్లడం ఎంతో ప్రమాదకరంగా మారిందన్నారు. ఫిట్‌నెస్ పరీక్ష కోసం ఇంత దూరం వెళ్లడం వల్ల సమయం, ఇంధనం, ఇతర ఖర్చులు పెరగడంతో పాటు చిన్న వాహనాల యజమానులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.

చింతూరులోనే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలి వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చింతూరు ఆర్‌టీఓ కార్యాలయంలోనే గతంలో మాదిరిగా అన్ని రకాల వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంత వాహనదారుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు తమ డిమాండ్లను తెలియజేసేందుకు 2026 అక్టోబర్ 14 బుధవారం స్వచ్ఛందంగా వాహనాలను నిలిపివేసి, బంద్ నిర్వహించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ పరిధిలోని వివిధ వాహనదారుల యూనియన్ల సభ్యులు, మండల మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడు శివగిరి ప్రతాప్, యూనియన్ సభ్యులు ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, పెద్దకాపు, హరీష్, లక్ష్మణ్, మోహన్, మల్లి, ఆటో యూనియన్ తరఫున నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









# వింత వ్యాధితో గొర్రెలు, మేకలు మృత్యువాత



**రైతుల్లో ఆందోళన.. పశువైద్య శాఖ తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం:

పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గొర్రెలు, మేకలకు వింత వ్యాధి సోకి మృత్యువాత పడుతుండటంతో రైతులు ఆందో ళన చెందుతున్నారు. ముఖ్యంగా గొర్రెల ముక్కు నుంచి ఎర్రటి చీమిడి రావడం, కళ్ల వాపు వంటి లక్షణాలతో వ్యాధి తీవ్రతరం అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఒక్కో రైతుకు ఐదు నుంచి పది వరకు గొర్రెలు మృత్యువాత పడినట్లు సమాచారం. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన రైతు మోడెం నరేష్ జిల్లా వెటర్నరీ అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. దీంతో వి.ఆర్.పురం మండల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్ రేఖపల్లి సచివాలయం వద్ద వ్యాధి సోకిన జీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్త నమూనాలు, పేడ నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అసలు వ్యాధి ఏమిటో నిర్ధారించి, అందుకు అనుగుణంగా అవసరమైన మందులు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు పశుసంవర్ధక శాఖ అధికారులను కోరుతు న్నారు. వ్యాధి మరింతగా వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు మోడెం నరేష్ మాట్లాడుతూ.. "రైతుల సమస్య నా సమస్యగానే భావిస్తాను, నేను కూడా రైతునే రైతులకు, జీవాలకు ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా నా వంతు కృషి చేస్తాను, ప్రస్తుతం నిర్వహించిన రక్త, పేడ పరీక్షల ఫలితాలు వచ్చిన వెంటనే వ్యాధిని నిర్ధారించి, అవసరమైన మందులను రైతులకు అందించాలని అధికారులను కోరుతున్నాను, రైతుల పక్షాన నా గొంతు ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటుంది" అని అన్నారు.

# గంగవరం జడ్పీటీసీ స్థానం జనసేనకే కేటాయించాలి



**గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని పరిగణనలోకి తీసుకోవాలి కూటమి ధర్మానికి కట్టుబడి అవకాశం కల్పించాలి**

ప్రజా భూమి ప్రతినిధి గంగవరం:

పోలవరం జిల్లా గత ఎన్నికల్లో గంగవరం మండలంలో జనసేన పార్టీకి లభించిన అధిక మెజారిటీని పరిగణనలోకి తీసుకుని రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తమ పార్టీకే కల్పించాలని జనసేన మండల నాయకులు డిమాండ్ చేశారు కూటమి ధర్మాన్ని గౌరవిస్తూ పొత్తులో భాగంగా గంగవరం జడ్పీటీసీ స్థానాన్ని జనసేనకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా జనసేన నాయకుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని మండల అధ్యక్షుడు కుంజం సిద్దు,ఉపాధ్యక్షుడు విష్ణు,నాయకుడు గవరాజు,వీర మహిళ పావని,ఇతర నాయకులు,కార్యకర్తలు కోరారు గంగవరం జడ్పీటీసీ స్థానాన్ని జనసేనకు కేటాయించి పార్టీ బలోపేతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# తొలిరోజే ప్రజల్లోకి.. బాధ్యతలపై షరీఫ్ ప్రత్యేక దృష్టి

**రాజవొమ్మంగి ప్రాంతంపై గత అనుభవం.. గంజాయి, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**

రాజవొమ్మంగి ప్రజా భూమి

రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె. షరీఫ్ బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే ప్రజల్లోకి వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఇదే మండలంలోని జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ఈ నేపథ్యంలో తిరిగి రాజవొమ్మంగి ప్రాంతంలో బాధ్యతలు చేపట్టిన ఆయన, తన సిబ్బందితో కలిసి స్థానిక బస్టాండ్ వద్ద ప్రజలకు గంజాయి వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, వాటి ప్రభావం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలపైనా పడుతుందని వివరించారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, రహస్య సంకేతాలను ఇతరులతో పంచుకోవద్దని ప్రజలకు వివరించారు.గతంలో ఈ ప్రాంతంలో పనిచేసిన అనుభవంతో తిరిగి ఇక్కడ బాధ్యతలు చేపట్టిన షరీఫ్, తొలిరోజే ప్రజలకు చేరువగా అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. నేరాల నివారణలో పోలీసుల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత కూడా కీలకమనే అంశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.



# స్పెషలిస్ట్ వైద్యుల వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సూపరింటెండెంట్ డా కె. మహేష్ బాబు**

ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..

మండలంలోని కోతులగుట్ట సీ. హెచ్. సీ లో ప్రధానమంత్రి సేవా సంకల్ప్ అభియాన్ వైద్య శిబిరం స్పెషలిస్ట్ వైద్యుల వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా మహేష్ బాబు తెలిపారు మండలంలోని కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు బుధవారం నాడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల నిస్వార్థ సేవ సందర్భంగా బుధవారం నాడు సేవ సంకల్ప అభియాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు అదనంగా ప్రజలకు కావలసిన వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్య సేవలు ఇలాంటి వైద్య శిబిరాలలో పొందవచ్చని తెలిపారు. ముఖ్యం గా గైనిక్, జనరల్ సర్జరీ, పెడియట్రిక్, ఈ ప్రాంత ప్రజలు వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గైనకాలజిస్ట్ డా వై వి రమణారావు, జనరల్ సర్జన్ డా. టి. షార్వాణి, ఆయుర్వేదిక్ వైద్యులు డా షామీమ్, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బి. బొజ్జి, నాయకులు భరపాటి ప్రకాష్ రావు, శ్రీమంతుల వెంకట రమణ, గీదా శ్రీనివాస్ రావు, వైద్య సిబ్బంది తుష్టి జోగారావు, ప్రసన్న, తేజ, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, నగేష్, రమేష్, ప్రసాద్, సాయికుమార్ మరియమ్మ, సతీష్, అనసూయ, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.








# జాజిపాలెంలో ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా గ్రామస్థులకు అవగాహన**

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఆదేశాల మేరకు అడ్డతీగల మండలం జాజిపాలెం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దుచ్చర్తి ఎస్ఐ పార్థసారథి తన సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, నాటుసారా, ఇతర అక్రమ రవాణా వస్తువుల కోసం సోదాలు నిర్వహించగా, సరైన ధ్రువపత్రాలు, రికార్డులు లేని ఓ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, గంజాయి, నాటుసారా వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలను వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్ఐ పార్థసారథి సూచించారు. మహిళలను గౌరవించాలని, వారిపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని, అనుమానాస్పద ఘటనలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

# ప్రేమా భిమానాలకు ప్రతీకగా నిలిచేది క్రీస్తు ప్రేమ







**గంగవరం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ "జర్నీ ఫెలోషిప్" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దంపతులు**

ప్రజా భూమి ప్రతినిధి గంగవరం:

క్రీస్తు ప్రేమ జగత్తులో నేటికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు గంగవరం మండలం కేంద్రంలోగల జర్నీ ఫెలోషిప్ ప్రార్థన మందిరంలో బుధవారం ఫాస్టర్ బి.సంతోష్ అధ్యక్షతన మండల పాస్టర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు ఆమె భర్త నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లకు ఫాస్టర్ల సంఘ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆమె నేటికీ దేవుని వాక్యం విరివిగా ప్రభలు తుంద న్నారు దానికి కేవలం దేవుని కృప మాత్రమే అన్నారు ఆధ్యాత్మిక చైతన్యం కోసం పాస్టర్లు చేస్తున్న సేవను ఆమె కొనియాడారు అనంతరం ఆమె దంపతులకు జర్నీ ఫెలోషిప్ ప్రార్థన మందిర నిర్వాహకులు మరియు దైవ సేవకుల సంఘ నాయకులు శాలువ కప్పి సన్మానం చేసారు దైవ సేవ కుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో దైవ సేవకులు పాల్గొన్నారు.

# కుస్తీలో సత్తా చాటిన సోములగూడెం విద్యార్థిని





**రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం**
**జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ కుస్తీ పోటీలకు ఎంపిక**

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం:

పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం సోముల గూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుంజా దివ్య (8వ తరగతి) కుస్తీ పోటీల్లో సత్తా చాటి బంగారు పతకం సాధించింది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు పల్నాడు జిల్లా కారెంపూడిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ కుస్తీ పోటీల్లో దివ్య ప్రతిభ కనబరిచింది. అండర్-14, 30 కేజీల విభాగంలో బరిలోకి దిగిన కుంజా దివ్య తన ప్రత్యర్థులను వరుసగా ఓడించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. పట్టుదలతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలవడం పట్ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దివ్య ఈ నెల 30వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ కుస్తీ పోటీలకు ఎంపికైంది. గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. దివ్య సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహరరావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ దివ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం సాధించి పాఠశాలకు, పోలవరం జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యకు కుస్తీలో శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ (కోచ్), భద్రమ్మ, రాధలను పాఠశాల సిబ్బంది అభినందించారు. గిరిజన ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీజీఆర్ఎస్



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు చింతూరు ఐటీడీఏ కార్యాలయం లో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్తపులి నరేంద్ర పడాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 42 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్ ద్వారా పంపించి, నిర్దేశిత గడువులోగా వాటిని పరిశీలించి తగిన పరిష్కారం అందించాలని పీఓ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వేదికపై అందిన ఫిర్యాదుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని, సమస్య తీవ్రతను బట్టి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించాలని, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ (టీడబ్ల్యూ) సీహెచ్ రామతులసి, పీహెచ్ఓ ఎల్. శ్రీనివాసరావు, జీసీసీ చింతూరు డివిజనల్ మేనేజర్, పశుసంవర్ధక శాఖ ఏడీ, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సీడీపీఓలు, ఎంఈఓలు, ఎంఏఓలు, అటవీ శాఖ రేంజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి భద్రత

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**70 మందికి రూ.31.43 లక్షల జవీ=ఖీ చెక్కుల పంపిణీ**

**28 నెలల్లో 1,461 మందికి రూ.15.75 కోట్ల సాయం: మంత్రి సవిత**



ప్రజాభూమి ప్రతినిధి,పెనుకొండ/శ్రీ సత్య సాయి: పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం 70 మంది లబ్ధిదారులకు రూ.31,43,227 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ నియోజకవర్గ పరిధిలో గడిచిన 28 నెలల్లో 1,461 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.15 కోట్ల 75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన పేదలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు అందజేయడంతో పాటు పేదలకు గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకు,లు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల జడ్పీటీసీ స్థానం ఎస్టీ మహిళకు కేటాయింపు

## ఎంపీపీ పదవి ఎస్టీకి.. 11 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు




ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

అడ్డతీగల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ల వివరాలు వెలువడ్డాయి. జడ్పీటీసీ స్థానాన్ని ఎస్టీ మహిళకు, ఎంపీపీ పదవిని ఎస్టీ వర్గానికి కేటాయించారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు వివిధ కేటగిరీల్లో రిజర్వేషన్లు కేటాయించారు.అడ్డతీగల--1, ధన్యాంపాలెం, దొరమామిడి, డి.రామవరం, గొంటువానిపాలెం, తిమ్మాపురం, వేటమామిడి స్థానాలు ఎస్టీ కేటగిరీలో ఉన్నాయి. అడ్డతీగల--2, వీరవరం స్థానాలను అన్‌రిజర్వుడ్ మహిళలకు కేటాయించగా, బోడ్లంక, సోమన్నపాలెం స్థానాలు అన్‌రిజర్వుడ్ కేటగిరీలో ఉన్నాయి. ధన్యాంపాలెం, గొంటువానిపాలెం, తిమ్మాపురం స్థానాలు ఎస్టీ మహిళలకు కేటాయించినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి.రిజర్వేషన్ల ప్రకటనతో మండలంలో స్థానిక ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఆయా స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు తమ రాజకీయ ప్రయత్నాలను ముమ్మరం చేసే అవకాశం ఉంది. రిజర్వేషన్లకు సంబంధించిన తుది వివరాలను అధికారిక ప్రకటనతో నిర్ధారించుకోవాల్సి ఉంది.

# కారు ఢీకొని ఆటో బోల్తా.. వృద్ధుడు మృతి

## - మహిళకు తీవ్ర గాయాలు.. పలువురికి గాయాలు





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం: పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలంలోని రామవరం పంచాయతీ పరిధిలోని అడవి వెంకన్నగూడెం గ్రామం సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు, మరో మహిళ తీవ్రంగా గాయపడగా, పలువురు స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం చింతూరు నుంచి వి.ఆర్.పురం వైపు ప్రయాణిస్తున్న ఆటో అడవి వెంకన్నగూడెం గ్రామం చివరలోని మూల మలుపు వద్దకు చేరుకుంది. అదే సమయంలో వేగంగా వచ్చిన కారు ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సోములగూడెం గ్రామానికి చెందిన మీడియం సత్యనారాయణ అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం. చొప్పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ సాదిక్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి ప్రమాదానికి అతివేగమే కారణమా, లేక మూలమలుపు వద్ద నియంత్రణ కోల్పోవడమా అనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# దోమతెరల పంపిణీతో వ్యాధుల నివారణకు శ్రీకారం

## మలేరియా,డెంగీపై ప్రజలకు అవగాహన దోమతెరలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచన



ప్రజా భూమి ప్రతినిధి గంగవరం :

జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా గంగవరం మండలం నీలవరం గ్రామంలో బుధవారం దోమతెరలను పంపిణీ చేశారు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికా రిణి డాక్టర్ కె.శ్వేతదేవి, సీహెచ్ఓ ఎం.మేరీ పర్యవేక్షణలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జి సూరిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వైద్య సిబ్బంది మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా డెంగీ వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలని వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని తెలిపారు దోమతెరలను సక్రమంగా వినియోగించడం ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు ప్రజలు దోమతెరలను సద్వినియోగం చేసుకొని దోమకాటు నుంచి రక్షణ పొందాలని కోరారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎం.త్రిమూర్తులు,ఏఎన్ఎం కె.రత్నకుమారి,ఆశా కార్యకర్త వై.బాలమ్మ,అంగన్‌వాడీ టీచర్ ఎం రమణమ్మ,వీవో లీడర్లు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం పోలీస్ స్టేషన్ కు కొత్త ఎస్ఐ వెంకట్రావు.



ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..

మండలంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న బొడ్డు రామకృష్ణ ఎస్ఐ బదిలీపై దేవీపట్నం మండలం వెళ్లడం జరిగింది వారి స్థానంలో రాజవొమ్మంగి మండలంలో పనిచేస్తున్న ఎస్ఐ వెంకట్రావు కూనవరం బదిలీ పై రావటం జరిగింది వారు గురువారం సాయంత్రం ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది ..

# నార్పల సమస్యలపై ఎమ్మెల్యేకు సీపీఐ వినతి

## బస్టాండ్, రహదారులు, ఆసుపత్రి అభివృద్ధికి విజ్ఞప్తి




ప్రజా భూమి నార్పల

మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల నాయకులు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ.. నార్పల పంచాయతీ పరిధిలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే బస్టాండ్ నిర్మించాలని కోరారు. సీపీఐ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నార్పల కొత్త బస్టాండ్ నుంచి సర్కిల్ వరకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నడిమిదొడ్డి నుంచి గడ్డంనాగేపల్లి వరకు రహదారి గుంతలమయంగా మారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టలని, రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 94లో ఇంటి పట్టాల పంపిణీపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అనర్హులకు పట్టాలు మంజూరైనట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అర్హతలను పరిశీలించి, అనర్హుల పట్టాలను రద్దు చేసి నిజమైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నార్పల ప్రభుత్వ ఆసుపత్రికి ఇతర మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తున్నారని తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నార్పల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు. మండలంలోని ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గడ్డంనాయపల్లి పెద్ద పెద్దయ్య, నాగరాజు, నారాయణప్ప, సూరి, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురంలో వివాహ వేడుకకు హాజరైన వైయస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి, భోగాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ విజయనగరం జిల్లా భోగాపురంలో పర్యటించారు. భోగాపురంలోని సన్ రే విలేజ్ రిసార్ట్‌లో జరిగిన వైఎస్సార్‌సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఉప్పాడ శివారెడ్డి వివాహ వేడుకకు వైయస్ జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు తనూజ--శివారెడ్డిలను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతోఆనందమయమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

# పోలవరం జిల్లాలో ముగ్గురు ఎస్సైల బదిలీ

## ఎన్నికల సన్నద్ధతలో భాగంగానే బదిలీలు?




ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

పోలవరం జిల్లాలో ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. దేవీపట్నం, రాజవొమ్మంగి, కూనవరం పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్సైలకు స్థానచలనం కల్పించారు.వివరాల్లోకి వెళితే.. దేవీపట్నం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కే. షరీఫ్‌ను రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌కు, కూనవరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బి. రామకృష్ణను దేవీపట్నం పోలీస్ స్టేషన్‌కు, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న వెంకటరావును కూనవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.పోలవరం జిల్లాలో రంపచోడవరం, చింతూరు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో ఆరు సర్కిల్ కార్యాలయాలు, 16 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. జిల్లాలో పరిపాలనా పరమైన మార్పులతోపాటు, రానున్న ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖను సన్నద్ధం చేసే చర్యల్లో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# గంగవరంలో వాలీబాల్ దసరా ధమాకా

## యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి క్రీడలతోనే ఆరోగ్యకరమైన జీవనం



ప్రజా భూమి ప్రతినిధి గంగవరం : పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ క్రీడాభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది ఈ టోర్నమెంట్‌కు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చొల్ల బొజ్జి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు అనంతరం వాలీబాల్ సర్వీస్ చేసి ఇరుజట్ల ఆటగాళ్లను ప్రోత్సహించారు



ఈ సందర్భంగా చొల్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు క్రీడలు ఆటపాటలతో శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడంతో పాటు క్రమశిక్షణ ఐకమత్యం క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు లిబహుమతులకు సహకరించిన దాతలులిటోర్నమెంట్‌లో విజేతలకు అందించే బహుమతుల కోసం పలువురు దాతలు సహకరించారు మొదటి బహుమతిని సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగా సతీష్ గౌడ్ రెండో బహుమతిని బుడ్డిగా రాంబాబు గౌడ్ మూడో బహుమతిని గంగవరం ఎస్ఐ వెంకయ్య,నాలుగో బహుమతిని కుంజం రాంబాబు అందించేందుకు సహకరించారు అలాగే బెస్ట్ అటాకర్ బహుమతికి దిండి నాగ మహేష్,బెస్ట్ డిఫెన్స్ బహుమతికి కుంజం గంగాదేవి సహకారం అందించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు కుంజం రమేష్ దొర,బీజేపీ నాయకుడు కుంజం చిన్నారావు,జనసేన మండల అధ్యక్షుడు కుంజం సిద్ధు,పీఏసీ కార్యదర్శి చిన్ని బాబు,మాజీ అధ్యక్షురాలు కలుముల అక్కమ్మ,వీరభత్తుల ప్రసాద్‌తో పాటు గంగవరం టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు

# చెరువులు బావుల వద్దకు పిల్లల్ని పంపకండి

## - తాసిల్దార్ బాలమ్మ



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండల కేంద్రంలో బుధవారం తహసిల్దార్ ఆధ్వర్యంలో పుట్లూరు చెరువు వద్ద పిల్లల్ని చెరువుల వద్దకు, బావల వద్దకు వెళ్లకుండా తమ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పోస్టర్ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దసరా సెలవుల సందర్భంగా పిల్లలు ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉన్నారో లేదో గమనిస్తూ ఉండాలని చెరువుల వద్దకు, బావుల వద్దకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలాగే పిల్లలకు మోటార్ సైకిల్ లను ఇవ్వరాదని పిల్లలకు వెహికల్ ఇవ్వడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని కావున తల్లిదండ్రులు తమ పిల్లల కు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్మన్ టికెట్ శివశంకర్‌కు ఇవ్వాలి

## -టీడీపీ కోసం అహర్నిశలు శ్రమించారు

## - విలేకరుల సమావేశంలో న్యాయవాదుల డిమాండ్




ప్రజాభూమి, హిందూపురం టౌన్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపల్ చైర్మన్డ అభ్యర్థిగా న్యాయవాది డి. శివశంకర్‌కు తెలుగు దేశం పార్టీ అవకాశం కల్పించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో న్యాయవాదులుడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూనే తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం శివశంకర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. న్యాయవాద వృత్తితో పాటు సామాజిక రంగంలోనూ శివశంకర్ కీలక పాత్ర పోషిస్తున్నారని న్యాయవాదులు తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా, వాల్మీకి సంఘంలో కీలక నాయకుడిగా కొనసాగుతున్న ఆయనకు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం ద్వారా పార్టీకి, సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకత్వం ఆయన సేవలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమావేశంలో న్యాయవాదులు రకీబ్, అభిషేక్, ఆంజనేయులు, వీరసేన, వెంకటేష్ పాల్గొన్నారు.

# పుట్లూరు గ్రంథాలయం నందు వివిధ పోటీ పరీక్షల పుస్తకావిష్కరణ



ప్రజాభూమి, పుట్లూరు అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలండర్ కు అనుగుణంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పుట్లూరు గ్రంథాలయానికి క నూతన పుస్తకాలను పంపించడమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ప్రేమ్ కుమార్ పాల్గొని నిరుద్యోగ యువతి యువకులకు గ్రూప్ 1 , గ్రూప్ 2, పోలీస్ కానిస్టేబుల్, ఆర్ఆర్బి మొదలగు పోటీ పరీక్షలకు ఉపయోగపడే నూతన పుస్తకాలు గ్రంథాలయం నకు రావడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ పుస్తకాలను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రేమ్ కుమార్, లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి , స్టూడెంట్స్ , పాఠకులు పాల్గొన్నారు.

# జెసి పవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన -టిడిపి నాయకుడు సుధాకర్



ప్రజా భూమి శింగనమల

అనంతపురం జిల్లా టిడిపి సీనియర్ నాయకులు జెసి పవన్ రెడ్డి ని ఈరోజు తాడిపత్రిలో నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడిన టిడిపి నాయకులు సుధాకర్

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలి

## -విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులోకి వచ్చినందున, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ, నియమావళి అమలుపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా నగరంలోని రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయడం, రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ప్రచార సామగ్రిని తొలగించడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల ప్రచారానికిసంబంధించి వర్తించే 100 మీటర్ల నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు అత్యంత ప్రాధాన్యమైనవైనప్పటికీ, ప్రజలకు అందించాల్సిన సాధారణ పౌర సేవలు,రోజువారీ ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

## మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు. అక్టోబర్ 28న మున్సిపల్ ఎన్నికలు, నవంబర్ 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరాలు వెల్లడయ్యాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 30న, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 5న ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించినట్లు సమాచారం. తొలి విడత నవంబర్ 26న, రెండో విడత నవంబర్ 29న, మూడో విడత డిసెంబర్ 2న ఎన్నికలు జరగనున్నాయి.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసేలా కొత్త సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులు ప్రకటించకూడదని నిబంధనలు విధించారు. ఇప్పటికే అమల్లో ఉన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోనున్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, ప్రత్యేక సందర్భాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

## రూ 1.10 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన.





**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. పుష్కరాల అభివృద్ధి నిధులతో పాటు పల్లె పండుగ 3.0 నిధుల ద్వారా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.

కాజులూరు గ్రామంలో పుష్కరాల అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.1.10 కోట్ల వ్యయంతో ఏజీకే పేట నుంచి ఆత్రేయ పుష్కర ఘాట్ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం మంత్రి వాసంశెట్టి సుభాష్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, పుష్కర ఘాట్లకు వెళ్లే భక్తులకు, స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేలా అవసరమైన రహదారి అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు.

**గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

పల్లె పండుగ 3.0 నిధులతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి సుభాష్ కూటమి నాయకులకు సూచించారు. కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో, ఐక్యతతో పనిచేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారాలు చూపుతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. రాంబాబు, డీఈ సత్య శ్రీనివాస్, ఏఈ భవానీ శంకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, చుండ్రు వీర్రాజు చౌదరి, కోట తాతబ్బాయి, రామారెడ్డి, యాళ్ల రవి, పేపకాయల బాబ్జి, వనుం వీరబ్రహ్మం, దడాల నాగార్జున, సలాది నానాజీ, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, జల్లి సత్యనారా యణ, నల్లాకుల సత్తిబాబు, సలాది నానాజీ, రంపాల రాజు, కూటమి పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో రాజుకుంటున్న రాజకీయం..

- **జెడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావాహుల్లో ఉత్కంఠ.**
- **రిజర్వేషన్ వివరాలు అందించటంలో అధికారులపై విమర్శలు.**

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జెడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లను కొన్ని అధికారికంగా, కొన్ని అన దికారికంగా ప్రకటితమవ్వటం తో మండలం లో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. రిజర్వేషన్ల ఖరారుతో ఆశావాహుల్లో సందడి నెలకొంది. రిజర్వేషన్ వివరాలు వెల్లడి కావటం తో సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా, ఇప్పటికే ఆశావహులు నాయకులను కలిసే పనిలో పడ్డారు. రిజర్వేషన్ల వివరాలు ఇలా వున్నాయి తాళ్లపూడి మండల జెడ్పీటీసీ స్థానాన్ని ఎస్సీ మహిళకు కేటాయించగా, ఎంపీపీ స్థానాన్ని జనరల్ కేటగిరీకి కేటాయించారు.

ఎంపీటీసి ల వివరాల్లోకి వెళితే, తాళ్లపూడి మండలంలో ఎంపీటీసీ రిజర్వేషన్లు ఇవే... తాళ్లపూడి మండలంలో మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలున్నాయి. వీటి లో రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. ప్రక్కిలంక జనరల్ మహిళ,తిరగుడుమెట్ట బీసీ మహిళ,అన్నదేవరపేట-1 జనరల్,అన్నదేవరపేట- 2 బీసీ,పెద్దేవం-1 జనరల్, పెద్దేవం-2 ఎస్సీ మహిళ,మలకపల్లి-1 ఎస్సీ,మలకపల్లి-2 ఎస్సీ,తాళ్లపూడి - 1 జనరల్,తాళ్లపూడి-2 జనరల్ మహిళ,పోచవరం - ఎస్సీ,గజ్జరం జనరల్,తాడిపూడి జనరల్ మహిళ,వేగేశ్వరపురం-1 ఎస్సీ మహిళ, వేగేశ్వరపురం-2 జనరల్ మహిళకు కేటాయించారు. తాళ్లపూడి మండల సర్పంచుల రిజర్వేషన్ వివరాలు చూస్తే ఎస్సీ లకు టి. మెట్ట, పోచవరం, బల్లిపాడు, ప్రక్కిలంక, జనరల్ కి తాళ్లపూడి, వేగేశ్వరపురం, పెద్దేవం, మలకపల్లి, గజ్జరమ్, తాడిపూడి, బి. సి లకు అన్నదేవరపేట, కాగా మహిళలకు వేగేశ్వరపురం, బల్లిపాడు, టి. మెట్ట, ప్రక్కిలంక, తాడిపూడి మహిళలకు రావచ్చని అంచనా. దాదాపుగా రిజర్వేషన్లు వివరాలు వెల్లడి కావటం తో ఎవరికి టికెట్ దక్కుతుందనే దానిపై గ్రామాల్లో, జోరుగా చర్చలు సాగుతున్నాయి. రిజర్వేష న్ ల వివరాలు సేకరించటం నాయకులే ముందంజ అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించక పోయినప్పటికి, మీడియా కంటే నాయకులకే రిజర్వేషన్ వివరాలు ముందుగా వెల్లడి కావటంవిశేషం. అది కూడా అధికారపార్టీ నాయకులకే తెలియటం అధికారుల తీరు పై విమర్శలు వినవచ్చాయి. ప్రతిపక్ష వైకాపా ప్రాధమిక స్థాయిలోనే ఇలా ఉంటే, ఎన్నికల్లో అధికారుల తీరు ఇంకెలా ఉంటుందో అని చర్చించు కుంటున్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి

## రావులపాలెం మండల పార్టీ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రావులపాలెం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం రావులపాలెంలో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి అభ్యర్థుల విజయమే ఏకైక లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, ప్రతి స్థానంలో కూటమి జెండా ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.

**బీసీల రాజకీయ సాధికారతకు టీడీపీ కృషి**

తెలుగుదేశం పార్టీ బీసీల రాజకీయ సాధికారతకు మొదటి నుంచీ కృషి చేస్తోందని కొప్పిశెట్టి ప్రసాద్ పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించగా, అనంతరం చంద్రబాబు నాయుడు వాటిని 34 శాతానికి పెంచారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడంతో సుమారు 16,800 మంది బీసీలు రాజకీయ పదవులు పొందే అవకాశాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టగా, వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించి అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. అయినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున బీసీలకు 40 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించిందన్నారు.



**బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం**

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. మూడు బడ్జెట్లలో బీసీ సంక్షేమానికి రూ.1.37 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం వెల్లడించిందన్నారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా రెండేళ్లలో 117.68 లక్షల మంది లబ్ధిదారులకు రూ.32,533.68 కోట్ల మేర ప్రయోజనాలు అందించినట్లు పేర్కొన్నారు.

బీసీల ఆత్మగౌరవం, రక్షణ, సామాజిక న్యాయం కోసం బీసీ రక్షణ చట్టం-2026 తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. బీసీ యువతకు సివిల్ సర్వీసెస్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే ఆదరణ-3.0 పథకానికి రూ.1,000 కోట్లు కేటాయించి సంప్రదాయ వృత్తులకు ఆధునిక పనిముట్లు అందించడంతో పాటు బీసీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. చేనేత కార్మికులు, నాయీ బ్రాహ్మణులు, గీత కార్మికులు, వడ్డెరలు, మత్స్యకారులు తదితర వృత్తి వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఐకమత్యంతో ముందుకు సాగాలి**

కూటమి బలోపేతమే ధ్యేయంగా, అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కొప్పిశెట్టి ప్రసాద్ పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తే కూటమి అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు.

సమావేశంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలి

- **రసాయన, అత్యంత ప్రమాదకర, బల్క్ డ్రగ్ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి,**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్**

**ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ**

జిల్లాలోని రసాయన, అత్యంత ప్రమాదకర, బల్క్ డ్రగ్ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, కార్మికుల ప్రాణాలు, ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశం చారు.బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రమాదకర పరిశ్రమల భద్రత, అత్యవసర ప్రణాళికల అమలు, వివిధ శాఖల సమన్వయంపై సంబం ధిత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, ప్రధానంగా ఆస్కారం ఉన్న పరిశ్ర మల గుర్తింపు, అత్య వసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రూపొందిం చిన ప్రణాళికలు, జిల్లా సంక్షోభ నిర్వహణ బృందం విధులు, సంబం ధిత పరిశ్రమల వివరాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రమాదాలు సంభవించి నప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలను కనిష్ఠ స్థాయికి తగ్గించేలా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. .అత్యవసర ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టిపరిశ్రమల వారీగా రూపొందించిన ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళికలను సంబంధిత ఉపకమిటీ ద్వారా క్షుణ్ణం గా పరిశీలించి, వాటి సమగ్రతను ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన చోట థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించి, భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లోని 66 ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అత్యవసర ప్రణాళికలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.

తనిఖీలు నిర్వహించా ల్సిన 36 పరిశ్రమల్లో 45 రోజుల్లోగా తనిఖీలు పూర్తి చేసి, సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. భద్రతా పరికరాల పనితీరు, ప్రమాద నివారణ చర్య లు, అత్యవసర స్పందన వ్యవస్థలను క్రమం తప్పకుండా పరీక్షించాలని, తనిఖీలు, ఆడిట్లలో గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిచేయాలన్నారు.

పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులను సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు ఫ్యాక్టరీల వెలుపల అమలు చేయాల్సిన అత్యవసర ప్రణాళికలను పటిష్టంగా రూపొందించాలని సూచించారు. అత్యంత ప్రమాదకర పరిశ్రమల యాజమా న్యాలు సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించి, అత్యవసర స్పందన వ్యవస్థల పనితీరును అంచనా వేయాలన్నారు. మాక్ డ్రిల్స్‌లో గుర్తించిన లోపాలపై సమీక్షించి, తగిన దిద్దుబాటు చర్య లు చేపట్టాలని ఆదేశిం చారు.పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్నిమాపక సదుపాయాల బలోపేతం



పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలను తక్ష ణమే నియంత్రించేం దుకు ఆధునిక అగ్నిమా పక యంత్రాలతో కూడిన మినీ ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు పరిశ్రమల యా జమాన్యాల సమ న్వయంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) అందించడంతో పాటు, వాటిని తప్పనిసరిగా వినియోగించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల్లో అవసరానికి మించి రసాయన పదార్థాలను నిల్వ ఉంచరాదని, నిల్వలు, వినియోగం, భద్రతా ప్రమాణాల విషయంలో నిర్దేశిత నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన జాగ్రత్తలు, సురక్షిత ప్రాంతాలకు తరలింపు విధానాలు, అత్యవసర సమాచార వ్యవస్థలపై పరిశ్రమల పరిసర ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. జిల్లా స్థాయిలో వివిధ శాఖల బాధ్యతలు, స్పందన చర్యలు, పరస్పర సమన్వయంతో కూడిన ఆఫ్‌సైట్ అత్య వసర ప్రణాళికను రూపొందించి, అవస రాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.శాఖల మధ్య సమన్వయంతో ప్రమాదాల నివారణపారిశ్రామిక ప్రమాదాల నివారణలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ, ఫ్యాక్టరీల శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, కాలుష్య నియం త్రణ మండలి అధికా రులు, పరిశ్రమల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీలు) ప్రకారం భద్రతా చర్యలు అమలు చేస్తూ, జిల్లాలో పారిశ్రా మిక ప్రమాదాలు సంభవించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.గత సమావేశపు లో తీసుకున్న నిర్ణయాలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు జిల్లాలో పారిశ్రామిక భద్రతను మరింత బలోపేతం చేసి, ప్రజల ప్రాణాలు, ఆస్తు లకు నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.వి.వి.ఎస్. నారాయణ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విపత్తుల స్పందన విభాగం, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతిని ధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నా రు..

# వెలిచేరులో పోలీసుల 'పల్లె నిద్ర'

## ప్రజల సమస్యలపై ఆరా, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన.




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ ఎస్. మురళీమోహన్ సూచనలతో ఆత్రేయపురం పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వెలిచేరు గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ చ. విద్యాసాగర్, ఆత్రేయపురం ఏఎస్ఐ బి. శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది గ్రామంలో పర్యటించి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. గ్రామంలోని సమస్యలు, శాంతిభద్రతల పరిస్థితి, అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరగాళ్ల మాయమాటలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. ప్రజలు అందించే సమాచారాన్ని ఆధారంగా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, చెడు నడత కలిగిన వారి కదలికలు, కొత్త వ్యక్తుల అనుమానాస్పద సంచారం వంటి అంశాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిచేరు గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని గ్రామ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకోవడమే 'పల్లె నిద్ర' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

# నాలుగో రోజు దసరా మహోత్సవాల్లో 750 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలు

## ఇంద్రకీలాద్రిపై భక్తులకు సేవలు - సరస్ మేళాలోనూ వాలంటీర్ల సేవలు




**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

దసరా మహోత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి విచ్చేస్తున్న భక్తులకు నాలుగో రోజు 750 మంది ఎన్టీఆర్ జిల్లా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు వివిధ సేవలను అందించారు. అదేవిధంగా సరస్ మేళాలో 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సేవలను అందిస్తున్నారని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు.ఇంద్రకీలాద్రిపై వాలంటీర్లు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సహకరించడం, భక్తుల క్యూ లైన్లను క్రమబద్ధీకరించడం, మజ్జిగ, పాలు పంపిణీ చేయడం వంటి సేవలను చేపట్టారు. వికలాంగులకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు వైద్య సేవల్లో సహకరించారు. అమ్మవారి కుంకుమ ప్యాకింగ్ కార్యక్రమంలోనూ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.సరస్ మేళాలో సైతం 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ సేవలను అందిస్తూ సందర్శకులకు సహకరిస్తున్నారు.భక్తులకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని వాలంటీర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ వారి సేవా స్ఫూర్తిని అభినందించారు."Not Me, But You" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ సేవకే ప్రాధాన్యతనిస్తూ, దసరా మహోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు అంకితభావంతో సేవలందిస్తున్నారు.దసరా మహోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అభినందించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో యువత చూపుతున్న చొరవ, క్రమశిక్షణ, సేవా దృక్పథం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# క్రొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ వెంకట్రావు సన్మానించిన మీడియా మిత్రులు



**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని పోలీస్ స్టేషన్ కు రాజబొమ్మంగి మండలంలో పనిచేస్తున్న ఎస్ఐ వెంకట్రావు కూనవరం బదిలీ పై రావటం జరిగింది వారు గురువారం సాయంత్రం ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది వారిని మీడియా మిత్రులు కలిసి సన్మానించారు అనంతరం మండలంలో మీడియా గురించి వారికి వివరించడం జరిగింది వారు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి సంఘటనలు మాదకద్రవ్యాలు జూదం ఇతర నేరాలు ఏమైనా జరిగితే మాకు ముందుగా తెలియచేయాలని అలాగే మీడియా వారు మాకు ప్రతినిత్యం మీ సహాయ సహకారాలు మాకు అందించాలని వారు తెలియజేశారు.

## సీఐఐ ప్రాంతీయ సమావేశం విజయ వంతం

41 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్..

రూ. 6,400 కోట్లకు పైగా పెట్టుబడులకు 16 ఎంఓయూలు --

18 వేల మందికి ఉపాధి అవకా శాలు..

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

31వ భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగ స్వామ్య సదస్సు– 2026 కు సన్నాహకంగా కాకి నాడ జేఎన్టీయూలో ఈ నెల 12న నిర్వహించిన ప్రాంతీయ సమావేశం అధికారుల సమన్వయం, సమష్టి కృషితో విజయవంత మైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రాంతీయ సమావేశం విజయవం తంగా నిర్వహించడంలో విశిష్ట సేవలు అందించిన 41 మంది అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ కలిసి ప్రశంసా పత్రాలను అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాంతీయ సమావేశంలో సుమారు రూ. 6,400 కోట్లకు పైగా పెట్టుబడుల కు సంబంధించి 16 పెట్టుబడిల ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయని తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా జిల్లాలో సుమారు 18 వేల మందికి ఉపాధి అవకాశా లు లభించే అవకాశం ఉందన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం, సమావేశ నిర్వహణలో బాధ్యతా యుతంగా వ్యవహరించ డంతో ప్రాంతీయ సమావేశం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన ఈ సందర్భంగా అభినందించి జ్ఞాపకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ కుమారి ప్రియా, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్, పోలీసు అధికారులు కె.వి. సత్యనా రాయణ, శ్రీహరి రావు, ప్రకాష్, తహసీల్దార్లు పి. శ్రీనివాస్, పోతురాజు, జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ సి.హెచ్. గణపతి, సహాయ సం చాలకులు విజయకు మార్ తదితరులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందు కున్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ కుమారి ప్రియా, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్.. క్యాబినెట్ కమిటీ ఆమోదం

రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 78 రోజుల బోనస్ ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమా వేశమైంది. రైల్వే శాఖలోని మొత్తం 11,40,770 మంది ఉద్యోగులకు 78 రోజుల బోనస్ ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ.2009.61 కోట్లను కేంద్రం ఖర్చు పెట్టనుంది. రైల్వే ఉద్యోగులు, సిబ్బంది పనితీరుకు గుర్తింపుగా బోనస్ ఇవ్వాలని నిర్ణయించామని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతీ సంవత్సరం దసరా పండగకు ముందు ఉద్యోగులకు బోనస్ ఇచ్చినట్లే ఈసారి కూడా పండుగకు ముందే బోనస్ ఇస్తామని వెల్లడించింది. దీంతో ఉద్యోగులు మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఈ బోనస్ ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొంది.కాగా.. క్యాబినెట్ నిర్ణయంతో అర్హులైన ప్రతి రైల్వే ఉద్యోగికి గరిష్ఠంగా 78 రోజులకు రూ.17,951 బోనస్‌గా అందనుంది. రైల్వే శాఖలోని ట్రాక్ మెయింటనర్లు, లోకో పైలట్లు, ట్రెయిన్ మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మన్, మినిస్టీరియల్ స్టాఫ్, గ్రూప్ సీకి చెందిన ఇతర సిబ్బందికి ఈ బోనస్ చెల్లిస్తారు. కాగా.. 2025–26 సంవత్సరంలో రైల్వేల పనితీరు బాగుందని యూనియన్ క్యాబినెట్ తెలిపింది. ఆ సంవత్సరంలో 1670 మిలియన్ టన్నుల కార్గోను రైల్వే రవాణా చేసిందని, అలాగే 7.41 బిలియన్ ప్రయాణికులు రైళ్లలో ప్రయాణించారని వివరించింది.

# కొలువుల జాతరకు కూటమి ప్రభుత్వం చిరునామా

- 150 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
- మరో 2,721 పోస్టులతో రెండో డీఎస్సీ నోటిఫికేషన్
- 14 డీఎస్సీల ద్వారా 1,96,619 మందికి ఉద్యోగాలు
- ఉపాధ్యాయులపై జగన్ పాలనలో వేధింపులు.. కూటమి పాలనలో నైపుణ్యాభివృద్ధి
- గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఎం. సుగుణమ్మ



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుల జాతరతో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందని, చెప్పిన మాటను చెప్పినట్లుగా చేసి చూపించడమే తమ ప్రభుత్వ మార్క్ పరిపాలన అని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఎం. సుగుణమ్మ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, విలువలతో కూడిన విద్యను అందిస్తూ, నిరుద్యోగ యువతకు న్యాయబద్ధమైన డీఎస్సీ నియామకాల ద్వారా వేలాది ఉపాధ్యాయ కొలువులు కల్పించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు. ఇటువంటి అద్భుతమైన ప్రజాపాలనపై జగన్మోహన్ రెడ్డి కడుపుమంటతో, నిరాశతో అవాకులు చవాకులు పేలుతున్నారని సుగుణమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయాలను చూసి ఓర్వలేక ఆయన చేస్తున్న యాగీని, రాద్ధాంతాన్ని రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. గతంలో పింక్ డైమండ్ వంటి ఎన్నో పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన జగన్, ఐదేళ్ల పాలనలో యువతను ఘోరంగా వంచించి దగాకోరు నాయకుడిగా మిగిలిపోయారని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే వైసీపీకి గట్టి గుణపాఠం చెప్పినప్పటికీ జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదని, ఆయన అబద్ధపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు ఎవరూ లేరని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అంటేనే ఉద్యోగాల కల్పవల్లి అని, ఐదేళ్లుగా నిరుద్యోగులు పడిన నిరీక్షణకు తెరదించుతూ కేవలం 156 రోజుల రికార్డు వ్యవధిలోనే 16,347 ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి రికార్డు సృష్టించామని ఆమె పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పూర్తయిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా మరో 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రెండో డీఎస్సీ నోటిఫికేషన్‌ను సైతం విడుదల చేశామన్నారు. ఇందులో సాధారణ పాఠశాలల్లో 2,111 పోస్టులు, దివ్యాంగ విద్యార్థుల కోసం 350 ప్రత్యేక పోస్టులు, గురుకులాల్లో 260 పోస్టులు, రెసిడెన్షియల్ సంస్థల్లో 68 పోస్టులు, మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో 15 పోస్టులను పారదర్శకంగా కేటాయించినట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ యువతకు నియామకాల్లో పెద్దపీట వేయడమే కాకుండా, కాంట్రాక్టు లెక్చరర్ల సేవలను పునరుద్ధరించి వారి కుటుంబాలను ఆదుకున్నామన్నారు. ఉపాధ్యాయులపై అనవసర యాప్‌ల భారం తొలగించి, సాల్ట్ కార్యక్రమం ద్వారా వారికి అంతర్జాతీయ స్థాయి వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.

1994 నుంచి 2025 వరకు మొత్తం 14 డీఎస్సీలను విజయవంతంగా నిర్వహించి 1,96,619 మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ కొలువులు కల్పించిన ఏకైక ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని సుగుణమ్మ గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు గారైతే, దాదాపు 148 రోజుల్లోనే నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసిన రికార్డు యువ నాయకుడు లోకేష్ బాబు గారిదని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయుల చేత మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టించారని, మరుగుదొడ్లు కడిగించారని, రకరకాల యాప్‌లు, నాడు–నేడు ఫోటోల పేరిట తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారని గుర్తుచేశారు. నేడు కూటమి పాలనలో పాఠశాలలు కళకళలాడుతున్నాయని, ఉపాధ్యాయులు అత్యంత గౌరవప్రదంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. జగన్ చేసిన మోసాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి యువతకు నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే ఉంటుందని సుగుణమ్మ స్పష్టం చేశారు.

### ఇచ్చిన మాటకు

## నిలువెత్తు సాక్ష్యం కూటమి కొలువుల జాతర

**టీడీపీ సీనియర్ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ**



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని టీడీపీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ఎన్ వర్మ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఊపందుకున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని, నాడు ఒక్క జాబ్ క్యాలెండర్ గానీ, డీఎస్సీ గానీ ఇవ్వకుండా యువత భవితను నాశనం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపామని పేర్కొన్నారు.

గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించడంతో పాటు, 90 మంది ఎస్టీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించామని, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వర్మ వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని పీరియడ్‌కు రూ. 150 నుంచి ఏకంగా రూ. 375కు పెంచుతూ, గరిష్ఠంగా నెలకు రూ. 27,000 అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు ఎంతో మేలు చేకూరిందన్నారు. పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీలకు గతంలో నెలకు ఇచ్చే స్టైపెండ్ రూ. 4,500 నుంచి దాదాపు మూడు రెట్లు పెంచి రూ. 12,000 వరకు అందిస్తూ, 5,757 మంది యువకులకు ప్రభుత్వం కొండంత భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు నిరుద్యోగుల కష్టాలను స్వయంగా చూసి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, నేడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ కొనియాడారు. గడచిన 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి సుమారు రూ. 29 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోనసీమ.. ఇలా ప్రతి ప్రాంత భౌగోళిక పరిస్థితులను బట్టి పరిశ్రమలను ఏర్పాటు చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం ద్వారా ఇప్పటికే 5,500 మందికి ఉపాధి అవకాశాలు దక్కాయని, సెమీకండక్టర్లు, ఐటీ రంగాల్లో వేలాది ఉద్యోగాలు రాబోతున్నాయని వెల్లడించారు. యువత ఉపాధి కోసం లోకేష్ గారు విదేశీ పర్యటనలు చేస్తుంటే విమర్శించే ప్రతిపక్షాలకు కనీస జ్ఞానం లేదని దుయ్యబట్టారు.ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చి, ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరే స్థాయికి నాణ్యతా ప్రమాణాలను పెంచామని తెలిపారు. 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి సర్కారు బడులు అభివృద్ధి చెందాయని, పేద విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, బూట్లు, బ్యాగులు, పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అందిస్తూ చంద్రబాబు నాయుడు గారు విద్యార్థులకు బాసటగా నిలిచారన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి సుపరిపాలన మరో 15 ఏళ్లు నిరాటంకంగా కొనసాగాలని బలంగా కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యువతను అత్యుత్తమ ప్రతిభావంతులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని వర్మ స్పష్టం చేశారు.

## నార్పల గ్రంథాలయానికి నూతన పుస్తకాలు

**విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రంథాలయ అధికారి కావేరి**



ప్రజాభూమి ప్రతినిధి–నార్పల

మండల కేంద్రమైన నార్పలలోని ప్రభుత్వ గ్రంథాలయానికి నూతన పుస్తకాలు చేరాయి. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం గ్రంథాలయ అధికారి కావేరి అధ్యక్షతన నూతన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కావేరి మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రంథాలయ పాఠకుల అభ్యర్థన మేరకు జిల్లా గ్రంథాలయ అధికారి శివప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వద్దే వెంకట్ ఆధ్వర్యంలో నూతన పుస్తకాలను గ్రంథాలయాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రూప్–2, పోలీసు నియామకాలు, ఎస్–ఎస్సీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. రూ.100 డిపాజిట్ చెల్లించడం ద్వారా పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకునే అవకాశం కూడా ఉందని వివరించారు. ఈ అవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆసాది లక్ష్మీనారాయణ, కేఎల్ఎన్ ప్రసాద్, భాష, గ్రంథాలయ పాఠకుడు కోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లుండి కొత్త ఓటర్ల జాబితా వస్తుంటే హడావిడిగా స్థానిక ఎన్నికలా ?

- పండగల వేళ కూటమి ప్రభుత్వానికి ఎందుకింత హడావిడి ?
- మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి–తాడేపల్లి

రాష్ట్రంలో ఓవైపు ఎల్లుండి కొత్త ఓటర్ల జాబితా రాబోతోందని, మరోవైపు త్వరలో దసరా, దీపావళి వంటి ముఖ్యమైన పండుగలు ఉన్నాయని, అయినా లెక్కచేయకుండా పాత ఓటర్ల జాబితాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఆరాటం వెనుక కూటమి సర్కార్ కుట్ర దాగుందని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ సీనియర్ నేత సాకే శైలజానాథ్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంత హడావిడిగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించారు. గతంలో అర్ధరాత్రి ఆత్మలతో ఓట్లేయించుకుని గెలిచిన కూటమి సర్కార్... ఇప్పుడు మరోసారి అదే ట్రిక్ తో స్థానిక ఎన్నికల్నీ గెలిచేందుకు ప్రయత్నిస్తోందన్న అనుమానాలు కలుగుతున్నాయని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శైలజానాథ్ తెలిపారు.

**హడావిడిగా స్థానిక ఎన్నికలు ఎందుకో?**

ఇవాళ ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకూ రాష్ట్రంలో ఓ డ్రామా జరిగింది. నిన్న స్థానిక ఎన్నికలకు సంబంధించిన సమాచారం అంతా ఉందని చెప్పిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్.. ఇవాళ ఉదయం జరగాల్సిన ప్రెస్ మీట్ ను జిల్లాల నుంచి సమాచారం లేదని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ముఖ్యమంత్రి సైతం ఎన్నికల విషయంలో చాలా తొందరపడుతున్నారు. కూటమి ప్రభుత్వ అధికార వ్యామోహాన్ని అడ్డుకోలేకపోతే, అసమర్థత రాజకీయ వికత క్రీడను అంతు చేయకపోతే ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత దిగజారడం ఖాయంగా కనిపిస్తోంది. కూటమిలో ఉన్న పార్టీలకు సీట్ల పంపకాల్లో తేడాలు రావడం వల్లే ఎన్నికల సంఘం ప్రెస్ మీట్ ను మధ్యాహ్నానికి వాయిదా వేయించినట్లు అర్థమవుతోంది. మంగళగిరి, కాకినాడ, శ్రీకాకుళం, రాజమండ్రి ఎన్నికల వాయిదా వెనుక ఎవరి జోక్యం ఉందో అందరికీ అర్థమవుతోంది. కూటమిలో లెక్కలు కుదరలేదు కాబట్టే ఈ సీట్లలో ఎన్నికల్ని నిర్వహించకుండా వాయిదా వేసేశారు. ఇందులో వచ్చిన ఒక్క ఎస్టీ సీటు మంగళగిరిలో కూడా ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకున్నారు. ఇంత దుర్మార్గమైన రాజకీయ క్రీడ ఎందుకో ముఖ్యమంత్రి చెప్పాలి.

**ఎల్లుండి కొత్త ఓటర్ల జాబితా వస్తుందని తెలిసీ..**

ఈ నెల 16వ తేదీన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ (సర్) తర్వాత తుది జాబితా రాబోతోంది. ఇందులో 44 లక్షల మంది చనిపోయినవారో, డూప్లికేట్ ఓట్లు ఉన్నవారో, దీర్ఘకాలికంగా రాష్ట్రం వెలుపల ఉన్న వారో ఉన్నట్లు ఎన్నికల సంఘం చెబుతోంది. వీటితో పాటు మరో 11 లక్షల ఓట్లు కొత్తగా నమోదు చేయాల్సి ఉంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. చనిపోయిన వారి పేర్ల మీద ఓటింగ్ జరిపించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందా ? ఆత్మలతో అర్ధరాత్రి ఓట్లు వేయించారన్న అపవాదును ఇప్పటికే కూటమి ఎదుర్కొంటోంది. కడిగిన ముత్యాలని చెప్పుకునే మీరు చనిపోయిన వారితో ఉన్న ఓటర్ల లిస్టును మీరు అంగీకరిస్తున్నారా చెప్పాలి. రేపు ఆ పేరుతో ఉన్న వారి ఆత్మలు వచ్చి నామినేషన్ వేస్తే మీరు ఒప్పుకుంటారా?.

మున్సిపాలిటీలకూ, జడ్పీటీసీలు, ఎంపీటీసీ ఎన్నికలకు మధ్య తగినంత సమయం ఉంది. మున్సిపాలిటీల్లో ఓట్లేసి, ఆ తర్వాత వారే ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఓటేస్తే మీరు ఒప్పుకుంటారా? అలాగే రాష్ట్రం బయట ఉన్న డూప్లికేట్ ఓటర్లను తెచ్చి ఓట్లు వేయించాలనుకుంటున్నారా? ఏ పాత ఓటరు లిస్ట్ తో మీరు గెలిచారో, దాంతోనే మీరు మళ్లీ ఎన్నికలు జరగాలని ఈ ప్రభుత్వం కోరుకుంటోందా? ఎన్నికల సంఘం కూడా ఇదే కోరుకుంటోందా చెప్పాలి. దీనికి మీ దగ్గర ఎలాంటి సమాధానం లేదు.

**ఇదేనా మీ హిందూ ధర్మ పరిరక్షణ?:**

హిందూ ధర్మం గురించి స్పీచ్ లు ఇస్తుంటారు. 20న దసరా, దీపావళి వచ్చే నెల 8న వస్తోంది. మేం పండుగ జరుపుకోవడం మీకు ఇష్టం లేదా ? పండుగల రోజుల్లోనే మేం వెళ్లి నామినేషన్లు వేయాలా ? ఇంతకన్నా దుర్మార్గం ఏదైనా ఉందా ? దేని కోసం ఇలా పరుగులు పెడుతున్నారో మీకైనా స్పష్టత ఉందా? మేం ప్రశ్నిస్తే 14 వేల కోట్లు రాకుండా అడ్డుకుంటున్నామని సాకులు చెప్తుంటారు. ఎన్డీయే ప్రభుత్వంలో మేమే కీలకం, డబుల్ ఇంజన్, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటూ, పుట్టినరోజులకు కాశీకి వెళ్లి సాష్టాంగ నమస్కారాలు చేస్తారు కదా, కేంద్రానికి చెప్పి ఆ మాత్రం నిధుల విడుదలలో మార్పులు చేయించుకోలేరా? అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయించుకోవచ్చు కదా. బీసీలకు కూడా ద్రోహం చేశారు. కేసులు కొట్టేస్తారు, కోర్టుల్లో నిలబడవని తెలిసీ రిజర్వేషన్లు ఇచ్చినట్లు నటించి, పేపర్లో ప్రచారాలు చేయించుకుని, పూలు జల్లుకున్నారు. సుప్రీంకోర్టు గంటలో ఈ కేసు కొట్టేసింది. మీకు ఆ విషయం ముందే తెలుసు. లాయర్లకు ఇచ్చిన డబ్బులు కూడా వృథా. ఈ విషయం రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ తెలుసు. చట్టబద్దంగా ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన డబ్బులు ఎలాగో నెల ఆలస్యమైనా వస్తాయి. ప్రతీ మంగళవారం ఎలాగో అప్పులు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే అప్పులు నాలుగు లక్షల కోట్లు దాటిపోయాయి. సజావుగా ఎన్నికలు జరిగితే గెలవలేరనే భయంతో హడావిడిగా పెద్ద పండుగలు దసరా, దీపావళిని కూడా లెక్కచేయకుండా ఎన్నికలకు వెళ్తున్నారు. మాట్లాడితే కులాలు, మతాలు అంటూ రాజకీయాలు చేస్తారు. ఈ సంవత్సరం మీరు ఎన్నికల పేరు మీద దసరా, దీపావళి నిషేధించారా అని అడుగుతున్నాం.

**ఎస్ఈసీ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలి:**

రాయలసీమలో విపరీతంగా కరువు, ఎండలు ఉన్నాయి. జనం బాధలు, కష్టాల్లో ఉన్నారు. ఇవన్నీ మీకు కనబడటం లేదా?, డిసెంబర్ లోపు మొత్తం ఎన్నికలు అయిపోవాలంటున్నారు, జనవరిలో జరిపితే ఏం నష్టం మీకు?, వైఎస్సార్సీపీ నేతలపై రౌడీ షీట్లు, బైండోవర్లు, పాత కేసులు తిరగతోడటం, వీటికి తోడు రెవెన్యూ, పోలీసులు మా నేతల మీద పెడుతున్న ప్రత్యేక శ్రద్ధ, ఒత్తిడి అందరికీ కనిపిస్తున్నాయి. చనిపోయిన వాళ్ల పేర్లు ఓటర్ల లిస్టులో ప్రింట్ చేసుకుని, దాంతో ఎన్నికలు నిర్వహిస్తున్నామంటే, డబుల్ ఎంట్రీ ఓటర్లు ఓటేస్తున్నారంటే, వలసల పేర్లతో ఓట్లేయిస్తున్నారంటే మన ఎన్నికల వ్యవస్థను చూసి జనం నవ్వుతారు. ఏ ప్రజాస్వామ్య వెలుగులకి మీ ప్రయాణమో చెప్పాలి. మంగళగిరికి మాత్రమే ఒక్క ఎస్టీ మేయర్ సీటు కేటాయించారు. రెండు రావాల్సిన చోట మంగళగిరి ఒక్కచోట మాత్రమే ఎస్టీలకు ఇచ్చారు. ఎస్టీల మీద మీ ప్రేమ అలా ఉంది మరి.స్థానిక సంస్దల ఎన్నికలు ఎంత గట్టిగా జరుగుతాయో, ఊర్లలో ప్రశాంతత కూడా లేకుండా చేయాలనే వాటిని హడావిడిగా పెడుతున్నట్లు కనిపిస్తోంది. చంద్రబాబు ఈ ఆత్రానికి కారణం ఏంటో ఆయన చెప్పాలి. కేవలం ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయడానికే ఎన్నికలు ఇంత హడావిడిగా నిర్వహిస్తున్నట్లు అనిపిస్తోంది.

చంద్రబాబును, ఆయన రాజకీయ ఆలోచనల్ని ప్రజలు గమ నిస్తున్నారు. మా పార్టీ వాళ్లకు కుల సర్టిఫికెట్లు, ఎన్వోసీలు ఇవ్వకుండా సర్వర్ల డౌన్ పేరు చెప్పి అడ్డుకుంటున్నారు. ఎన్నికల సంఘం కూడా దయచేసి రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఎల్లుండి నుంచి కొత్త ఓటర్ల లిస్ట్ వచ్చే అవకాశం ఉన్నా ఇంత హడావిడిగా ఎన్నికలు నిర్వహించడాన్ని అందరూ ఓసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంకా ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని, కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాటు చేయాలని సాకే శైలజానాథ్ కోరారు.